

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

తప్పుడు సమాచారం అందించారా?
సుప్రీంను తప్పుదోవ పట్టించారా?
రామాలయ విరాళాల చోరీ కేసు విషయంలో ప్రశ్నించిన కాంగ్రెస్

07

డిసెంబర్ తొలివారంలో యుపిలో..
కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

సంపుటి 09, సంచిక: 346 | మంగళవారం | 17-11-2026 | కరీంనగర్ Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00

‘సర్’పై ఇసిని ప్రశ్నించేందుకు

అనుమతివ్వండి

సుప్రీంకోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి నేతలు పిటిషన్

- దేశవ్యాప్త ‘సర్’పై నిర్ణయాలు ఇసి కలిసికట్టుగా తీసుకుందా?
- ఇతర కమిషనర్ల అంగీకారం లేకుండానే సిఇసి జ్ఞానేశ్‌కుమార్ ఇసి అధికారాలను వినియోగించారా?
- సర్ ఆథరైజేషన్, ఓటర్ల తొలగింపు ఆరోపణలు, ఇసి ఆన్‌లైన్ ఎలక్ట్రోరల్ నమోదు వ్యవస్థలో మార్పులపై సమాధానాలివ్వండి

48 ప్రశ్నలతో కూడిన జాబితా సమర్పణ



న్యూఢిల్లీ : దేశవ్యాప్త ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)కు సంబంధించిన నిర్ణయ ప్రక్రియపై, ఎన్నికల సంఘానికీ కొన్ని ప్రశ్నలు సంధించడానికి అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి నేతలు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి 48 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళి సమర్పించారు. సర్‌కు అధికారం ఇవ్వడం, ఓటర్లను మినహాయించారనే ఆరోపణలు, ఆన్‌లైన్ ఓటర్ల నమోదు వ్యవస్థలలో కమిషన్ చేసిన మార్పులకు సంబంధించిన నిర్దిష్ట అంశాలపై ప్రమాణపూర్వక సమాధానాలు ఇవ్వాలని వారు ఆ పిటిషన్‌లో కోరారు. ఎన్నికల సంఘం తరఫున కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన డిప్యూటీ ఎన్నికల కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సమాధానం చెప్పాలని పిటిషన్‌లో వారు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్త ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘం సామూహికంగా తీసుకుందా, లేక ఇతర ఎన్నికల కమిషనర్లకు తెలియకుండా, వారి ఆమోదం లేదా అంగీకారం లేకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ తరువాయి 8లో



03

ఆశా వర్కర్లను శ్రమ దోపిడీ నుంచి కాపాడాలి

- రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి
- లేనిపక్షంలో డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె : ప్రేంపావని

12

హైకోర్టుకు హైడ్రా కమిషనర్

- కోర్టు ఆదేశాలు దిక్కరణ పిటిషన్‌పై వ్యక్తిగతంగా హాజరైన రంగనాథ్



07

‘బిల్కిస్ బానో’ అత్యాచారం కేసు ఇద్దరు దోషులకు బెయిల్

యావజ్జీవ కారాగార శిక్ష తాత్కాలికంగా నిలిపివేసిన సుప్రీంకోర్టు

టోకుధరల ద్రవ్యోల్బణం

గరిష్ఠస్థాయికి..

మండుతున్న నిత్యావసర వస్తువుల ధరలు

- అక్టోబరులో డబ్ల్యుపిఐ 12.9 శాతంగా నమోదు
- ఇంధనం, విద్యుత్ ధరలు గణనీయంగా 32.84 శాతం పెరుగుదల
- ప్రాథమిక వస్తువుల ద్రవ్యోల్బణం 8.67నుంచి 9.24 శాతానికి చేరిక
- గణాంకాలు వెల్లడించిన వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ: టోకు ధరల ద్రవ్యోల్బణం(డబ్ల్యుపిఐ) అక్టోబరునెల గరిష్ఠస్థాయిలో 12.9 శాతానికి పెరిగింది.2022–23 ఆర్థిక సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుంటే న్యూ సిరీస్‌లో ఈ ద్రవ్యోల్బణం అత్యధికస్థాయికి చేరుకుంది.ప్రధానంగా ఇంధనం, విద్యుత్,ఆహారేతర వస్తువుల ధరలు కారణంగా డబ్ల్యుపిఐ గరిష్ఠ స్థాయికి పెరిగింది. ఐతే ఆర్థికవేత్తలు మాత్రం ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న ఇంధన ధరలు నవంబరు నెలలో టోకు ధరల ద్రవ్యోల్బణం చల్లబడేందుకు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఏడాది సెప్టెంబరునెలలో టోకు ధరల ద్రవ్యోల్బణం 11.39 శాతానికి చేరుకుంది. ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 8.26శాతానికి పెరిగితే, అంతకుముందు నెలలో ఈ ద్రవ్యోల్బణం 8.14శాతంగా మాత్రమే ఉండేది.ఆహారేతర వస్తువుల ద్రవ్యోల్బణం కూడా గతనెలలో 11.69శాతంగా నమోదుకాగా,అంతకుముందు సెప్టెంబరులో ఆహారేతర వస్తువుల ద్రవ్యోల్బణం 10.28 శాతంగానే ఉంది. ఖనిజాల ధరలు అక్టోబరుగా 12.64 శాతం మేరకు పెరిగాయి. ఈ ధరలు అంతకుముందు సెప్టెంబరులో 9.51 శాతంగా ఉండేవి.మొత్తంగా చూసినప్పు డు సామాన్య ప్రజలు ఇంటికి తీసుకువెళ్ళే ప్రాథమిక వస్తువులకు సంబంధించిన టోకు ధరల ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 9.24 శాతంగా నమోదు కాగా,సెప్టెంబరులో 8.67 శాతంగా మాత్రమే ఉండేది. ఇంధనం,విద్యుత్‌కు సంబంధించిన ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో గణనీయం గా 32.84 శాతానికి పెరిగిపోయింది. అంతకుముందు సెప్టెంబరులో ఈ ద్రవ్యోల్బణం 25.85 శాతంగా మాత్రమే మోదైంది. తయారీ వస్తువుల ద్ర వ్యోల్బణం కూడా అక్టోబరులో 9.54 శాతంగా నమోదుకాగా, సెప్టెంబరులో 9.76 శాతంగా మాత్రమే ఉండేది.ఈ విధంగా ద్రవ్యోల్బణం అన్ని విభాగాలలోనూ తరువాయి 8లో

తనఖా పెట్టిన

ఇళ్ల పట్టాలు వెనక్కి

- ఉమ్మడి రాష్ట్రంలో గృహనిర్మాణ పథకాల కింద తనఖా పెట్టిన ఇళ్ల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వండి
- కలెక్టర్లకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశం
- 7 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- పుష్కరకాల నిరీక్షణకు తెరదించిన ప్రజా ప్రభుత్వం



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో /హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరమ్మతో పాటు వివిధ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న పేద లబ్ధిదారులకు ప్రభుత్వం కీలక ఊరటనిచ్చింది. గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లోనే నిల్వ ఉంచిన ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను సంబంధిత లబ్ధిదారులకు తిరిగి అందజేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయంతో సుమారు 7 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, తరువాయి 8లో



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సోమవారం తన ఆత్మకథ ‘బిలాంగింగ్ : ఏ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, తెలంగాణ, జార్ఖండ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎ.రేవంత్‌రెడ్డి, హేమంత్ సోరెన్, డికె శివకుమార్, సుఖ్వందర్ సింగ్ సుఖు, భారత మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా, కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి అభిషేక్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో మార్పులపై సమగ్ర అధ్యయనానికి

మీడియా కమిషన్ ఏర్పాటు

- సోషల్ మీడియా ఉధృతి నేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలు, మీడియా సంస్థల సవాళ్లపై దృష్టి సారించాలి
- నేషనల్ ప్రెస్ డే చర్చాగోష్టిలో ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరుల అభిప్రాయం



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్

మీడియా రంగంలో చోటు చేసుకుంటున్న పెను మార్పులు, సోషల్ మీడియా విస్తృతి, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మీడియా సంస్థల సవాళ్లపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా రంగంలో సంస్కరణలు చేపట్టడంతో పాటు జర్నలిస్టుల వృత్తిపరమైన భద్రత, మీడియా స్వేచ్ఛ, నైతిక విలువల పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె), తెలంగాణ మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం కార్యక్రమం తరువాయి 8లో



హరీశ్ రావు అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందే

- ఈ అంశంపై ప్రజాక్షేత్రంలో కొట్లాడుతూనే చట్ట, న్యాయపరంగా పోరాట చేస్తాం
- త్వరలోనే భైరవ వాహనంలో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపడుతాం
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

ప్రజాపక్షం/నిజామాబాద్

మాజీ మంత్రి హరీష్‌రావు అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందేనని తెలంగాణ రక్షణసేన చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి డిమాండ్ చేశారు. ఆయన చేసిన అవినీతిపై ప్రజాక్షేత్రంలో కొట్లాడటంతో పాటు చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. సోమవారం నాజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న కవిత మీడియాతో మాట్లాడారు. హరీష్‌రావు అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలను సిబిసిఐడికి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు కూడా పంపిస్తామని చెప్పారు. తప్పు చేసిన వారెవరైనా సరే ఖచ్చితంగా వారికి శిక్ష పడాలన్నదే తమ విధానమన్నారు. ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో కరువు తరువాయి 12లో

రైతాంగ ఐక్యపోరాటంతో

కార్పొరేట్ శక్తుల కుట్రలకు చరమగీతం

- మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి నెట్టిన స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలి
- రైతులకు నెలకు రూ.10 వేల పింఛన్, సి2+50 శాతం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలో అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య సందేశం



ప్రజాపక్షం/నల్లగొండ

దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రైతాంగ ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య పిలుపునిచ్చారు. రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు కేంద్ర ప్రభుత్వం తరువాయి 12లో

రైతాంగ ఐక్యపోరాటలతోనే కేంద్ర విధానాలకు అడ్డుకట్ట

03 • రాకేష్ టికాయత్ •

అన్ని వృత్తుల వారికీ ఉచితంగా

‘ఇందిరమ్మ జీవిత బీమా’

ప్రజాపక్షం/ఎల్కతుర్తి

దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వృత్తుల వారికి ఉచితంగా ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా పథకంను ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తెలిపారు. గతంలో రైతులకే పరిమితమైన బీమాను రాష్ట్రంలోని అన్ని వృత్తుల వారికి వర్తింప జేస్తున్నామన్నారు. ఈ నెల 19న సిద్ధిపేటలో చిలుక పచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నూతన చేయూత పింఛన్ల లబ్ధి దారులకు మంజూరు పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో కొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి అక్కాచెల్లెళ్లందరినీ కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4,63,857 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. హుస్నాబాద్ తరువాయి 12లో



- ఈ నెల 19న సిద్దిపేటలో పథకం ప్రారంభించనున్న సిఎం • అదే రోజు చిలుకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ • హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో చేయూత పింఛన్ల పత్రాలు అందజేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

ప్రజలపట్ల మోదీ ప్రభుత్వ నిరంకుశ ధోరణి

నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి–ఆర్ఎస్ఎస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల చిన్నచూపు. వారి ఆందోళనలపట్ల నిరంకుశ ధోరణి సమస్యలను జఠిలం చేస్తున్నది. తాము అనుకున్నది అమలు చేయాలన్న యావతప్ప, ఆందోళన చేస్తున్న ప్రజలతో చర్చించి వారి మనోభావాలను గ్రహించి, పరిష్కారసాధనలో వాటికి స్థానం కల్పించే అలవాటు లేదు. ఏ ప్రధాన సమస్యపైన, బిల్లులపైన ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకున్న సందర్భం ఈ పుష్కరకాలంలో కనిపించదు. ప్రతిపక్షాలపై లేదా సమస్యలపై వీధుల్లోకి వచ్చిన ప్రజాశ్రేణులపై ఎదురుదాడి తప్ప వారితో ఒకటికి నాలుగుసార్లు మాట్లాడి స్థూల ఏకాభిప్రాయం సాధించటానికి ఈ ప్రభుత్వం ముందుకు రాదు. ప్రజా ఒత్తిడికింద ఈ ప్రభుత్వం తలవంచిన సందర్భాలు రెండేరెండు. ఒకటి, రైతులను పణంగా పెట్టి వ్యవసాయ రంగంపై కార్పొరేట్ పెత్తనం విధించే తలంపును సంస్కరణ పేరుతో అమలు చేయటానికి తెచ్చిన మూడు నల్లచట్టాలను సంవత్సరంపైగా రైతాంగం నిరంతర ఆందోళన తదుపరి, ఉపసంహరించుకున్న సందర్భం. ప్రధాని మోదీజీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పిన తొలి సందర్భం అది. ఆయన వెనకడుగు తాత్కాలికం, వ్యూహాత్మకం(యుపి అసెంబ్లీ ఎన్నికలు) అనే అనుమానాలు రైతాంగంలో లేకపోలేదు. ఆ చట్టాలను పునరుద్ధరించే ఆలోచనలు సాగుతున్నట్లు ఇటీవల వార్తలు తెలుపుతున్నాయి. రెండు, నీట్ యుజి ప్రశ్నాపత్రం లీకేజీకి, విద్యార్థుల, వారి తల్లిదండ్రుల క్షోభ, ఆర్థిక నష్టానికి బాధ్యతవహిస్తూ విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని జెన్ జీ తరం, ఇతర విద్యార్థి సంఘాలు ఢిల్లీలో ఎడతెగని ఆందోళనకు దిగినప్పుడు, దాన్ని అణచివేసేందుకై వారి పార్లమెంట్ మార్చ్‌పై అమిత్ షా పోలీసులు క్రూరమైన హింసాకృత్యాలకు పాల్పడగా, దానిపై వ్యక్తమైన ప్రభుత్వ వ్యతిరేకతను గ్రహించి ప్రధాన్ చేత రాజీనామా చేయించటం. అయితే బిజెపి కేంద్ర కార్యాలయంలో ప్రధాన్‌కు పూలజల్లు స్వాగతం బిజెపి వారి మనోగతానికి అద్దంపట్టింది.

పార్లమెంటులో రాజ్యాంగ సవరణకు అవసరమైన మెజారిటీ తోడ్పాటు లేకపోయినా మహిళలను ముందుపెట్టి వారికి సీట్ల రిజర్వేషన్ గూర్చి మొసలి కన్నీరు కారుస్తూ, డీలిమిటేషన్ తదితర బిల్లులు ప్రవేశపెట్టి భంగపాటుకు గురైంది. ముందుగా అఖిలపక్ష సమావేశం జరిపి సంబంధిత బిల్లులను చర్చించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన విజ్ఞప్తిని అప్పుడు, ఇప్పుడు నిరాకరిస్తున్నది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసి 90 రోజులు దాటినా ప్రోరోగ్ చేయకుండా డీ లిమిటేషన్ బిల్లుకు మెజారిటీ కూడగట్టి సభను సమావేశపరచాలని చూస్తున్నదేగాని ప్రతిపక్షాలతో చర్చించి స్థూల ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించటం లేదు. ఇవి మోదీ ప్రభుత్వ ఒంటెత్తు పోకడకు మచ్చుతునకలు.

ఇక, మణిపూర్‌లో మూడేళ్లకు పైబడి సాగుతున్న జాతి కలహాల విషయంలో సకాలంలో ఉన్నతస్థాయి నుంచి జోక్యం లేనందున పరిస్థితి మరింత దిగజారింది. కుకీలు, మైతీల నుంచి జాతివైరం నాగాలకు విస్తరించింది.

ఆర్టికల్ 370 రద్దు చేసి జమ్ము–కశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా దిగజార్చి, లద్దాక్‌ను మరో కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించిన అనంతరం, జమ్ము–కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని మూడేళ్ల యినా కేంద్రప్రభుత్వం అమలు జరపలేదు. టెర్రరిస్టుల బూచినిచూపుతోంది. అదొక శాశ్వత సమస్య. దానితో రాష్ట్ర ప్రతిపత్తిని ముడిపెట్టటం ప్రజల అభిప్రాయాన్ని ఖాతరు చేయకపోవటమే.

లద్దాక్ ప్రజలు శాసనసభతో కూడిన యుటి (ఢిల్లీ, పుదుచ్చేరి లాగా) కోరుతున్నారు, ఆందోళన చేస్తున్నారు. అయితే అభివృద్ధి మండళ్లు, మున్సిపల్, పంచాయతీ ఎన్నికలంటూ మోదీ ప్రభుత్వం సమస్యను పక్కదారి పట్టిస్తున్నది. కేంద్ర అధికారులు చర్చల్లో అంగీకరించిన విషయాలను కూడా దాటవేసి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు ఆరోపిస్తున్నారు. విద్యావేత్త, వాతావరణ పరిరక్షణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్‌ను కొంతకాలం జైల్లోపెట్టి ప్రభుత్వం వ్యతిరేకత కొనితెచ్చుకుంది. ఢిల్లీలో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళన సందర్భంలో వారికి సంఘీభావంగా ఆయన నిరాహారదీక్ష జరిపారు. ప్రస్తుతం ఆయన అప్రకటిత గృహనిర్బంధంలో ఉన్నారు. ఎందుకు? హిల్ కౌన్సిళ్లు, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల కన్నా ముందు తమ కోర్కెలను అంగీకరించాలని ఆయన ఆందోళన చేస్తున్నారు. కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ (కెడిఎ) సహ అధ్యక్షుడు సజ్జాద్ కార్గిలీ, వాంగ్‌చుక్ నిర్బంధాన్ని అధికారుల అహంకారపూరిత చర్యగా ఖండించారు. ఆయన్ను కలుసుకోవటానికి ఆయన్ను అనుమతించలేదు. అరెస్టు చేశారా అంటే అధికారులు నీళ్ల నములుతున్నారు. ఒక వ్యక్తి స్వేచ్ఛాయుత సంచారం, ఆయన్ను కలుసుకునేందుకు అనుమతి నిరాకరణ, అరెస్టు చేశారా అని ప్రశ్నిస్తే సమాధానం లేకపోవటాన్ని అప్రజాస్వామికంగా విమర్శించారు. లద్దాక్ అడ్మినిస్ట్రేషన్ సోనం వాంగ్‌చుక్‌పై బిఎన్ఎస్ఎస్ కింద 60 రోజుల నిర్బంధం విధించింది. ఆయన తీవ్రవాదికాదు, టెర్రరిస్టు సానుభూతిపరుడు కాదు. సామాన్య ప్రజాతంత్రవాది. పౌరహక్కుల కోసం తపిస్తున్నాడు. మరి ఎందుకీ నిర్బంధం. అది ప్రజా ఉద్యమాలపట్ల, ప్రజాతంత్ర వాదులపట్ల మోదీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం.



హనీట్రాప్ గూఢచర్యంలో ఒక భాగం

మిలటరీ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ అనేది పబ్లిక్ నెట్‌వర్క్ నుంచి వేరుగా ఉంటుంది. దానిపై సైబర్ దాడికి పాల్పడడం అసాధ్యం. అందుకే విదేశీ ఇంటెలిజెన్స్.. సాంకేతికంగా దెబ్బతీయలేక.. హనీ ట్రాప్ పేరుతో మనుషులను ఉపయోగిస్తోంది. పబ్లిక్ సెక్టార్ లాబోరేటరీ సిబ్బంది, ప్రైవేట్ సెక్టార్‌లోని డిఫెన్స్ కాంట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా వేదికగా ప్రేమ పేరుతో ట్రాప్ చేస్తున్నారు. వలపు వలలు అనేవి ఇంటెలిజెన్స్ గూఢచర్యంలో చిన్న భాగం. నిజానికి ఇది గూఢచర్యంలో ఓ భాగం. ఈ రోజుల్లో ఇది సోషల్ మీడియా వేదికగా జరుగుతుంది.

- భారత వాయుసేన చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

వయస్సు పెరిగినా... మారని బాల్యపు నైజం!

పెద్దవడం ఎవరికి ఇష్టం? ఎప్పటికీ చిన్నపిల్లలాగే ఉండిపోతే ఎంత బాగుండు! అని సరదాగా అనుకోవడం వేరు, నిజ జీవితపు బాధ్యతలను ఎదుర్కొనే ధైర్యం లేక శాశ్వతంగా బాల్యంలోనే ఆగిపోవాలని కోరుకోవడం వేరు. నేటి వేగవంతమైన, ఒత్తిడితో కూడిన ఆధునిక జీవితంలో చాలా మంది యువతీయువకులు వయస్సు పెరిగినా మానసిక పరిపక్వతను సాధించలేకపోతున్నారు. వివాహం, ఉద్యోగ బాధ్యతలు, ఆర్థిక నిర్వహణ వంటి పెద్దల బాధ్యతలు చూసి భయపడి, వాస్తవ ప్రపంచం నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ మానసిక రుగ్మతనే ఆధునిక మనస్తత్వశాస్త్రంలో 'పీటర్ పాన్ సిండ్రోమ్' అని పిలుస్తున్నారు.

పీటర్ పాన్ సిండ్రోమ్‌తో బాధపడే వ్యక్తులు శారీరకంగా పూర్తి వయస్సు కలిగి ఉంటారు కానీ వారి ప్రవర్తనలో మాత్రం తీవ్రమైన బాల్యపు ధోరణులు కనిపిస్తాయి. ఏ చిన్న సమస్య ఎదురైనా తట్టుకునే మానసిక స్థైర్యం వీరికి ఉండదు. నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్రమైన జాప్యం చేయడం, బాధ్యతల నుంచి ఎప్పుడూ తప్పించుకోవాలని చూడటం, ఎల్లప్పుడూ ఇతరులపై (ముఖ్యంగా తల్లిదండ్రులపై) ఆధారపడి జీవించడం వీరి ప్రధాన లక్షణం. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ, తమ సంపాదనను భవిష్యత్తు కోసం దాచుకోకుండా కేవలం క్షణికానందాల కోసం, విలాసాల కోసం ఖర్చు చేస్తుంటారు. దీర్ఘకాలిక సంబంధాలను ఏర్పరచుకోవడానికి వీరు భయపడతారు.

ఈ మానసిక స్థితి వెనుక అనేక సామాజిక, కుటుంబ కారణాలు ఉంటాయి. ముఖ్యంగా బాల్యంలో తల్లిదండ్రులు పిల్లలను అతిగా గారాబం చేస్తూ, వారి పనులన్నీ స్వయంగా తామే చేస్తూ, ఎలాంటి కష్టనష్టాలు తగలకుండా పెంచడం దీనికి ప్రధాన కారణం కావచ్చు. దీనివల్ల ఆ పిల్లలు పెద్దయ్యాక నిజ జీవితపు సవాళ్లను ఎదుర్కొనే శక్తిని కోల్పోతారు. అలాగే, నేటి ఆధునిక డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, వీడియో గేమ్‌లు, వర్చువల్ ప్రపంచం మనుషులను వాస్తవ దూరంగా ఉంచి, బాధ్యతారహితమైన సుఖవంతమైన కల్పిత ప్రపంచంలో బతికేలా ప్రేరేపిస్తున్నాయి. ఇది పీటర్ పాన్ సిండ్రోమ్ లక్షణాలు మరింత పెరగడానికి దోహదపడుతోంది.

పీటర్ పాన్ సిండ్రోమ్ తో బాధపడుతున్న వ్యక్తులు లేదా ఆ మానసిక స్థితి నుంచి బయటపడాలనుకునేవారు ముందుగా వాస్తవ ప్రపంచాన్ని ధైర్యంగా అంగీకరించడం నేర్చుకోవాలి. జీవితం ఎల్లప్పుడూ ఆటవిడుపులా, ఎలాంటి బాధ్యతలు లేని కల్పిత లోకంలా ఉండదని, సమస్యలు, బాధ్యతలు జీవితంలో సహజ భాగమని గుర్తించాలి. బాల్యపు జ్ఞాపకాలను నెరుపడం తప్పు కాకపోయినా, అదే లోకంలో శాశ్వతంగా జీవించడానికి ప్రయత్నించడం వర్తమాన వాస్తవాలను కోల్పోయేలా చేస్తుందని గ్రహించాలి. ఒకేసారి పెద్ద బాధ్యతలను మోయలేమనే భయంతో వాటికి దూరంగా పారిపోకుండా, ప్రణాళికాబద్ధంగా చిన్న చిన్న బాధ్యతల నుంచి శ్రీకారం చుట్టాలి. స్వయంగా గదిని సర్దుకోవడం, దైనందిన ఆర్థిక ఖర్చులను ప్లాన్ చేసుకోవడం, ఇంటి పనుల్లో చిన్న సహాయాలు చేయడం వంటివి అలవాటు చేసుకోవడం ద్వారా క్రమంగా పెద్ద బాధ్యతలను ఎదుర్కొనే మానసిక ధైర్యం కలుగుతుంది. సొంతంగా నిర్ణయాలు తీసుకునే స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవాలి. తప్పులు చేయడం ద్వారానే మనుషులు ఎదుగుతారనే సత్యాన్ని అర్థం చేసుకుని, ఆ నిర్ణయాల బాధ్యతను తామే స్వీకరించాలి.

సుధాకర్ ఏ వి, 9000674747

సింగరేణిలో చారిత్రక సమ్మె పోరాటానికి 30 ఏళ్లు

జీవించే హక్కు కోసం తిరుగుబాటు;ఎఐటియుసి ప్రతినిధుల కాల్చివేత



ఏబూసి ఆగయ్య
9849157969

సింగరేణి గనులలో తవ్విన కొలది బొగ్గు బయటికి వచ్చినట్లుగానే బొగ్గు పొరల కింద కార్మికులు జరిపిన పోరాట చరిత్ర లెన్నో వెలుగులోకి వస్తూనే ఉంటాయి. అలాంటి ఒక విస్మృతమైన చారిత్రక సమ్మె పోరాటం సింగరేణిలో సరిగ్గా 30ఏళ్ల క్రితం శ్రీరాంపూర్ కేంద్రంగా జరిగి అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ వ్యవస్థకు వెన్నులో చలి పుట్టించింది. అణగారిన కార్మికుల నెత్తురులోనుంచి పుట్టిన ధిక్కార పోరాట బావుటా, నల్ల నేలపై సింగరేణి కార్మికులు ఐక్యతతో సాగించిన మరో పోరాట గాథ. పశువులను వేటాడి చంపినట్లుగా ఇక్కడ కార్మికుల ప్రాణాలకు గ్యారంటీ లేని పరిస్థితి. అది 1996 నవంబర్ నెల, అప్పటి వరకు జీతాల పెరుగుదల, గనులలోని సమస్యలు, సౌకర్యాల గురించి సమ్మె పోరాటాలు జరిపిన సింగరేణి కార్మికులు 'మాకు జీవించే హక్కు కల్పించాలి–పోలీసుల నుంచి మా ప్రాణాలకు భద్రత కావాలి, కోల్‌బెల్ట్ లో స్వేచ్ఛగా బతికే హామీ ప్రభుత్వం ఇవ్వాలి, అసలు కారణం లేకుండా కాల్చి వేసిన ఇద్దరు సింగరేణి కార్మికుల మరణంపై న్యాయ విచారణ జరపాలి' అని కోరుతూ కార్మికులు శ్రీరాంపూర్ ఏరియాలో జరిపిన సమ్మె సింగరేణిలో విభిన్నమైనది. ప్రజాస్వామిక వాదులను కదిలించింది. సమ్మెకు క్రమంగా అన్ని పక్షాలు మద్దతుగా నిలిచాయి.

1996 సంవత్సరంలో శ్రీరాంపూర్, మంచిర్యాల ఏరియాలో రోజుకో సంఘటనతో ఈ ప్రాంతమంతా అలజడిగా మారింది. ప్రతి దినం హత్యలు, ప్రతీకార దాడులు, ఎన్కౌంటర్‌లతో ఎప్పుడేమి జరుగుతుందో తెలియని వాతావరణంలో ప్రజలు, కార్మికులు టెన్షన్‌తో కాలం గడువుతున్నారు. ఆ ఏడాది అప్పటికే జూన్ 23న సికాస నాయకుడు సమ్మిరెడ్డి(రమాకాంత్)కి పోలీసులకు మధ్య 15వేల మంది జనం చూస్తుండగా సింగరేణి క్వార్టర్‌లో ఎదురుకాల్పులు జరుగగా రమాకాంత్ సహా 4గురు మృతి చెందారు. కొద్ది రోజులలో శివసేనకు చెందిన గ్యాంగ్ స్టర్ శివ కుమార్‌ను సిసిసిలో పోలీసులు కాల్చిచంపారు. అంతకు ముందే పిట్టల రాజేందర్‌ను ఆర్కే 7 గనిపై, సదానందంను ఆర్కే 6పై నక్సలైట్లు కాల్చి చంపారు. వీరిద్దరూ శివసేనకు చెందినవారే, చిలుకయ్య కలప స్మగ్లర్‌ను, అదే సమయంలో చంపివేశారు. ఇలా పోలీస్‌లకు నక్సలైట్లు, శివసేన అనే ఇల్లీగల్ టీమ్‌కు మధ్య హత్యల ఘటనలు నిత్యం జరుగుతూ శ్రీరాంపూర్ ఏరియా అంతా ఒక అగ్నిగోళంగా మారింది. ఇవే రోజులలో శ్రీరాంపూర్ మీదుగా పెద్దపెల్లి వైపు టూ వీలర్‌పై వెళుతున్న ఇద్దరు ఎల్ఐసి ఏజెంట్లను సైకిల్ మోటార్ ఆపలేదని ఇందారం కార్నర్ వద్ద పోలీసులు వారిపై నక్సల్స్ అనే అనుమానంతో కాల్పులు జరిపి హత మార్చారు. దీనిపై ఎలాంటి సమాధానం కూడ పోలీసులు చెప్పలేదు. అనామకులను కాల్చిచంపి నక్సల్స్‌గా కట్టు కథ అల్లుతున్నారని పత్రికలు వార్తలు రాసాయి, పౌరహక్కుల సంఘాలు విమర్శించాయి.

ఇలా నడుస్తున్న హత్యకాండలో భాగంగా 1996 నవంబర్ మొదటి వారంలో మరో ఉలికి పాటుకు ఈ ప్రాంతం గురయ్యింది. శివసేన జిల్లా నాయకుడు సత్యకామ్ దండేకర్‌ను మంచిర్యాలలోని తన నివాసానికి దగ్గర రైల్వే గేట్ సమీపంలో నక్సలైట్స్ హత్య చేసారు. దండేకర్ వివాదాస్పదమైన వ్యక్తి అన్ని రాజకీయ పక్షాలతో వైరం ఉన్నది. అంతకు కొద్దిరోజుల క్రితమే భూ తాగాదాలో న్యూ డెమోక్రసీ గ్రూప్ వారితో విబేధాలు, గొడవలు జరిగాయి. అయితే దండేకర్‌ను న్యూ డెమోక్రసీ వారే చంపి ఉండవచ్చునని పోలీసులు మొదట భావించారు. కానీ హత్యను న్యూ డెమోక్రసీ వాళ్ళు ఖండించారు. తర్వాత 2 రోజులకు పీపుల్స్ వార్ నక్సల్స్ దండేకర్‌ను మేమే చంపామని ప్రకటించారు. దండేకర్ శివసేనలో ఉంటూ అనేక మంది అనుచరులతో ఇన్ఫార్మర్ వ్యవస్థను నడిపిస్తున్నాడని, అందరిని అణిచి వేస్తున్నాడని ప్రకటించారు. ఇంకా ఇతర రాజకీయ నేతలతో విబేధాలున్నాయి. వార్ నేతలు ప్రకటించడంతో పోలీసులు మంచిర్యాల, శ్రీరాంపూర్ ఏరియాలలోని రాడికల్, సికాస సానుభూతి పరుల ఇళ్లపై దాడులు చేసి కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు.

అలాగే శ్రీరాంపూర్ లోని ఎస్ఆర్పి 2గనిలో పనిచేసే ఇద్దరు సింగరేణి కార్మికులైన దాడి శ్రీనివాస్, కొప్పుల రవిలను నవంబర్ 10న అరెస్ట్ చేసారు. వీరిద్దరూ బెల్లంపల్లికి చెందిన వారు కావడంతో బెల్లంపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకుని మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. వీరు ఇద్దరూ ఎఐటియుసిలో పనిచేస్తున్నారు. దాడి శ్రీనివాస్ ఎఐటియుసి పిట్ సెక్రటరీ కాగా కొప్పుల రవి మైన్ కమిటీ సభ్యుడు. వీరు రెగ్యులర్‌గా డ్యూటీలు చేసుకుంటారు. మైన్ మీద కార్మికులకు అందుబాటులో ఉంటూ ఎఐటియుసి యూనియన్ కార్యక్రమాలలో పాల్గొంటు ఇద్దరు కలిసే తిరుగుతుంటారు. వీరి అరెస్ట్‌పై వెంటనే సిపిఐ, ఎఐటియుసి నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి విడిచి పెట్టాలని మాట్లాడారు. 4 రోజులు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచి ఇంటారాగేషన్ చేసి నవంబర్ 15 నాడు దండేకర్ హత్య కేసులో అరెస్ట్ చూపిస్తూ లక్సట్టిపేట కోర్టులో హాజరు పరిచారు. కోర్టు జడ్జి రిమాండ్‌కు రాశారు. వారిని ఆసిఫాబాద్ జైలు కు తరలించాల్సి ఉంది. కానీ ఆలస్యం అవుతున్నదని చెప్పి లక్సట్టిపేట పోలీస్ స్టేషన్ తీసుకుని వెళ్లి స్టేషన్‌లో పెట్టారు. కొద్ది సేపటికి సాయంత్రం లక్సట్టి పేట పోలీస్ స్టేషన్ నుంచి దాడి శ్రీనివాస్, కొప్పుల రవిలు తప్పించుకుని పారిపోయినట్లు పోలీస్‌లు ప్రెస్‌మీట్ పెట్టి తెలిపారు. దీనిపై యూనియన్ నాయకులు వెళ్లి పోలీసులను అడిగినప్పటికీ పారిపోయినట్లు చెప్పారు. ఇది పోలీసులు అల్లుతున్న కట్టుకథేనని అందరికి స్పష్టంగానే అర్థమవున్నది. పోలీసుల అదుపులో పెట్టుకొని పారిపోయినట్లు అబద్దాలు చెబుతున్నారని వారికి ఏదో ప్రమాదం జరుగబోతున్నదని అందరూ ఆందోళన వ్యక్తం చేసారు. విలేకరులు ఒక అడుగు ముందుకేసి ఈ రాత్రికి వారిని ఎన్కౌంటర్ పేరిట చంపేస్తారేమోనని అనుమానాలు ఉన్నాయని రాశారు. మరణ సమాచారం తెల్లారేలోగా ఏ సమయంలో నైనా రావచ్చునని అందరూ భావించారు. అందరూ అనుకున్న ట్లుగానే తెల్లవారక ముందే దాడి శ్రీనివాస్, కొప్పుల రవిల ను కాల్చివేసిన వార్త గుప్పుమంది. లక్సట్టిపేట పోలీస్ స్టేషన్ నుంచి తప్పించుకొని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ముందు నుంచి పారిపోతుంటే పట్టుకునే ప్రయత్నం చేయ గా కాల్పులు జరిపారని, ఎదురు కాల్పులు జరిపితే మృతి చెందారని ప్రకటించారు. పోలీస్ స్టేషన్ నుంచి పారి పోయిన వారికి అప్పుడే ఆయుధాలు ఎలా వచ్చాయని అడిగితే సరైన వివరణ లేదు. శవాలు శ్రీరాంపూర్ సింగరేణి జి. ఎం కార్యాలయం సమీపంలో పడి ఉన్నాయి. విలేకరులు అక్కడికి వెళ్లేసరికి పడి ఉన్న మృత దేహాల వద్ద కాపలా ఉన్న దాస్ ఎస్.ఐ అప్పటికే మొత్తుకుంటుండు ఈ సంఘటన గురించి మాకేమీ తెలియదు తెల్లవారు జామున మమ్ములను కాపలా ఉండమంటే ఉన్నాం తప్ప వారు ఎలా చనిపోయింది మాకు తెలియదు అని ప్రెస్ తోపాటు కార్మికులకు, యూనియన్ ప్రతినిధులకు వెల్లడిస్తున్నాడు. ఆగ్రహించిన కార్మికులు కొందరు అరుస్తున్నారు అరె పట్టుకుని పోయి కేసుపెట్టి, కోర్ట్‌ల పెట్టి తీసుకొచ్చి కాల్చి చంపే అధికారం పోలీసుల కెక్కడిదని. అసలు డ్యూటీలు చేసుకునే కార్మికులను, జాతీయ యూనియన్‌లో ముఖ్యులుగా పనిచేసే వారిని పట్టుకెళ్లి, కోర్టుల పెట్టిన వాళ్లను దారుణంగా కాల్చి చంపడం పోలీస్‌ల అమానుష చర్య అని అందరూ నిరసించారు. యూనియన్‌లు రాజకీయ పార్టీల నాయకులు ఖండించారు. గనుల వద్ద నిరసనలు వెల్లువెత్తాయి. దాడి శ్రీనివాస్, కొప్పుల రవి ల కాల్చివేత పై మరుసటి రోజు గనులు బంద్ పెట్టి భారీ ప్రదర్శన నిర్వహించారు. అన్ని కార్మిక సంఘాలు, పార్టీ లు ప్రదర్శనలో పాల్గొని పోలీసులపై తగిన చర్య తీసుకోవాలి, సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులకు భద్రత లేదని, ఎవరిని ఎప్పుడు మాయం చేస్తారో, ఎక్కడ చంపి ఎన్కౌంటర్ కథ అల్లుతారోనని కార్మిక నాయకులు ఆందోళనతో ప్రసంగించారు.

> *జాతీయ యూనియన్‌లో ముఖ్యులుగా పనిచేసే వారిని పట్టుకెళ్లి, కోర్టుల పెట్టిన వాళ్లను దారుణంగా కాల్చి చంపడం పోలీస్‌ల అమానుష చర్య అని అందరూ నిరసించారు. యూనియన్‌లు రాజకీయ పార్టీల నాయకులు ఖండించారు. గనుల వద్ద నిరసనలు వెల్లువెత్తాయి. దాడి శ్రీనివాస్, కొప్పుల రవి ల కాల్చివేత పై మరుసటి రోజు గనులు బంద్ పెట్టి భారీ ప్రదర్శన నిర్వహించారు. అన్ని కార్మిక సంఘాలు, పార్టీ లు ప్రదర్శనలో పాల్గొని పోలీసులపై తగిన చర్య తీసుకోవాలి, సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులకు భద్రత లేదని, ఎవరిని ఎప్పుడు మాయం చేస్తారో, ఎక్కడ చంపి ఎన్కౌంటర్ కథ అల్లుతారోనని కార్మిక నాయకులు ఆందోళనతో ప్రసంగించారు. గనులలో నవంబర్ 17 నుంచి సమ్మె మొదలయింది.*

గనులలో నవంబర్ 17 నుంచి సమ్మె మొదలయింది. తర్వాత రోజు జి. ఎం కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి వినతి పత్రం అందజేశారు. అన్ని యూనియన్‌లతో జెఏసిని ఏర్పాటు చేసి న్యాయం జరిగే వరకు సమ్మె కొనసాగించాలని తీర్మానం చేసారు. ఎఐటియుసి, ఐఎన్‌టియుసితో పాటు హెచ్ఎంఎస్, బిఎంఎస్, సాజక్, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియులు జెఏసిగా ఏర్పడ్డాయి. సమ్మె మరింత ఉధృత రూపం దాల్చింది. కార్మికులపై పోలీస్ అణిచివేత ఉండరాదని, కార్మికులను కాల్చి చంపిన దానిపై న్యాయ విచారణ జరిపి చర్య తీసువాలని డిమాండ్ చేసారు. ఆర్‌కె 6ఏరియాలో సమావేశం నిర్వహించి అన్ని కార్మిక సంఘాల నాయకులు, పార్టీల నేతలు పాల్గొన్నారు. ఇది వేజ్‌బోర్డు కోసం కాదు, గని లోపల రక్షణ కోసమో సౌకర్యాల కోసమో కాదు, సింగరేణి కార్మికుల జీవించే హక్కు కోసం జరుగుతున్నదని నాయకులు మాట్లాడారు.

సింగరేణిలో పెద్ద డివిజన్ శ్రీరాంపూర్ కావడంతో సమ్మె ప్రభావం కంపెనీపై పడినందున దీనిపై ఎవరు బాధ్యత వహించాలనే దాని గురించి అధికారులు సంకటంలో పడ్డారు. సమ్మె మరింత తీవ్ర రూపం దాల్చింది, పది రోజులు దాటిన తర్వాత అప్పటి ఆసిఫాబాద్ సిపిఐ ఎమ్మెల్యే గుండా మల్లేష్ శ్రీరాంపూర్ వచ్చి కార్మికులను కలిసి ఈ ఘటనపై అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కార్మికుల సుకాల్చివేసిన సంగతి, సమ్మె పరిస్థితిని తీసుకెళ్లారు. కానీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఏమీ లభించలేదు. జీతాలు నష్టపోయినా రాజ్యహింసపై, అన్యాయంగా కాల్చి చంపిన తీరుపై కార్మికులు పట్టుదలతో పోరాడారు. సమ్మె 16 రోజులకు చేరుకుంది.

సమ్మెకు నాయకత్వం వహిస్తున్న నేతలకు బెదిరింపులు తప్పలేదు. అన్యాయంపై ఆగ్రహంతో పోరాడుతున్నారు తప్ప పరిష్కారానికి ఎటు వైపు నుంచి కూడ అనుకూల ద్వారాలు తెరవడం లేదు. నిర్దాక్షిణ్యంగా ఇద్దరినీ కాల్చి చంపడం పట్ల ధిక్కార స్వరాన్ని వినిపించి మహత్తర సమ్మె పోరాటంతో అటు ప్రభుత్వాన్ని పోలీస్ డిపార్ట్మెంట్‌ను ప్రశ్నించిన కార్మికులు, జెఏసి ఆధ్వర్యంలో తప్పని పరిస్థితులలో సమ్మె విరమించాల్సి వచ్చింది. ఈ సమ్మె నల్ల నేలపై మరో చారిత్రక పోరాటం గా నిలిచింది.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో రైతులకు ముప్పు



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
అసోసియేట్ ప్రొఫెసర్ (రిటైర్డ్)

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్స్) దేశాల మధ్య వ్యాపారాన్ని సులభతరం చేయడానికి, దిగుమతి సుంకాలను తగ్గించడానికి ఉద్దేశించినవే. అయితే వ్యవసాయ రంగంలో ఇలాంటి ఒప్పందాలు అన్ని దేశాలకు ఒకే విధమైన ప్రయోజనాలను అందించవు. ముఖ్యంగా చిన్న కమతాలు, అధిక ఉత్పత్తి వ్యయాలు, పరిమిత ప్రభుత్వ మద్దతుతో వ్యవసాయం చేస్తున్న భారత రైతులకు ఇవి తీవ్ర పోటీని సృష్టించే ప్రమాదం ఉంది. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ వ్యక్తం చేస్తున్న ఆందోళనను ఈ నేపథ్యంలో పరిశీలించాలి. ఆయన హెచ్చరిక కేవలం రాజకీయ విమర్శ కాదు. దేశ వ్యవసాయ భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన ప్రశ్న.

భారత వ్యవసాయ రంగం నిర్మాణమే ఈ ప్రమాదాన్ని మరింత తీవ్రం చేస్తోంది. వ్యవసాయ గణాంకాల ప్రకారం దేశంలో 86 శాతం కమతాలు రెండు హెక్టార్లలోపు విస్తీర్ణం కలిగిన చిన్న, సన్నకారు రైతులవే. 2021–22 తాత్కాలిక అంచనాల ప్రకారం ఈ వాటా 88 శాతానికి చేరింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు విశ్లేషణ ప్రకారం వ్యవసాయ రంగం దేశ జిడిపిలో సుమారు 18 శాతం వాటా కలిగి ఉన్నప్పటికీ, దాదాపు 46 శాతం శ్రామికశక్తికి ఉపాధి కల్పిస్తోంది. అంటే వ్యవసాయంపై ఆధారపడుతున్న జనాభా విస్తృతంగా ఉంది. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో పోటీపడే స్థాయిలో మన రైతులకు భూమి, పెట్టుబడి, యంత్రాలు, ఆధునిక సాంకేతికత, ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుబాటులో లేవు. Reserve Bank of India +1

వాణిజ్య ఒప్పందాల వల్ల విదేశీ వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు తగ్గితే వాటి ధరలు భారత మార్కెట్లో పోటీగా మారవచ్చు. ముఖ్యంగా అమెరికా మొక్కజొన్న, సోయాబీన్ నూనె, బాదం, వాల్‌నట్స్, యాపిల్స్, న్యూజిలాండ్ పాల ఉత్పత్తులు, యూరప్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగే అవకాశం ఉంది. ఈ దేశాల్లో వ్యవసాయానికి భారీ సబ్సిడీలు, బీమా, పరిశోధన, మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అక్కడి రైతులు తక్కువ ధరకు ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించగలుగుతున్నారు. మ

‘ఖేలో ఇండియా’కు పటిష్ట ఏర్పాట్లు

రానున్న వేలాదిమంది క్రీడాకారులు, ప్రతినిధులు..
అన్ని జిల్లాల్లో విస్తృత ప్రచారం
అధికారులను ఆదేశించిన సిఎస్ సంజయ్ జాజు



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్ : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్రంలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026 జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌తోపాటు హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జరిగే ఈ పోటీల్లో సుమారు 8వేల మంది క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొనను న్నారని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, జిహెచ్‌ఎంసి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన క్రీడా శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో వాకిటి శ్రీహరితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్ ఏర్పాట్లను సమీక్షిం చారు. ఈ సందర్భంగా క్రీడలపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సిఎస్ సూచించారు. ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాలు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో హోర్డింగులు, బెలూన్ల ద్వారా మస్కట్, లోగోలను ప్రచారం చేయాలని ఆదేశించారు. క్రీడల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా టార్చ్ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. క్రీడా వేదికల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు క్రీడాకారులకు నాణ్యమైన వసతి, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలల నుంచి విద్యార్థులను క్రీడా వేదికలకు తీసుకువచ్చేలా ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రముఖ క్రీడాకారులు, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ వంటి వ్యక్తుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించేలా మీడియా ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. క్రీడల విజయవంతానికి జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో యువజన, క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, క్రీడల శాఖ ఎండి సోనీ బాలాదేవి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, డైరెక్టర్ శ్రీరామ్ కర్రి, వివిధ జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

అన్నివిభాగాలు సక్రమంగా పనిచేసేలా
ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు : నరసింహ
ఐదో రోజు రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల ఎదుట ధర్నాలు, భిక్షాటనలు



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ విమర్శించారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం నిలోఫర్ ఆసుపత్రి ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని విభాగాలు సక్రమంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కింది స్థాయి కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ, కార్మిక చట్టాలను అమలు చేయకపోవడం వల్ల ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు.
ప్రభుత్వం జారీ చేసిన జిఓలు ప్రభుత్వాసుపత్రుల్లోనే అమలు కాకపోతే ప్రభుత్వ పాలన తీరుపై అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఆలోచించుకోవాలని నరసింహ అన్నారు. కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం ఐదు రోజులుగా ఆందోళనలు చేస్తున్నా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపకపోవడం దారుణమన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, షాహిన్ బేగం పాల్గొన్నారు.

క్రమశిక్షణ, ఐక్యత, సంస్థాగత గర్వానికి ప్రతీకలు

డిజిపి సివి ఆనంద్
హైదరాబాద్‌లో పోలీసు బ్యాండ్ల జాతీయ సంగీత సంబరం..
27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు ప్రారంభం



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్ : పోలీసుల కవాతులో గంభీరమైన అడుగుల తాళానికి.. బ్యాండ్ వాయిద్యాల మధుర స్వరాలు తోడుకానున్నాయి. దేశవ్యాప్తంగా పోలీసు, కేంద్ర సాయుధ బలగాల సంగీత ప్రతిభను ఒకే వేదికపై ఆవిష్కరించే 27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. రంగారెడ్డి జిల్లాలోని సిఆర్‌పిఎఫ్ గ్రూప్ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రారంభోత్సవానికి తెలంగాణ డిజిపి సి.వి. ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. సోమవారం నుంచి 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు చెందిన 25కు పైగా బ్యాండ్ బృందాలు పాల్గొంటున్నాయి. దాదాపు 1,500 మంది సిబ్బంది తమ సంగీత నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ పోలీస్ బ్యాండ్లు కేవలం సంగీతాన్ని అందించే బృందాలు మాత్రమే కాదని, అవి ఆయా బలగాల క్రమశిక్షణ, ప్రత్యేక గుర్తింపు, గౌరవం, సమష్టి స్ఫూర్తికి ప్రతీకలని పేర్కొన్నారు. జాతీయ వేడుకలు, అధికారిక కవాతులు, గౌరవ వందనాలు, అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. భాష, ప్రాంతం, సంస్కృతులకు అతీతంగా సంగీతం ప్రజలను అనుసంధానించే శక్తివంతమైన మాధ్యమమని చెప్పారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలోనూ బ్యాండ్ ప్రదర్శనలు దోహదపడతాయని వివరించారు. కఠినమైన శిక్షణ, నిరంతర సాధనతో సంగీత నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్న బ్యాండ్ సిబ్బంది అంకితభావాన్ని ఆయన అభినందించారు. ఈ పోటీల్లో బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్, బ్యూగిల్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాలు, కేంద్ర బలగాలకు చెందిన కళాకారులు ఒకే బృందంగా ఏర్పడి ప్రదర్శించే సంయుక్త కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమైక్యత, సమష్టి సేవాభావానికి ఈ ప్రదర్శన ప్రతీకగా నిలవనుంది. 1999లో తొలిసారిగా అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన సీఆర్‌పీఎఫ్.. ఈసారి 27వ పోటీలను నిర్వహిస్తోంది. 2023 నుంచి మహిళా సిబ్బంది భాగస్వామ్యం కూడా పెరుగుతుండటం పోలీసు బలగాల్లో సమాన అవకాశాలు, సమ్మిళిత భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.పోటీల్లో భాగంగా ప్రజలకు పోలీస్ బ్యాండ్ల సంగీత వైభవాన్ని పరిచయం చేసేందుకు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. నవంబర్ 17న సాయంత్రం 5.30 గంటలకు హైటెక్స్ సిటీలోని శిల్పారామంలో ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ సమక్షంలో, నవంబర్ 18న సాయంత్రం 5.30 గంటలకు లుంబినీ పార్కులో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సమక్షంలో బ్యాండ్ ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలు నగర వాసులు, పర్యాటకులకు పోలీసు, కేంద్ర సాయుధ బలగాల సంగీత సంప్రదాయాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కల్పించనున్నాయి.

సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

పల్లా నరసింహారెడ్డి
ఈనెల 30 అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు : అంజయ్య నాయక్



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్ : గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సమరశీల పోరాటాలు సంసిద్ధం కావాలని సిపిఐ కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గిరిజన తండాలు, ఆదివాసీ గూడాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర రామ్మూర్తి అధ్యక్షతన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గిరిజన సమాఖ్యను బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించేలా నాయకత్వం పనిచేయాలన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం సమాఖ్య చేపట్టే పోరాటాలకు సిపిఐ సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ ఎలొనినో ప్రభావంతో ఏర్పడిన కరువు నేపథ్యంలో తెలంగాణలోని గిరిజన తండాలు, ఆదివాసీ గూడాలను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతులకు ఎకరానికి రూ.50 వేల కరువు నష్టపరిహారం, వ్యవసాయేతర గిరిజన కుటుంబాలకు రూ.20వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు.
ఈనెల 30న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు : కరువు నేపథ్యంలో తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించి, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు అంజయ్య నాయక్ తెలిపారు. ఎలొనినో ప్రభావంతో అనేక గిరిజన తండాలు, గూడాల్లో తాగునీరు, పశుగ్రాసం కొరత నెలకొందని, ముందస్తుగా గిరిజన ఆవాసాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, పొరసరఫరాల శాఖ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. గిరిజన రైతుల బ్యాంకు రుణాలపై వడ్డీ మాఫీ చేసి, రుణాలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కల్లూరి వెంకటేశ్వర్లు, జువారి రమేష్, పడిత్య స్వరూప నాయక్, నేనావత్ రూప్ సింగ్, బానోత్ వీరు నాయక్, గూగుల్ రాజారాం, రామావత్ శక్రు నాయక్, మాలోత్ శంకర్ నాయక్, బి. వెంకట్, కృష్ణా నాయక్, భిక్షం నాయక్, ఆర్. దేవీలాల్, గోడ వీరన్న, లింగా నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను శ్రమ దోపిడీ నుంచి కాపాడాలి

రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి
లేనిపక్షంలో డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె : పి.ప్రేంపావని



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : ఆశా వర్కర్ల శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తోందని, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి ఉపాధ్యక్షురాలు పి.ప్రేంపావని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 27 వేలకు పైగా ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని కోరారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ రూ.26 వేల కనీస వేతనం సిఫారసు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రస్తుతం రూ.9,900 పారితోషికంతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి, సిఐటియు, బిఆర్‌టియు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి పి.ప్రేం పావని మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి పనిభారం తగ్గించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.5 లక్షలు, వితంతువులకు రూ.2 లక్షల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయ అధికారంలో సముచిత వాటా దక్కినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా బలహీనులనే పితృస్వామ్య భావజాలాన్ని సమాజం నుంచి తొలగించాలని అన్నారు. దోపిడీ, పీడన, వివక్ష లేని సమసమాజ నిర్మాణంతోనే మహిళల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం మనుధర్మ భావజాలాన్ని ముందుకు తెస్తూ మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని, సంపద, వనరులు, అధికారం కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయని అన్నారు. విప్లవాల గడ్డ నల్లగొండ జిల్లాలో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో మహిళా హక్కుల సాధనకు పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 13న నల్లగొండలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయలక్ష్మి, షమీమ్, దుర్గమ్మ, కౌసల్య, సైదమ్మ, విజయ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలపై సమరభేరి

ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి
వామపక్ష, ప్రజాస్వామిక, లౌకిక శక్తుల ఐక్య పోరాటమే ప్రత్యామ్నాయం
ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే



ప్రజాపక్షం/నల్లగొండ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విస్తృత ప్రజా పోరాటాలు నిర్మించాలని ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే పిలుపునిచ్చారు. బిజెపి పాలన కొనసాగితే రైతులు,కార్మికులు,వ్యవసాయ కార్మికులతో పాటు సమాజంలోని అన్నివర్గాల ప్రజల హక్కులపై దాడులు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.దేశీయ,విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టే విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని స్పష్టం చేశారు. నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్న ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభల్లో భాగంగా సోమవారం కామ్రేడ్ సొరంపల్లి మల్లారెడ్డి నగర్‌లోని కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్ హాల్, కామ్రేడ్ ఎన్.శంకరయ్య వేదికపై జరిగిన ప్రారంభ సభకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. దేశ రాజకీయ,ఆర్థిక,సామాజిక పరిస్థితులు, రైతాంగ సమస్యలు,వామపక్ష ఉద్యమాల భవిష్యత్ కార్యాచరణపై కీలక అభిప్రాయాలు వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ భావజాలానికి, హిట్లర్ నాజీయిజం, ముస్సోలినీ ఫాసిజానికి మధ్య సైద్ధాంతిక పోలికలున్నాయని ధావలే విమర్శించారు.
రైతాంగ ఐక్య పోరాటాలతోనే కేంద్ర విధానాలకు అడ్డుకట్ట : రాకేష్ టికాయత్
రైతాంగ, వ్యవసాయ కార్మికులు,భూమిలేని పేదలు,ఆదివాసీల ఐక్య పోరాటాలతోనే కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలమని రైతు ఉద్యమ నాయకుడు రాకేష్ టికాయత్ పిలుపునిచ్చారు.600 రైతు సంఘాలను ఏకతాటిపైకి తెచ్చిన సంయుక్త కిసాన్ మోర్చా ఐక్యతతోనే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయించగలిగామని గుర్తుచేశారు. 13 నెలల పాటు ఢిల్లీని కేంద్రంగా సాగిన రైతు ఉద్యమం దేశవ్యాప్త ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.నవంబర్ 26న దేశవ్యాప్తంగా రైతాంగ ఆందోళనలు నిర్వహించాలని,27న ఉదయం చక్కా జామ్ చేపట్టాలని పిలుపునిచ్చారు.26వ తేదీ రాత్రి ఆందోళన కేంద్రాల్లోనే బస చేస్తూ నిరసనలను కొనసాగించాలని సూచించారు. జాతీయ ప్రతినిధుల మహాసభలలో రాజస్తాన్ ఎంపి ఆమ్రా రామ్,కేరళ మాజీ మంత్రి ఈపి జయరాజన్,త్రిపుర మాజీ మంత్రి పవిత్రకర్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి,నంద్యాల నర్సింహారెడ్డి,ఏఐకేఎస్ జాతీయ నాయకులు విజూ కృష్ణన్,హన్నన్ మోల్లా, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్ రావు,తీగల సాగర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.



మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్



ప్రజాపక్షం/నల్లగొండ : సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత సాధించే వరకు సమరశీల పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సమసమాజ స్థాపనే ధ్యేయంగా మహిళా లోకం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.
సోమవారం గిరి రమ అధ్యక్షతన నల్లగొండలో నిర్వహించిన భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నప్పటికీ రాజకీయ రంగంలో మాత్రం తగిన ప్రాతినిధ్యానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా ప్రస్తుత శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయ అధికారంలో సముచిత వాటా దక్కినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా బలహీనులనే పితృస్వామ్య భావజాలాన్ని సమాజం నుంచి తొలగించాలని అన్నారు. దోపిడీ, పీడన, వివక్ష లేని సమసమాజ నిర్మాణంతోనే మహిళల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం మనుధర్మ భావజాలాన్ని ముందుకు తెస్తూ మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని, సంపద, వనరులు, అధికారం కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయని అన్నారు. విప్లవాల గడ్డ నల్లగొండ జిల్లాలో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో మహిళా హక్కుల సాధనకు పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 13న నల్లగొండలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయలక్ష్మి, షమీమ్, దుర్గమ్మ, కౌసల్య, సైదమ్మ, విజయ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసిని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి

నూతన విసి అండ్ ఎండిగా డాక్టర్ అనిల్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/ హైదరాబాద్ : టిజిఎస్ ఆర్‌టిసిని దేశంలోనే అగ్రగామి రవాణా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నూతన విసి అండ్ ఎండి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రయాణికులకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో సోమవారం ఆయన ఆర్‌టిసి నూతన వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సిహెచ్. వెంకన్న, ఎం. రాజశేఖర్, సాలోమన్ రాజ్, ఖుష్రో షా ఖాన్, ఎ. శ్రీధర్, ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయపుష్పతో సమావేశమయ్యారు. సంస్థ ఆర్థిక పరిస్థితి, రవాణా కార్యకలాపాలు, ప్రయాణికులకు అందుతున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తామని చెప్పారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రయాణికుల ఆదరణను పెంచుకోవాలని, అధికారులంతా సమష్టిగా పనిచేసి సంస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, బోధన్
ఇ- ప్రాక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
Lr.No. E1/280/Nov/2026 తేది: 16.11.2026
బోధన్ టౌన్‌లో మున్సిపల్ జనరల్ ఫండ్ క్రింద ప్రతిపాదించబడిన 02 పనుల కొరకు టెండర్లను ఆహ్వానించడమైనది.
అన్ని పనుల మొత్తం అంచనా విలువ: రూ. 70.50 లక్షలు, **బిడ్ సమర్పణకు ప్రారంభ తేది:** 16.11.2026 సా.04.00గం.ల నుండి మరియు **బిడ్ సమర్పణకు ఆఖరి తేది:** 23.11.2026 ఉ.11.00గం.ల వరకు. మరిన్ని వివరాలకు దయచేసి బోధన్ మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగాన్ని సంప్రదించండి. ఇమెయిల్ ఐడి: municipal-councilbodhan@gmail.com, https://tender.telangana.gov.in.
నం/- కమిషనర్,
మున్సిపల్ కౌన్సిల్, బోధన్.
DIPR R.O. No. : 13784-PP/CL/ADVT/2026-27, Date: 16-11-2026

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ :: సర్కిల్-17, జల్‌పల్లి
తేదీ: 16-11-2026

NIT	పని పేరు	అంచనా విలువ	బిడ్ సమర్పణకు ఆఖరి తేది & సమయం	అధికారి పేరు & చిరునామా
టెండర్ నోటీసు NIT No. 18/EEC-17/ JLPY/ GHMC/ 2026-27, తేది: 16.11.2026	03 పనుల నిమిత్తం "జిహెచ్ఎంసి, శంషాబాద్ జోన్, జల్‌పల్లి నర్సిల్-17 లోని సందేశ్ నగర్, వార్డ్ నెం. 63, షాహీన్ నగర్‌లో ఇంటి నెం. 18-189/10/3 నుండి ఇంటి నెం. 18-189/145 వరకు సిసి రోడ్డు వేయడం. ..... జిహెచ్ఎంసి, శంషాబాద్ జోన్, జల్‌పల్లి నర్సిల్-17 లోని వివిధ

పేదలకు ఆర్థిక భరోసా చేయూత



ప్రజాపక్షం/బెజ్జంకి: ప్రజల సంక్షేమమేధ్యేయంగా కాంంగెరస్ ప్రభుత్వం పని చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే , టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రాథమిక సహకార సంఘం ఫంక్షన్ హాలులో లబ్దిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరి పత్రాలను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త పెన్షన్లు, డబుల్ బెడ్రూంలు, రేషన్ కార్డులు ఇవ్వ కుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. అందుకే ప్రజలు బిఆర్ఎస్ ఓడించి కాంగ్రెస్కు అధికారం ఇచ్చారని అన్నారు. నిరుపేదల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఇప్పటికే అమలులో ఉన్న వివిధ పథకాలతో ప్రతి కుటుంబం ప్రయోజనం పొందుతుందన్నారు. చేయూత ద్వారా కొత్త పెన్షన్ల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే ఇందిరమ్మ జయంతి సంధర్భంగా ఈ నెల 19న ఇందిరమ్మ భీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దిపేట బహిరంగ ద్వారా అమలు చేయనున్నారని తెలిపారు. ఈ పథకంలో రేషన్ కర్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని అన్నారు. అంతకు ముందు మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలోని మణికంఠ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి కొనుగోలు కేంద్రా లను రైతులు సద్వినియోగం చేసుకోని మద్దతు ధరను పొందాలని సూచిం చారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల పాఠ శాలలో చేపట్టనున్న పటు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మెన్ ఒగ్గు దామోదర్, పులి కృష్ణ, శ్రీనివాస్, పోచయ్య, రమేష్, సంతోష్, ఐలయ్య, తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ప్రభా కర్, రావుల నర్సయ్య, వివిధ గ్రామాల పార్టీ ప్రజా సంఘాల నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



ప్రజాపక్షం/మానకొండూర్: మండలంలోని రైతులు ధాన్యాన్ని దళారు లకు తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలని మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజలింగం సూచించారు. రైతు లకు ఏలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మండలంలోని లింగాపూర్, అన్నారం, కల్లెడ, కొండపల్కల, గంగిపల్లి గ్రామాలలో మానకొండూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన సొసైట చైర్మన్ నాగిశెట్టి రాజ య్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తూకం తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి తీసుకురావా లని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి కోతలు ఉండవని పూర్తి మద్దతు ధర చెల్లిస్తామని స్పష్టం చేశారు. రైతులకు ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వాళ్ల ప్రదీప్ రావు, ఆడెపు రజిత విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్లు ఏనుగు సొక్కారెడ్డి, కొట్టే అంజిరెడ్డి, మాశం రామకృష్ణ, దూలం దేవేంద్ర, కొలిపాక మొగిలి, బుర్ర శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్లు కొత్తిరెడ్డి శ్రీని వాస్ రెడ్డి, దూలం వీరస్వామిగౌడ్, రాపాక రాజేశ్వర్, కనకం అశోక్, పార్టీ నాయకులు మాడ తిరుపతి రెడ్డి, తోట శ్రీనివాస్, మట్టిపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఐవివై విద్యార్థుల టెడ్ ఎడ్ టాక్ గ్రాండ్ ఫినాలే

వినూత్న ఆలోచనలతో ఆకట్టుకున్న విద్యార్థులు



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మ విశ్వాసం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఐవీవై హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్ గ్రాండ్ ఫినాలే ఘనంగా జరి గింది. సోమవారం కరీంనగర్లోని హోటల్ మైత్రీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ సౌత్ రీజనల్, మేనేజర్ జి.ఆర్.ఎస్ సుధాకరన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ పసుల మహేశ్, కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సుధాకరన్ మాట్లాడుతూ విద్య అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకూడదని విద్యార్థుల్లో స్వతంత్ర ఆలో చనలు, సృజనాత్మకతను పెంపొందించేందుకు టెడ్ఎడ్ టాక్ వంటి వేదికలు దోహదపడుతాయన్నారు. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వ తోముఖాభివృద్ధే ఐవీవై పాఠశాల లక్ష్యమని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు తమ వినూత్న ఆలోచనలు ఆవిష్కరణలు స్ఫూర్తిదాయక అంశాలపై అనర్గలంగా ప్రసంగించి సభీకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న బేగంపేట రోడ్డును వెంటనే పూర్తి చేయాలి: మధు

ప్రజాపక్షం/బెజ్జంకి: మండల కేంద్రం నుండి బేగంపేట రోడ్డు పనులను అసంపూర్తిగా పూర్తి చేసి వదిలి వేసిన సదరు కాంట్రాక్టర్పై చర్యలు తీసు కోని వెంటనే రోడ్డు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణీ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి బాల మల్లు,ఎస్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులు కడుతూనే... సంక్షేమ పథకాలు అమలు

మంత్రి వివేక్ వెంకటస్వామి



ప్రజాపక్షం/గజ్వేల్: బిఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పులు కడుతూనే కాంగ్రెస్ సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తో కలిసి గజ్వేల్ నియోజకవర్గంలోని 3266 మంది లబ్ధిదారులకు పింఛన్ల ప్రొసీడింగ్స్, 390 మంది రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, మైనా రిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా ఎదు రు చూసిన పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ఘనత సిఎం రేవంత్రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఇ చ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రెండు లక్షల ఇండ్లు కట్టించి ఇవ్వగా, నియోజకవర్గంలో 5500 ఇం డ్లు కేటా యించినట్లు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద మూడు ఏండ్లలో రూ 12 వేల కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించినట్లు చెప్పారు. రూ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య అందిస్తుం డగా, రాంష్ట్రలో ఇప్పటి వరకు రూ 2500 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసినట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు పౌష్టికాహారం, పేదలకు కడుపునిండా భోజనం పెట్టేందుకు ఒక్కొక్కరికి 6 కిలోల ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంపై రూ 8లక్షల కోట్ల అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెల నెలా రూ 80 వేల కోట్ల మిత్తి చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రూ 330 కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వగా, రూ 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసి త్వర లోనే అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 19 తేదీన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటలో ప్రారంభించనున్నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్ వైస్ చైర్మన్ పద్మాభాయి నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

దుబ్బాక: అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలోని సోమవారం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డితో కలిసి లబ్ధిదారు లకు చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్, రెండో విడత ఇంది రమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీతకార్మికులు, చేనేత కార్మికులకు కలిపి మొత్తం 1924 కొత్త పింఛన్లు ప్రొసీడింగ్స్తో పాటు 523 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇంది రమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఏళ్ల తరబడి కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ప్రభుత్వం చేయూత పింఛన్లు అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూ రు చేస్తామన్నారు. దుబ్బాకకు రూ.2వేల కోట్లతో ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినట్లు తెలి పారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి సిద్దిపేట జిల్లాలో ఐదు లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి ఇబ్బం దులు కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. వర్షా భావ పరిస్థితులో సాగునీటి లభ్యత తక్కువగా ఉన్నం దున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇ వ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీని వాస్, ధరిపల్లి చంద్రం, దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరాం సంగీత తదితరులు ఉన్నారు.

చేయూత పత్రాల పంపిణీ



ప్రజాపక్షం /చందుర్తి : రాష్ట్ర ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండల కేంద్రం లోని పెరిక కళ్యాణ మండప భవనం లో సోమ వారం మండలం లోని 502 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పత్రాలు అందజేశారు. వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మి కులు, గీత కార్మికులు , దావ్యాంగులు, అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సంద ర్భంగా ఈ నెల 19 నుండి రేషన్ కార్డు ప్రాతిపదికన ఇందిరమ్మ జీవిత బీమ పథకాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగి ఉండి కుటుంబ పెద్దను మరణించిన సందర్భం లో రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలకు అండగా నిలవాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతిని ధులు, నాయకులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

మాజీ విసి అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

విజిలెన్స్ రిపోర్ట్పై ప్రస్తుత విసి మౌనమెందుకు?

ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి హేమంత్



ప్రజాపక్షం/కరీంనగర్ : శాతవాహన యూనివ ర్సిటీ పరిధిలోని మాజీ వీసీ మల్లేశం హయాంలో యూనివర్సిటీలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ మామిడిపల్లి హేమంత్ కోరారు. యూనివ ర్సిటీ పరిధిలో అవినీతి, అక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాల పేరిట, నిర్మాణాల పేరిట, టెండర్ పిలవకుండా ఆస్సర్ షీట్లను కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించి కోట్ల రూఆయల నిధుల దుర్వినియో గంపై విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా విజి లెన్స్ కమిటీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రిపోర్ట ఇచ్చినా ప్రస్తుత వీసీ ఉమోష్ కుమార్, పాలకవర్గం విజిలెన్స్ కమిటీ రిపోర్ట్పై పాలకమం డలి సమావేశం పెట్టి అవినీతి అక్రమాలకు పాల్ప డ్డ మాజీ వీసీ, ఆయనకు సహకరించిన మా జీ రిజి స్టర్ వరప్రసాద్, ఎగ్జామినేషన్ కంట్రోల్ శ్రీరంగవ రసాజద్, ఎఫ్ఓ రవీందర్లపై చర్యలు తీసుకోకుం డా ఎందుకు నాన్చుతున్నారని అన్నారు. మాజీ వీసీ మల్లేష్, ఇతర ప్రొఫెసర్లపై చేపట్టిన విజిలెన్స్ ఎంక్వైరీ రిపోర్టును బయట పెట్టాలని మామిడిపల్లి హేమంత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో సోమవారం మాజీ వీసీ మల్లేశం ఇతరు లపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్పై ప్రస్తుత వీసీ చర్యలు తీసుకో కుండా నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన గేటు ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. యూనివర్సిటీలో ఆర్థి ఆరాచకత్వానికి పాల్పడిన మాజీ రిజిస్ట్రార్ వరప్రసాద్, మాజీ ఎఫ్ఓ రవీందర్ నుంచి నిధులు రికవరీ చేసి ఎగ్జామ్ బ్రాంచ్లో అవినీతికి పాల్ప డిన ప్రొఫెసర్ శ్రీరంగ ప్రసాద్ను ఉద్యోగం నుంచి తొలగించాలని విజిలెన్స్ కమిటీ రిపోర్ట్పై వెంటనే యూనివర్సిటీ పాలక మండలితో వీసీ, రిజిస్ట్రార్ సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలని హేమంత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సునీల్, సాయి, సాయిచ రణ్, మణిదీప్, విజయ్, సంజయ్ పాల్గొన్నారు.

ధర్మపురి అభివృద్ధి బాధ్యత నాదే: మంత్రి అడ్లూరి



ప్రజాపక్షం/ధర్మపురి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించ డమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కా ర్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భం గా పట్టణంలోని 15 వార్డులకు చెందిన 165 మంది నూతన పింఛనుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి మా ట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అ ర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూ రు చేయలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహి ళలు తదితర అర్హులకు చేయూత పింఛన్లు అంది స్తున్నామని, ఇంకా పింఛన్లు పొందని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ధర్మపురి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, గోదా వరి పుష్కరాల అభివృద్ధి పనులకు రూ.266 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ ఎన్. ప్రసూనాంభ, రఘువరన్, నాగలక్ష్మి, రామన్న, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండ – జగిత్యాల : గిరిజనుల సంక్షేమం, అభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.జగి త్యాల జిల్లా కేంద్రంలో శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్.జగదాంబ మాత దేవాలయ నిర్మా ణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్ర మంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గిరి జన సంఘాల ప్రతినిధులు, బంజారా సమాజ పెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి 18,19న ఇంటర్వ్యూలు

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 18, 19 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా,శిశు,దివ్యాంగుల పయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు.జిల్లాలో మొత్తం 22 అంగ న్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ ఇంటర్వ్యూలు నిర్వహించను న్నట్లు వెల్లడించారు. ఈ నెల 18వ తేదీన భీమారం, మేడిపల్లి మండలాలకు చెందిన అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అదేవి ధంగా 19వ తేదీన రాయికల్, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్ మండలా లకు చెందిన అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. సంబంధిత మండలాల అభ్యర్థులందరూ నిర్దీత తేదీల్లో ఉదయం 10 గంటలకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లోని ఐడీఓసీ కార్యాలయానికి చేరుకోవాలని అధికా రులు సూచించారు.

ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతలు, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫి కెట్లను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని వారు స్పష్టం చేశారు. జిల్లా కలె క్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేసినట్లు జి.జయప్రద ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులం దరూ తమకు కేటాయించిన తేదీల్లో సమయానికి హాజరై ఇంటర్వ్యూ ప్రక్రి యను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ కోచింగ్

ప్రజాపక్షం/రామగిరి: రామగుండం నియోజకవర్గ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో అండగా నిలిచేందుకు బీజేపీ రామగుండం నియోజ కవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ సెంటర్ను ఏర్పాటు చేశారు.ఈ ఉచిత ఆన్లైన్ కోచింగ్కు సంబంధించిన పోస్టర్ను ఈరోజు సెంటినరీ కాలనీలో రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ, రామగుండం నియోజకవ ర్గంలోని నిరుద్యోగ యువతకు ఈ ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని పోలీస్ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కోచింగ్కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు 9618195 407 నంబర్ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో లింగన్న, సంధ్యారాణి, మల్లేశం మల్లేష్, అంజయ్య కిరణ్ దొమ్మెటి రవీందర్, అంకతి నాగన్న, ఉగ్గే కొమురయ్య, బుద్దే శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేకుర్తి '22ఎ' బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం


బాధితులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం



ప్రజాపక్షం/కరీంనగర్ : రేకుర్తి, విద్యానగర్ ప్రాంతాల్లో 22 ఏ నిషేదిత జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్ల యజమానుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన సమగ్ర నివే దిక, ప్రతిపాదనలను ఇప్పటికే చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్కు పంపించామని వెల్లడిం చారు. బాధితులు ఏలాంటి అపోహలకు గురుకా వద్దని, ప్రభుత్వం , మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం ఈ సమస్య పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. ప్రజా వాణి కార్యక్రమంలో రేకుర్తి, విద్యానగర్ ప్రాంతా లకు చెందిన 22ఏ బాధితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో బాధితులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. వారి సమస్యలను, సాధక బాధలను ఓపికగా విని, ఇప్పటివరకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను వివరించారు. బాధితుల్లో నెలకొన్న ఆందోళనను తొలగిస్తూ అను మానాలను నివృత్తి చేస్తూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రేకుర్తి పరిధిలోని 22ఏ నిషేదిత జాబితాలో ఉన్న భూముల సమస్య దాదాపు 50 ఏళ్లుగా కొన సాగుతుందని తెలిపారు. ఈ సమస్యను పూర్తిస్థా యిలో అధ్యయనం చేసి భవిష్యత్లో మళ్లీ ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరి ష్కారం చూపించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలో 22ఏ నిషేదిత జాబితాలో కొత్తగా ఒక్క ఎకరం భూమిని కూడా చేర్చలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావే శంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల: బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలె క్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారా నికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణితోపాటు బాలల ప్రత్యేక ప్రజావాణి జిల్లా కలెక్టరేట్లో సోమ వారం నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బోర్డుపై చిల్డ్రన్ యూ ఆర్ ద ఫ్యూచర్ ప్లె హై వి ఆర్ విత్ యూ అనే సందేశాన్ని రాసి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్, బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు మర్రి పల్లి చందన బాలల నుంచి అర్జీలు స్వీకరిం చారు. దివ్యాంగులు, పెన్షన్, అదనపు తరగతి గతులు తదితర అంశాలపై ధరఖాస్తులు ఇవ్వగా వాటిని సంబంధిత అధికారులకు అంద జేసి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ బాలలు ఎదుర్కొంటున్న సమ స్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకు వచ్చి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కోన్నారు. బాలల హక్కులను కాపాడి సమస్యలను ప రిష్కరించడమే బాలల ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రేడ్ , విద్యాధికారి విజయ్ సాగర్ తదితరులు పాల్గొ న్నారు.

విజిబుల్ పోలీసింగ్పై దృష్టి

ఎస్పి అశోక్ కుమార్మెట్పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

ప్రజాపక్షం/మెట్పల్లి : ప్రజలకు సత్వర న్యాయం అందిస్

నూతన పంచాయతీ భవనం ప్రారంభం



ప్రజాపక్షం/మావల: ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ గ్రామ పంచాయతీలో రూ. 20లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన పాలనా సేవలు అందించేందుకే శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి రాంబాయి, ఉప సర్పంచ్ చరణ్, మాజీ జడ్పిటిసి మాడావి రాజు, గోవింద్‌రావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీ



ప్రజాపక్షం/మామడ : మామడ మండలలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు ఉత్తర్వులను బిజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జమాల్, రమణా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, మామడ మండల అధ్యక్షుడు రంజిత్ కుమార్, మండల సర్పంచ్‌లు సురేందర్, సచిన్, రాజేశ్వర్, రూప్‌సింగ్,తిరుపతి, రమేష్, అశ్విన్ రెడ్డి, మల్లష్, మల్లయ్య, మండల నాయకులు బావురెడ్డి, కొండ్రా రాజారెడ్డి, రమణ, గోవర్ధన్, వెంకటేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ కార్మికుల నిరసన



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐదవ రోజు నిరసనలో భాగంగా నిజామాబాద్ జిజిహెచ్‌లో కార్మికులు బతుకమ్మ ఆడుతు వినూత్న నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, నిజామాబాద్ జిజిహెచ్‌ను వెయ్యి పడకలకు పెంచాలని, శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, జాతీయ, పండుగ, ఆర్జిత సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, కవిత, స్వరూప, భారతి, అనురాధ, సావిత్రి, నరసయ్య, సాయి, లాలు, శానిటేషన్, పేషెంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లోనూ బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: కలెక్టర్



ప్రజాపక్షం/మావల: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంజెపి గురుకుల బాలికల పాఠశాలలో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న 13 గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా స్థాయి వార్షిక క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ రోజూ మైదానంలో ఆడాలని సూచించారు. స్పోర్ట్స్ కోటా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు ఏర్పాట్లు: కలెక్టర్



ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026లో భాగంగా డిసెంబర్ 13 నుండి ఐదు రోజుల పాటు టెన్నిస్ క్రీడా పోటీలు కొనసాగుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఖేలో ఇండియా క్రీడా పోటీలను పురస్కరించుకుని కలెక్టర్ సోమవారం సంబంధిత అధికారులతో క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖేలో ఇండియా పోటీలకు సంబంధించి టెన్నిస్ కోసం జిల్లాను ఎంపిక చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. మాక్లూర్ మండలం దాస్‌నగర్ సమీపంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ స్టేడియంలో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. యువజన, క్రీడా సంఘాల భాగస్వామ్యంతో ఖేలో ఇండియా రన్, వాకథాన్ వంటి కార్యక్రమాలను చేపట్టి క్రీడల ప్రాధాన్యతను చాటాలన్నారు. సమీక్షలో ట్రైనీ కలక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, డిఎస్ఓ పవన్‌కుమార్, ఇన్‌చార్జి డిఇఓ సాయగౌడ్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ..
పింఛన్లు అందించడమే లక్ష్యం

మంత్రి వివేక్ వెంకటస్వామి



ప్రజాపక్షం/నర్సాపూర్: అర్హులైన పేదలందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3,775 మంది లబ్ధిదారులకు రూ.88,14,400 విలువైన పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. వీరిలో కల్లుగీత కార్మికులు 128 మంది, దివ్యాంగులు 602 మంది, వితంతువులు 2635 మంది, ఒంటరి మహిళలు 366 మంది ఉన్నారన్నారు. చేయూత పింఛన్లు నిరుపేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బేస్‌మెంట్ లెవల్ పూర్తయితే విడతల వారీగా బిల్లులు చెల్లిస్తున్నామని, ఇళ్ల నిర్మాణానికి ముందుగానే బ్యాంకులు రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల ద్వారా కార్లు, ట్రాక్టర్లు పొందిన వారికి కూడా పెన్షన్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డిఒ శ్రీనివాస్ రావు, ఆర్‌డిఒ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సుల పార్కింగ్ తొలగించాలి


ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు దివాకర్



ప్రజాపక్షం / ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో అక్రమంగా నిలుపుతున్న ప్రైవేట్ హైర్ బస్సులను వెంటనే తొలగించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కెవి రాజశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి.దివాకర్, బోగే ఉపేందర్ మాట్లాడుతూ, అనుమతి లేకుండా బస్టాండ్‌లో ప్రైవేట్ బస్సులు నిలపడం వల్ల ఆర్‌టిసి బస్సుల రాకపోకలకు అడ్డంకిగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎలాంటి రుసుము చెల్లించకుండా సంస్థ స్థలాన్ని వాడుకోవడం ఆర్‌టిసి చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. 24 గంటల్లోగా ప్రైవేట్ బస్సులను తొలగించి పార్కింగ్ నిషేధం బోర్డు ఏర్పాటు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై జరిమానా విధించాలని కోరారు. చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

అర్హులందరికీ పింఛన్లు అందేలా కృషి

ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



ప్రజాపక్షం/భైంసా : అర్హులందరికీ పింఛన్లు అందే విధంగా తన వంతుగా సహకరిస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. సోమవారం భైంసా మండలంలోని వంశీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో చేయూత పథకం కింద ఎంపికైన వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళలకు భైంసా మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి 637 మందికి పింఛన్ మంజూరు పత్రాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పింఛన్లు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాలుగా పింఛన్లు అందక పేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు.అర్హులైన వారికి పింఛన్ మంజూరు కాకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశంతో ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు.ప్రజల ఆశీర్వాదంతో మరో రెండు సంవత్సరాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. బతుకుతెరువు కోసం కార్లు, ట్రాక్టర్లు, ఆటోలు, కొనుక్కున్నవారికి పింఛన్లు తిరస్కరించడాన్ని ఆయన తప్పుపట్టారు. వారందరికీ పింఛన్లు ఇవ్వాలని సూచించారు. నియోజకవర్గంలో 4606 మందికి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నీరజ్ కుమార్‌తో పాటు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

ఎస్‌పి నితికా పంత్



ప్రజాపక్షం / కెరమెరి: విధుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతగా పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి నితికా పంత్ ఆదేశించారు. సోమవారం కెరమెరి పోలీస్ స్టేషన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణను ఎస్‌పి నితికా పంత్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓపికగా విని చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉంటూ గుడుంబా, పేకాట, బెట్టింగ్, గంజాయి విక్రయం, అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని తెలిపారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా చేయూత పెన్షన్లు

ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండల కేంద్రంలో సోమవారం ఎంపిడిఒ గంగాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ 490 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డుల ప్రొసీడింగ్స్ అందజేశారు. నిరుపేద కుటుంబాలకు ఈ పెన్షన్లు గొప్ప భరోసా కల్పిస్తాయన్నారు. అనంతరం మండల కేంద్రంలో వికలాంగుల సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరిహారం కోసం రోడ్డెక్కిన రైతులు



ప్రజాపక్షం / కిష్టాపూర్: జాతీయ రహదారి 163 నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు రావాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కిష్టాపూర్ పెట్రోల్ బంకు వద్ద, రోడ్డు కాంట్రాక్టు క్యాంపు ఎదుట రైతులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం మొదటి ఆర్బిట్రేషన్ ద్వారా ఎకరానికి 21 లక్షల రూపాయల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు కేవలం 18 లక్షల రూపాయల వరకు మాత్రమే చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన 3 లక్షల రూపాయలతో పాటు పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా పూర్తి పరిహారం అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారాయని పేర్కొన్నారు. నిరసన విషయం తెలుసుకున్న ఆర్‌డిఒ ఫోన్ ద్వారా రైతులతో మాట్లాడి నష్టపరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులు ఆర్‌డిఒను కలిసి తమ సమస్యలను నేరుగా వివరించారు. అధికారులు ఇచ్చిన హామీని త్వరగా అమలు చేయకపోతే రానున్న రోజుల్లో మరింత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలు చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల మల్లేష్, తుమ్మనపల్లి సర్పింగరావు, గోదారి రాజయ్య, జాడి రాజయ్య, సమ్మయ్య, ఆకుదారి ముడి, బల్ల మొగిలి, ప్యాగ చందు, వడ్ల కొండ సతీష్, జాడి తిరుపతి, జాడి లింగయ్య, గోదారి లింగయ్య, గోదారి అంకయ్య, ఇప్పలపల్లి నాగరాజు, గోదారి ముత్తయ్య, జాడి రాకేష్, జాడి సడవలి, జాడి రవి, గోదారి సమ్మయ్య, జాడి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు పట్టాలివ్వాలి

15 రోజుల్లో ప్రక్రియ ప్రారంభించకపోతే ఆందోళనలు ఉధృతం

సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు అందించాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి,డబుల్ బెడ్‌రూమ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నంది రామయ్య డిమాండ్ చేశారు.నాలుగేళ్లు గడిచినా కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. మరో 15 రోజుల్లో పట్టాల మంజూరు ప్రక్రియ ప్రారంభించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ మేరకు సోమవారం నంది రామయ్య ఆధ్వర్యంలో సుమారు 350 మంది డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు నిర్మల్ కలెక్టరేట్‌ను ముట్టడించి ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్‌లోని కొమురం భీం చౌరస్తా వద్ద నిర్మించిన 400 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి గతంలో ఎనిమిదిసార్లు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులను గుర్తించారని తెలిపారు.అప్పటి కలెక్టర్ ముషరఫ్ అలీ, ఎమ్మెల్యే రేఖానాయక్ ఆధ్వర్యంలో లక్కీడ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ సర్వేల పేరుతో నివాసం ఉంటున్న పేదలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వ్యక్తిగత కక్షలతో కొందరు అనర్హులున్నారంటూ తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి ఫిర్యాదులపై విచారణ జరిపి, నిరుపేదలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.కాలనీలో సిసి రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాల,మంచినీటి ప్లాంట్,రేషన్ దుకాణం,సెల్ టవర్,నర్సరీ, పుస్తకాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టిక్ ట్యాంకుల సమస్యను పరిష్కరించి,నివాసం లేని ఇళ్లను గుర్తించి అర్హులకు కేటాయించాలని కోరారు.15 రోజుల్లో పట్టాల మంజూరు ప్రక్రియ ప్రారంభించి,మౌలిక వసతులు కల్పించకపోతే లబ్ధిదారులతో కలిసి మరిన్ని ఆందోళనలు చేపడతామని నంది రామయ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు షేక్ అఖిల్, కత్తుల శ్రీకాంత్, దాదా బాయ్, మేస సతీష్,బానోవత్ గోవింద్,మహమ్మద్ కలీమ్,అప్సర్,ముత్తన్న,తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం / మంచిర్యాల: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రధాన ప్రామాణికమని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పథకాలు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. జిల్లాలో 10 వేల మందికి పైగా అర్హులను గుర్తించామని, వీరికి డిసెంబర్ నుంచి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలకు అర్హత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద 19 నుంచి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని, 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల రేషన్ కార్డుదారులకు రూ.5 లక్షల బీమా రక్షణ లభిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, డిఆర్‌డిఒ కిషన్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్, హాజీపూర్ ఎంపిడిఒ, అధికారులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



ప్రజాపక్షం/మాక్లూర్ : మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అందజేశారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న అందని పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందుకున్న మండల పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తంచేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రాని వారు నిరుత్సాహ పడకుండా మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వచ్చేలా చూస్తానన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించేందుకు పెన్షన్లు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎంపిఒ రాజేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

19 నుంచి ఇందిరమ్మ కుటుంబ..
జీవిత బీమా నమోదు శిబిరాలు

కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లావ్యాప్తంగా ఈ నెల 19న నిర్వహించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాలను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శిబిరాల ఏర్పాట్లు,నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఒకేరోజు నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పథకానికి సంబంధించిన పూర్తి అవగాహన క్షేత్రస్థాయి అధికారులకు ఉండాలని,కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ, వయస్సు, బంధుత్వ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు.నమోదు ప్రక్రియతో పాటు డిజిటలైజేషన్‌లోనూ పొరపాట్లకు తావులేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.శిబిరాల నిర్వహణకు అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు.సంబంధిత శాఖల క్షేత్రస్థాయి అధికారులు శిబిరాలకు తప్పనిసరిగా హాజరై ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు బీమా భరోసా కల్పించే ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, సిపిఒ గంగారెడ్డి, డిపిఒ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఉద్యానవనశాఖ అధికారి రమణ, బిసి సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్,ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి దయానంద్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకై ర్యాలీ



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : బాల్య వివాహాల నిర్మూలనపై వేపకుంట్ల గ్రామంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ పిల్లలు బడికి పెద్దలు పనికి , ఆడపిల్లల చదువే ముద్దు బాల్య వివాహాలు రద్దు అంటూ నినాదాలతో పుర వీధులలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు గాయత్రి, శ్రీకాంత్ లు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, సుమలత, మల్లికార్జునరావు, సోమ్లు, జావిద్, వెంకటనర్సమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాపక్షం/గుండాల:మండలంలోని సాయనపల్లి పంచాయితీ పరిధిలోని ఘనపురం, ఎలకలగడ్డ, కొమ్ముగూడెం గ్రామాల్లో సుమారు రూ 15లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల పనులను పినపాక ఎంఎల్ఏ, తెలంగాణ అసెంబ్లీ ఎస్టి సంక్షేమ కమిటీ, చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గ్రామీణ రవాణా సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొంబోయిన ముత్తయ్య, సాయనపల్లి సర్పంచ్ కల్తి కృష్ణవేణి, రోళ్లగడ్డ సర్పంచ్ భూక్య మంగమ్మ, పడుగొనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, శెంబునిగూడెం సర్పంచ్ ఈసం సుమలత, శెట్టుపల్లి సర్పంచ్ ధిల్లీ వసంతరావు, దామరతోడు సర్పంచ్ కల్తి కృష్ణారావు, ఉప సర్పంచ్ కొమరం రమేష్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, వాంకుడోత్ బీకోజీ, వాంకుడోత్ రమేష్, బోడ వెంకట్రామ్, జోగ రమేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ శాఖలో మరో కీలక సేవకు శ్రీకారం



ప్రజాపక్షం/భద్రాచలం : ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ మరో కీలక ఆరోగ్య సేవకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పలు వైద్య సేవలతో పేద ప్రజలకు అండగా నిలుస్తున్న భద్రాచలం రెడ్‌క్రాస్‌శాఖ ఆధ్వర్యంలో నూతన డయాల్సిస్ కేంద్ర నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా శంఖుస్థాపన జరిగింది. డయాల్సిస్ కేంద్రం అందుబాటులోనికి వస్తే మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివశించే అనేక మంది పేద గిరిజన ప్రజలకు ఉపయోగంగా ఉండనుంది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రాజశేఖర్ రెడ్డి, డా.జివివి సుదర్శన్, డా.జయభారతి, డా. రాజశేఖర్, డా.భాను ప్రసాద్, డా. మోహన్ రావు డా.రమేష్ చంద్ర, డా.గీతాపావని రాజారెడ్డి. రెడ్‌క్రాస్ శాఖ సభ్యులు తదితరులున్నారు

ఎస్ఐలుగా ఉద్యోగోన్నతులు



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో హెడ్‌కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు పోలీసు కమిషనర్ సునీల్‌దత్ సోమవారం తన కార్యాలయంలో వారికి చిహ్నాలు అలంకరించి అభినందించారు. పదోన్నతి పొందిన వారిలో డి కొండయ్య, టి వెంకటేశ్వర్లు, వి నరసింహారావు, ఎన్ హరిప్రసాద్, వి జయరాజు ఉన్నారు. వీరు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు బదిలీపై వెళ్లనున్నట్లు సిపి తెలిపారు.

డిఆర్ఎఫ్‌కి యూనిఫాం అందజేత



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందిస్తూ విపత్తుల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిఆర్ఎఫ్) సిబ్బందికి కమిషనర్ అభిషేక్ అగస్త్య యూనిఫామ్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిఆర్ఎఫ్ సిబ్బంది విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన సౌకర్యాలు, రక్షణ సామగ్రి అందుబాటులోఉండాలని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో, అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు. డిఆర్ఎఫ్ సిబ్బందికి యూనిఫామ్‌లతో పాటు విధి నిర్వహణకు అవసరమైన షూ, సాక్స్‌లు, ఇతర సామగ్రి వంటివి ఏమైనా అవసరమైతే వెంటనే గుర్తించి సమకూర్చాలని అసిస్టెంట్ కమిషనర్‌ను ఆదేశించారు.

నవజాత శిశు సంరక్షణపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు

ప్రజాపక్షం/ఖమ్మంవైద్యవిభాగం: నవజాత శిశువుల ఆరోగ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నవంబర్ 15 నుంచి 20 వరకు జాతీయ నవజాత శిశు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.

వీధి తిండిపైనే మక్కువ

- మారిన ఆహారపు అలవాట్లు
- పెరిగిన ఆహార వ్యాపారం
- ఫ్రాంచైజీల జోరు - కోట్లలో లావాదేవీలు
- కల్తీలతో దెబ్బతింటున్న ఆరోగ్యాలు





ప్రజాపక్షం/ ఖమ్మం : ఎంత చేసినా, ఏమి చేసినా జానెడు పొట్టకోసమే అన్నది నానుడి. అంత కంటే ముందు కోటి విద్యలు కూటికొరకే అన్న సామెత మనకు తెలియంది కాదు. సామాజిక మార్పుల్లో భాగంగా కుటుంబ ఆచార వ్యవహారాల్లోనూ, ఆహారపు అలవాట్ల లోనూ మార్పులు వచ్చాయి. మారిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, దిగుమతి చేసుకున్న కొన్ని అలవాట్ల మధ్య ఆహారపు తీరు మారింది. గతంలో ఎక్కడో ఒక చోట ఒక హోటల్ ఉండేది. అక్కడక్కడ టీ దుకాణాలు ఉండేవి. వాటిలోనే అల్పాహారం కూడా దొరికేది. ఇటీవల కాలంలో ఆహార వ్యాపారం పెరిగిపోయింది. ఇంట్లో ఏమి తిన్న, ఏమి తాగినా రోజులో ఏదో ఒక సమయంలో అలా బయటకువెళ్లి ఏదో ఒకటి తినడం లేదా పార్సిల్ తెచ్చుకోవడం ఇప్పుడు ఒక అలవాటుగా మారిపోయింది. ఇక ఇంట్లో టీ ఎన్ని సార్లు తాగినా అలా బయటకెళ్లి టీ దుకాణం వద్ద ఓ టీ తాగితేనే సంతృప్తి. ఈ అలవాటు ఇప్పుడు బలహీనతగా మారిపోయింది. వారంలో కనీసం ఒకసారైన బయట తినకపోయినా రోజులో ఒకసారైనా అలా బయట టీ తాగకపోయినా ఏదో వెలితి చాలా మందిలో కనిపిస్తుంది. ఈ మారిన అలవాట్లు ఆహార వ్యాపారాన్ని బలోపేతం చేశాయి. చిన్న చిన్న కాకా హోటళ్ల మొదలు, స్టార్ హోటళ్ల వరకు వ్యాపారంలో నిలదొక్కుకునేందుకు కారణమైంది. ముఖ్యంగా ఫాస్ట్‌ఫుడ్స్, చైనీస్ తదితర ఆహార పదార్థాల వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. ఒక ఖమ్మం నగరంలోనే ఛాయ్ దుకాణాలు, భోజన, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో కలిపి రోజు కోటీ రూపాయల వ్యాపారం నడుస్తుందంటే ఆశ్చర్యం కలుగక మానదు. బయట తిండికి ఎంతగా అలవాటు పడ్డారంటే ప్రతి గల్లికి ఓ కర్రీ పాయింట్ ఉంది. ఇక అన్నింటికి మించి అర్ధరాత్రి వరకు ఆర్డర్లు పెట్టుకుని తెచ్చుకుంటున్నారు. జొమాటో, స్విగ్గీ తదితర కంపెనీల డోర్ డెలివరీ జోరుగా సాగుతుంది. ఇక ఫ్రాంచైజీ హోటళ్లకు డిమాండ్ పెరుగుతుంది. ఈ రంగంలో ముఖ్యంగా ఛాయ్ బిస్కెట్ దుకాణాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. గడిచిన ఐదేండ్ల కాలంలో ఈ ఫ్రాంచైజీ దుకాణాల సంఖ్య పది రేట్లు పెరిగిందంటే ఆశ్చర్యం కలుగక మానదు. అంతకు ముందు కేవలం టీ మాత్రమే దొరికేది. ఇప్పుడు టీ లలో 50 రకాల టీలను అందిస్తున్నారు. రూ. 10లతో మొదలైన టీ ధర రూ.300ల వరకు ఉందంటే నమ్మవలసిందే. సమోసాలు, బర్గాలు, పిజ్జాల వ్యాపారం జోరుగా సాగుతుంది. గతంలో శాఖాహార హోటళ్లకు ప్రాధాన్యత లభించేది. ఇప్పుడు మాంసాహార హోటళ్లకు ముఖ్యంగా బిర్యానీలకు డిమాండ్ పెరిగింది. ఇప్పుడు రకరకాల బిర్యానీలకు డిమాండ్ ఏర్పడింది. ప్రధాన రహదారులు, నగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఆహారపు వ్యాపారాలు నెలకొల్పబడుతున్నాయి. మారు మూల గ్రామాల్లో సైతం పానీపూరి బండ్లు, గరంమసాలా బండ్లు, సోలాపూర్ బండ్లు దర్శనమిస్తున్నాయి. రహదారి సౌకర్యం సరైన రీతిలో లేని గ్రామాలకు కూడా డోర్ డెలివరీ సౌకర్యం కల్పిస్తున్నారు. దీనితో సాంప్రదాయపు ఆహారపు అలవాట్లు అటకెక్కాయి. మారిన ఆహారపు అలవాట్లతో పాటే అనారోగ్యం వెంటాడుతుంది.

బయట తిండ్లతో అనారోగ్యం :

ఇటీవల కాలంలో మారిన ఆహారపు అలవాట్లు అనారోగ్యాలకు కారణమవుతున్నాయన్న వాదన వినిపిస్తుంది. ఆహారపు అలవాట్లకు సంబంధించి సమయపాలన లేక పోవడం, సరైన శుద్ధి లేని ఆహారాలను తీసుకోవడం, ఆహారంలో కల్తీ, నాణ్యత లేని పదార్థాలను వినియోగించడం అనారోగ్యానికి కారణమవుతుంది. పెరిగిన ధరల నేపథ్యంలో లాభాల కోసం కొందరు వ్యాపారులు నాణ్యత లేని ఆహార పదార్థాలను వినియోగిస్తున్నారు. స్టార్ హోటళ్ల మొదలు చిన్న హోటళ్ల వరకు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను మరుసటి రోజు వినియోగిస్తున్నారు. ముఖ్యంగా మాంసాహార విషయంలో ఇలా జరుగుతుండడంతో అనారోగ్యం కలుగుతుంది. ఇటీవల అనారోగ్యం బారిన పడుతున్న వారిలో ఎక్కువ మంది మూత్రపిండాలు, లివర్, జీర్ణశయ వ్యాధులతో బాధపడుతున్నారు. బయట తిండిపై మక్కువే ఈ పరిస్థితికి కారణమన్న భావన వ్యక్తమవుతుంది.

కారవడిన పర్యవేక్షణ:

మారిన ఆహారపు అలవాట్లు, పెరిగిన వ్యాపార నేపథ్యంలో అధికార యంత్రాంగం ఆహారపు కల్తీ, నిల్వలు, నాణ్యత లేని ఆహార పదార్థాల వినియోగంపై దృష్టిసారించాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జనాభా, ఆహార వ్యాపారం పరిస్థితిని బట్టి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఏడాదికి ఒకసారి కూడా హోటళ్లు, ఇతర ఆహారపు వ్యాపార సంస్థలను, దుకాణాలను కనీస తనిఖీలు నిర్వహించడం లేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించుకోవచ్చు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు కొన్ని వ్యాపార సంస్థలు నెలవారి మామూళ్లు చెల్లిస్తున్నాయన్న వాదన కూడా వినిపిస్తుంది. బయట తిండిపై మక్కువ పెరిగిన నేపథ్యంలో పాలకులు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేదంటే డబ్బులిచ్చి అనారోగ్యాన్ని కొనితెచ్చుకున్నట్లవుతుంది. ఈ విషయాన్ని ఇటు వినియోగదారులు, అటు పాలకులు గుర్తెరగాల్సి ఉంది. నోటికి రుచి మనసుకు తృప్తి ఉంది అనుకుని లాగించేస్తే ఆ తర్వాత వచ్చే రోగాలకు ఆపై ఆసుపత్రుల బిల్లుల చెల్లింపులకు బాధపడాల్సి వస్తుంది. జీహ్వా రుచి కోసం ఏదో ఒకటి తింటే ఆ తర్వాత అనర్థం కూడా అదే రీతిలో కలుగుతుంది. తస్మాత్ జాగ్రత్త.

మహిళా సమాఖ్య మహా సభలకు

గడపగడపకు వెళ్లి ఆహ్వానించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపు



ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:రాబోయే భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా మూడో రాష్ట్ర మహాసభలను సమిష్టి కృషితో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ మహాసభల ప్రాధాన్యతను ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. గడపగడపకు వెళ్లి మహిళల నుదిటిపై బొట్టుపెట్టి మహాసభలకు ఆత్మీయంగా ఆహ్వానించాలన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ మహిళా భాగస్వామ్యం లేనిదే ఏ ఉద్యమం విజయవంతం కాలేదని స్పష్టం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమన్నారు. అదే విధంగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మహిళలను చైతన్య పరిచి పెద్ద ఎత్తున సమీకరించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. మహిళల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు సర్పంచ్‌లు మహిళా సంఘం నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్థలం కేటాయింపు శుభపరిణామం


- నిరంతర కృషితో రోడ్డు విస్తరణ సాధ్యమైంది
- సెంట్రల్ లైటింగ్‌కు రూ.1కోటి కేటాయింపు : ఎమ్మెల్యే కూనంనేని



ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం : రైల్వే స్టేషన్ నుండి హేమచంద్రాపురం వరకు రహదారి విస్తరణకు 20 ఫీట్లస్థలాన్ని కేటాయించేందుకు రైల్వే శాఖ అంగీకరించడం శుభపరిణామం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ రోడ్డు విస్తరణ కోసం రైల్వే ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపి వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. తమ నిరంతర కృషికి ఫలితంగా రైల్వే శాఖ సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ రహదారిని మరింత సుందరంగా సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు నిమిత్తం రూ.1కోటి నిధులను కేటాయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విస్తరణ పనులు పూర్తయితే రైల్వేస్టేషన్ నుండి హేమచంద్రాపురం మార్గంలో నిత్యం ఎదురవుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు పట్టణాభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

రైతుల సంక్షేమమే మధుకాన్ లక్ష్యం


- నష్టాలు వచ్చినా కర్మాగారాన్ని కొనసాగిస్తున్నాం
- రైతుల సహకారంతోనే పరిశ్రమ మనుగడ సాధ్యం
- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ప్రజాపక్షం/నేలకొండపల్లి:నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో 2026–27 చెరకు గానుగ సీజన్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కర్మాగార వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సతీమణి చిన్నమ్మతో కలిసి గంటలకు చెరకు గడలను గానుగలో వేసి సీజన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరకు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో నామ మాట్లాడారు. చక్కెర పరిశ్రమలు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పరిశ్రమల మనుగడ కష్టంగా మారిన పరిస్థితుల్లో రైతులు కర్మాగారానికి సహకరించాలని కోరారు. రైతులు, పరిశ్రమ పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే ఇరువర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మధుకాన్ కర్మాగారం 26 ఏళ్ల నిర్వహణలో కోజనరేషన్ విద్యుత్ ఉత్పత్తి విభాగంలో రెండేళ్లు, చక్కెర ఉత్పత్తి విభాగంలో మరో రెండేళ్లు మా త్రమే లాభాలు వచ్చాయని, మిగిలిన 22 ఏళ్లు నష్టాలను ఎదుర్కొంటూనే కర్మాగారాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు. రెండు తెలు గు రాష్ట్రాల్లో అనేక చక్కెర కర్మాగారాలు నష్టాలను భరించలేక మూతపడ్డాయని గుర్తు చేశారు. అయినప్పటికీ చెరకు రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో నే మధుకాన్‌ను కొనసాగిస్తున్నట్లు చె ప్పారు. తన తండ్రి స్వర్గీయ ముత్తయ్య రైతు అని, తాను కూడా రైతు కుటుంబ ం నుంచి వచ్చిన వ్యక్తినని పేర్కొన్నారు. రైతుల కష్టాలు తనకు తెలుసని, వారికి మేలు చేయాలనే సంకల్పంతోనే కర్మాగారాన్ని నిర్వహిస్తున్నానన్నారు. ఇందులో ఎలాంటి లాభాపేక్ష లేదని స్పష్టం చేశారు. ఈ సీజన్‌ను విజయవంతం చేసేందుకు రైతులు, కర్మాగార సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గానుగ ప్రారంభం అనంతరం నామ దంపతులు చెరకు రైతులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా నామ స్వయంగా రైతులకు అల్పాహారం వడ్డించి వారితో ఆత్మీయంగా మాట్లాడారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నామ కుటుంబ సభ్యులు, సంస్థ ఏవీపీ కోటయ్య, రాజకీయ పార్టీల నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, చెరకు రైతులు, కర్మాగార అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యాసంగికి సర్వంసిద్ధం

- ఈ ఏడాది ఎల్ నినో దెబ్బకు కేవలం 1.50 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు
- గత ఏడాది 2 లక్షల 38వేల ఎకరాలు
- వరికి పూర్తిగా స్వస్తి చెప్పాలంటున్న అధికారులు
- ప్రత్యామ్నాయాలే మేలు



ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:యాసంగి సాగు కు రైతులు సిద్ధ పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి కోతలు జరుగుతుండా మరోవైపు కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. యాసంగి సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ పంటల ప్రణాళికను సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా గత యాసంగి సీజన్లో అన్నిరకాల పంటలు కలిపి 2లక్షల 38 వేల ఎకరాల్లో సాకు చేయగా ఇందులో వరి 1 లక్ష 20వేల ఎకరాల్లో సాగైంది. సన్నాలకు ప్రభుత్వం బోనస్ ప్రోత్సహించడంతో పెద్ద ఎత్తున సన్నాల సాగు సాగింది.

ఈ ఏడాది 1.50 లక్షల ఎకరాలకే పరిమితం:

ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది యాసంగి సాగు కేవలం 1.50 లక్షల ఎకరాలకే పరిమితమైంది. ఈ సారి వాతావరణ పరిస్థితితుల ప్రభావంతో సాగు ముందుకు సాగే పరిస్థితి లేదు. ఈ యాసంగిలో వరి కేవలం 39300 ఎకరాల వరకు సాగు చేయాలని సూచిస్తున్నారు. వీలైనంత వరకు ఈ విస్తీర్ణాన్ని కూడా తగ్గిస్తే మంచిదని, వర్షాభావ పరిస్థితుల రిత్యా భారీ నీటి వనరుల ద్వారా సాగయ్యే వరి, చెరకు పంటలకు స్వస్తి పలికితే మంచిదని సూచిస్తున్నారు.

యాసంగి సాగు ఇలా: వరి 39,300 ఎకరాలు, మొక్కజొన్న 79,000, జొన్న 1122, మినుము 3000 పెసరు 3200 శనగ 3070 వేరుశనగ 2700 నువ్వులు 500 సన్‌ఫ్లవర్ 500 ఆయిల్ ఫామ్ 10,000 వెజిటెబుల్స్ 1600 ఎకరాలతో పాటు ఇతర పంటలు 6008 ఎకరాలు కలిపి 1,50,000 ఎకరాల్లో సాగు చేయనున్నారు.

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ దివాకర టిఎస్





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డా।। పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతోకలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎస్సి కాలనీకి చెందిన వెంకన్న తనకు వినికిడి సమస్య ఉందని సదరం సర్టిఫికెట్ జారీ చేసి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కైకొండాయి గూడెంకు చెందిన ముస్లిం ప్రతినిధులు 40 కుటుంబాలు నివసిస్తున్నామని అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎకరం భూమిని కబరస్తాన్ కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన ఎ. మునయ్య తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని దరఖాస్తు చేశారు. ముదిగొండ మండలం బాణాపురంకు చెందిన వేముల వెంకటేష్ తన కుమారులకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య, ఫీజు రీయంబర్స్‌మెంట్ వచ్చేలా చూడాలని దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణిని నిర్వహించినట్లు కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డా।। పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్రత్యేక ప్రజావాణిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్లలు, వారి తల్లిదండ్రులతో హాజరై కలెక్టర్‌కు దరఖాస్తులు అందజేశారు. మొత్తం 19 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారం కొరకు, స్పాన్సర్ల కొరకు జిల్లా సంక్షేమ అధికారిణికి, ఆధార్ పుట్టిన తేదీ సర్టిఫికెట్ల కొరకు ఈ జిల్లా మేనేజర్, అంగవైకల్య ధృవీకరణల కొరకు డిఆర్‌డిఏ పిడికి, ఫీజు రీయంబర్స్ మెంట్ కొరకు జిల్లా విద్యాశాఖాధికారిణి కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, హక్కులకు ప్రాధాన్యతని స్తున్నట్లు తెలిపారు. చిన్నారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఎ. ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి టి. విష్ణువందన, కార్మిక అధికారిణి వెంగమాంబ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ నిరోషా, స్రవంతి, సందీప్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి : కమిషనర్ అభిషేక్ అగస్త్య



ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్ : ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంతో పాటు వివిధ జోనల్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను, వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కారం చూపాలని సూచించారు. మొత్తం 16 ఫిర్యాదులు అందగా వాటిలో ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి ఏడు, రెవెన్యూ శాఖకు సంబంధించి ఏడు, శానిటేషన్‌కు సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి ఒక ఫిర్యాదు అందింది. ఖమ్మం నగరంలోని ఎనిమిదవ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి బిఆర్ఎస్ నాయకులు భూక్యా అశోక్ ఆధ్వర్యంలో కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతి పత్రం సమర్పించారు. వైఎస్ఆర్ కాలనీలో ఇంటి నెంబర్ల కేటాయింపు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, ఇంటి పన్ను తదితర అంశాలకు సంబంధించిన ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీర వెంకన్న, మన్నె భూపతి, వారా సూర్యం, కొమ్మినేని వంశీకృష్ణ పాల్గొన్నారు.



రామాలయ విరాళాల చోరీ కేసు విషయంలో ప్రశ్నించిన కాంగ్రెస్

అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేసే బాధ్యతతో సుప్రీంకోర్టుకే నివేదించే విధంగా స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్

తప్పుడు సమాచారం అందించారా?

సుప్రీంను తప్పుదోవ పట్టించారా?

న్యూఢిల్లీ: రామ మందిర విరాళాల దొంగతనం కేసు విషయంలో బిజెపిపై కాంగ్రెస్ మరోమారు విమర్శలు చేసింది. ఈ కేసు విషయంలో అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేసే బాధ్యతతో, ప్రత్యేకంగా, నేరుగా సుప్రీంకోర్టుకు నివేదించే విధంగా ఒక కొత్త, స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఈ విషయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం దేశానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రతిపక్ష పార్టీ పేర్కొంది. ప్రజల విశ్వాసాన్ని మోసం చేసిన వారిని జవాబుదారీగా చేయాలని ఉద్ఘాటించింది. ''చందా చోరీ ఆస్తా ధోఖా' సామెత చెప్పినట్లుగా, దొంగతనం ఎప్పుడూ దాగి ఉండదు; ఆలస్యంగానో, త్వరగానో అది బయటపడక తప్పదు' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ సోమవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. అయోధ్యలోని రామ మందిరంలో కానుకల దొంగతనం గురించి ప్రతి రోజూ వెలుగులోకి వస్తున్న కొత్త విషయాలు, బిజెపి, ఆర్ఎస్ఎస్, పిహెచ్‌పిలతో సంబంధం ఉన్న వ్యక్తులను కాపాడటానికి కేంద్ర, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను బట్టబయలు చేస్తున్నాయని రమేశ్ పేర్కొన్నారు. ఈ విషయం ఇకపై కేవలం దొంగతనానికి సంబంధించినది మాత్రమే కాదు, ఇప్పుడు తలెత్తుతున్న ప్రశ్న ఏమిటంటే: దర్యాప్తు పేరుతో ప్రజలను, సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించారా? ప్రజలను మోసం చేయడానికి ఒకటి, కోర్టును మభ్యపెట్టడానికి మరొకటి ఇలా రెండు ప్రత్యేక దర్యాప్తు బృందాలను (సిట్‌లను) ఏర్పాటు చేశారన్నది స్పష్టంగా తెలుస్తోంది అని రమేశ్ అన్నారు. జులై 20న, మొదటి బృందం ఎలాంటి దర్యాప్తు నిర్వహించడం లేదని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అయినప్పటికీ, ఆగస్టు 4న శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అదే బృందం నిర్వహించిన ప్రాథమిక దర్యాప్తు నివేదికను ఎందుకు ఉటంకించారని ఆయన ప్రశ్నించారు. ఇది ఏ ప్రాతిపదికన చేశారు, సభకు తప్పుడు సమాచారం అందించారా, లేక సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించారా అని రమేశ్ నిలదీశారు. ఒకవేళ దర్యాప్తు జరగకపోతే, ఏ మధ్యంతర నివేదిక ఆధారంగా జులై 6న చంపత్ రాయ్‌కు ట్రస్ట్ క్లీన్ చిట్ ఇచ్చింది అని ప్రశ్నించారు. 'ఐజీ కిరణ్ ఎస్. మొదటి బృందంలో సభ్యునిగా ఉన్నారు, అలాగే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి అధిపతిగా కూడా వ్యవహరించారు. మొదటి బృందం ఎటువంటి దర్యాప్తు చేపట్టకపోతే, అందులో ఆయన పాత్ర ఏమిటి? అంతేకాకుండా, ఆ బృందం లేదా అందులోని అధికారులు ట్రస్ట్‌కు ఏదైనా నివేదికను సమర్పించి ఉంటే, వారు ఏ అధికారంతో, ఎవరి ఆదేశాల మేరకు అలా చేశారు? మొదటి సిట్ (అందులో ఆయన సభ్యునిగా ఉన్నారు) ట్రస్ట్‌కు ఒక నివేదికను సమర్పించి, ఆ నివేదికను ఉపయోగించుకుని ట్రస్ట్ తన సొంత బాధ్యతాయుత వ్యక్తులకు 'క్లీన్ చిట్' ఇచ్చుకుంటే, ఇక రెండో నివేదిక అవసరం ఏమిటి? దీని అర్థం, ఈ నివేదికలోని ముగింపులు ముందే నిర్ణయించబడి ఉండవచ్చు' అని రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు.

ఒకే ఐపిఎస్ అధికారిని రెండు సిట్‌లలో ఎందుకు చేర్చారు?

ఆగస్టు 17 నాటి సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం, ఒక ఫోరెన్సిక్ ఆడిటర్‌తో కలిసి పనిచేస్తున్న సిట్, ట్రస్ట్ నిర్వహణకు సంబంధించిన నేరాలపై దర్యాప్తు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కోర్టుకు సమర్పించే స్థితిగతుల నివేదిక (స్టేటస్ రిపోర్ట్) సీల్డ్ కవరులో ఉండాలని కూడా ఆ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఆగస్టు 17న సిట్ ఒక నివేదికను ట్రస్ట్‌కు సమర్పించిందనే వార్తలు నిజమైతే, అది ఎవరి ఆదేశాల మేరకు జరిగిందని రమేశ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు ఈ విషయం తెలుసా, కోర్టు అనుమతి తీసుకున్నారా అని ఆయన అడిగారు. ఒకే సీనియర్ ఐపిఎస్ అధికారిని రెండు సిట్‌లలో ఎందుకు చేర్చారు? కోర్టుకు ఒక రహస్య నివేదిక, ట్రస్ట్‌కు మాత్రం అందుబాటులో ఉండేలా నివేదిక ఇవ్వడం— ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకు? అని అన్నారు. సెప్టెంబర్ 23న దాఖలు చేసిన ఛార్జ్ షీట్, లెక్కింపు కేంద్రంలోని కేవలం ఎనిమిది మంది ఉద్యోగులకే పరిమితం కావడం ఎలా జరిగిందని ఆయన నిలదీశారు. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ట్రస్ట్ నిర్వహణకు సంబంధించిన నేరాల గురించి లేదా దానికి బాధ్యులైన వ్యక్తుల పాత్రల గురించి ఎందుకు ప్రస్తావించలేదు? అని రమేశ్ అడిగారు. సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సీల్డ్ కవరులో సమర్పిస్తూనే, అదే అధికారుల బృందం నిర్వహించిన దర్యాప్తు నివేదికను ట్రస్ట్‌కు అందజేయడం అనేది, ఆ దర్యాప్తు నిష్పాక్షికత, స్వతంత్రతపై తీవ్రమైన సందేహాలను కలిగిస్తుందని రమేశ్ అన్నారు. ఇటువంటి విచారణను దేశం, సుప్రీంకోర్టు నమ్మగలవా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ ఒక స్పష్టమైన డిమాండ్‌ను వినిపిస్తోంది: సుప్రీంకోర్టు పర్యవేక్షణలో, నేరుగా సుప్రీంకోర్టుకే నివేదించేలా ఒక కొత్త, స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఈ దర్యాప్తు కేవలం లెక్కింపు కేంద్రానికే పరిమితం కాకూడదని, ట్రస్ట్ కార్యకలాపాలతో పాటు బాధ్యులైన ప్రతి ఒక్కరి పాత్రను కూడా ఇది పరిధిలోకి తీసుకోవాలని రమేశ్ పేర్కొన్నారు. 'శాసనసభలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన మొదటి సిట్ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్, దాని విధివిధానాలను బహిర్గతం చేయాలి. ఆ బృందం సమర్పించిన మధ్యంతర, తుది నివేదికలను కూడా ప్రజల ముందు ఉంచాలి. అంతే కాకుండా, ఈ నివేదికలను ఏ అధికారంతో ట్రస్ట్‌కు అప్పగించారో వెల్లడించాలి' అనే మూడు డిమాండ్లు తమకు ఉన్నాయన్నారు. అలాగే, ట్రస్ట్ పనితీరుతో సహా అన్ని అంశాలను దర్యాప్తు చేసేలా, పూర్తిగా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉంటూ నేరుగా ఆ కోర్టుకే నివేదించే ఒక కొత్త, స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్
ఉగ్రవాది హతం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య సోమవారం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఓ ఉగ్రవాది హతమవగా మరో ఉగ్రవాదిని భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఉగ్రవాదిని లతీఫ్ భట్‌గా పోలీసులు గుర్తించారు. కుల్గామ్‌లో గతవారం సిఆర్‌పిఎఫ్ పోస్టుపై జరిగిన దాడిలో ముగ్గురు సిబ్బంది గాయపడ్డారు. ఆ దాడికి బాధ్యులైన వారిని గుర్తించి, పట్టుకోవడానికి భద్రతా సంస్థలు భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన ఆర్మీ, సిఆర్‌పిఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసుల ప్రత్యేక బృందాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. వర్గాల సమాచారం ప్రకారం, కుల్గామ్ నివాసి అయిన భట్, ఓవర్‌గ్రౌండ్ వర్కర్ల నెట్‌వర్క్ సహాయంతో దక్షిణ కశ్మీర్‌లోని రహస్య స్థావరాల మధ్య తిరుగుతూ, పాకిస్తాన్ ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అనంతనాగ్‌లోని లాల్ చౌక్ ప్రాంతంలో జులై 22న జరిగిన పోలీస్ కానిస్టేబుల్ హత్య, కుల్గామ్‌లో జులై 31న జరిగిన వలస కార్మికుల హత్యతో సహా 2026లో జరిగిన వరుస ఉగ్రదాడుల్లో భట్‌పై ఇప్పటికే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు, కుల్గామ్ దాడి జరిగిన 24 గంటలలోపే, కిష్టావర్ జిల్లాలో బాబీ చంద్, యశ్‌పాల్ కుమార్ అనే ఇద్దరు ప్రత్యేక పోలీసు అధికారులను ఉగ్రవాదులు హతమార్చారు. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా సైన్యంలో చేరడానికి ఆ ఇద్దరు ఎస్‌పిఒలు వెళ్తుండగా ఘటన జరిగినట్లు సమాచారం.

'వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం'

మరోవైపు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నలిన్ ప్రభాత్, కశ్మీర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుజిత్ కుమార్ ఇతర సీనియర్ అధికారులతో కలిసి కుల్గాంను ఆదివారం సందర్శించారు. భద్రతా పరిస్థితిని సమీక్షించి, ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా, సిఆర్‌పిఎఫ్ జమ్ముకశ్మీర్ జోన్ ప్రత్యేక డైరెక్టర్ జనరల్ సందీప్ ఖిర్వార్ మాట్లాడుతూ, ఇటీవల సిఆర్‌పిఎఫ్ సైనికులపై జరిగిన ఉగ్రదాడికి సంబంధించి భద్రతా సంస్థలు కీలక ఆధారాలు సేకరించాయని, ఇందులో ప్రమేయం ఉన్నవారిని న్యాయస్థానం ముందు నిలబెడతామని చెప్పారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి సిఆర్‌పిఎఫ్ సిద్ధంగా ఉందని, సంభావ్య ముప్పులను ముందుగానే ఊహించి సమర్థవంతంగా స్పందించేందుకు ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటోందని చెప్పారు. అలాగే, నవంబర్ 11 దాడిలో గాయపడిన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై కూడా ఆయన మాట్లాడారు. సైనికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, శ్రీనగర్‌లోని 92 బేస్ హాస్పిటల్‌లో వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని ఖిర్వార్ తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరిని తదుపరి చికిత్స కోసం దిల్లీకి తరలించగా, వారి ఆరోగ్యం కూడా బాగానే ఉందని చెప్పారు.

తమిళనాడులో దుష్టపాలన


త్వరలోనే డిఎంకె అధికారంలోకి : స్టాలిన్



చెన్నై: తమిళనాడులో దుష్టపాలన కొనసాగుతోందని టిఎంకె అధినేత ఎం.కె. స్టాలిన్ విజయ్ నేతృత్వంలోని టివికె పాలనపై మండిపడ్డారు. తమిళనాడులో డిఎంకె త్వరలోనే తిరిగి అధికారంలోకి వస్తుందని, ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి పార్టీ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, డిఎంకె నాయకుడు కె.ఎన్. నెహ్రూ కుటుంబంలో జరిగిన ఒక వివాహ వేడుకలో మాట్లాడుతూ స్టాలిన్ తమిళనాడులోని రాజకీయ వాతావరణం గురించి క్లుప్తంగా చర్చించారు. ప్రస్తుతం తమకు ఎలాంటి అధికారిక ప్రభుత్వ పదవులు లేనప్పటికీ, తన మద్దతుదారులు తనను 'ముఖ్యమంత్రి' అని, నెహ్రూను 'మంత్రి' అని పిలుస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. వారి మద్దతును అభినందిస్తూనే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో తనను అలాంటి బిరుదుతో పిలవడం ఇబ్బందిగా ఉందని ఆయన అన్నారు. 'ప్రస్తుత టివికె పాలన (ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలో) దుర్విధానాన్ని అందిస్తోంది. అయినా ఇప్పటికీ ముఖ్యమంత్రి అని పిలవబడటం సిగ్గుచేటు, ఆవేదన కలిగించే విషయం. దయచేసి నన్ను ముఖ్యమంత్రి అని పిలవడం ఆపాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. డిఎంకె త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని మాజీ ముఖ్యమంత్రి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎం. కరుణానిధితో నెహ్రూ పంచుకున్న విడదీయరాని బంధాన్ని స్టాలిన్ గర్తు చేసుకున్నారు. వ్యక్తిగతంగా తనకు నెహ్రూ ఒక కీలకమైన అండగా నిలిచారని నొక్కి చెప్పారు. కరుణానిధి మరణానంతరం డిఎంకె ఎదుర్కొన్న సవాళ్లను గుర్తుచేసుకుంటూ, పార్టీ మనుగడ సాగిస్తుందా అని కొందరు సందేహించినప్పటికీ, నెహ్రూ వంటి అంకితభావం గల నాయకుల సహాయంతో ఆయన సంస్థను విజయవంతంగా నిలబెట్టి, రక్షించారని స్టాలిన్ పేర్కొన్నారు. నెహ్రూ సంస్థాగత నైపుణ్యాలను, ముఖ్యంగా ప్రధాన పార్టీ సమావేశాలను ప్రణాళిక చేసి, నిర్వహించడంలో ఆయన పాత్రను స్టాలిన్ ప్రశంసించారు. డిఎంకె చరిత్రలో సమావేశాలు అంటే నెహ్రూకే పర్యాయపదమని అన్నారు.

'బిల్కిస్ బానో' అత్యాచారం కేసు
ఇద్దరు దోషులకు బెయిల్


యావజ్జీవ కారాగార శిక్ష తాత్కాలికంగా నిలిపివేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో సామూహిక అత్యాచారం, కుటుంబ సభ్యుల హత్య కేసులో ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జీవిత ఖైదు శిక్షను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ వారికి బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం, బిపిన్ చంద్ర జోషి, ప్రదీప్ మోర్ధియా అనే వ్యక్తులు 17 ఏళ్లకు పైగా జైలు శిక్ష అనుభవించారని పేర్కొంది. అక్టోబర్ 28న వెలువడిన, తాజాగా అందుబాటులోకి వచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో 'ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత, అప్పీలుదారులు 17 ఏళ్లకు పైగా జైలులో ఉన్నారనే విషయాన్ని గమనించాలి. అంతేకాకుండా, వారిలో ఒకరికి తీవ్రమైన శారీరక వైకల్యం ఉంది. ఈ అప్పీలులో వాస్తవాలకు, చట్టానికి సంబంధించిన అంశాలపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది' అని పేర్కొన్నారు. పైన పేర్కొన్న అంశాలను, ఈ అప్పీలులోని ఇతర విషయాలను పరిగణనలోకి తీసుకుని, తాము వారి శిక్షను నిలిపివేస్తున్నామని, సంబంధిత విచారణ కోర్టు (ట్రయల్ కోర్టు) విధించే నిబంధనలు, షరతులకు లోబడి వారికి బెయిల్ మంజూరు చేస్తున్నాము అని ధర్మాసనం పేర్కొంది. ఈ ఇద్దరు వ్యక్తులు 17 ఏళ్లకు పైగా జైలులో ఉన్నారని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లుత్రా వాదించారు. వీరిలో ఒకరి పేరు అసలు ఎఫ్ఐఆర్‌లో లేదని, 2002 అల్లర్లు జరిగిన సుమారు మూడేళ్ల తర్వాత అతడిని ఈ కేసులో ఇరికించారని ఆయన తెలిపారు. అదనపు సొలిసిటర్ జనరల్ రాజా ఠాక్రే ఈ అభ్యర్థనను తీవ్రంగా వ్యతిరేకించారు. జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని, హైకోర్టు, విచారణ కోర్టులు ఇప్పటికే రికార్డుల్లో ఉన్న అన్ని కీలక ఆధారాలను పరిగణనలోకి తీసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. 2002 ఫిబ్రవరిలో గోద్రా రైలు దహనం ఘటన తర్వాత చెలరేగిన మతపరమైన అల్లర్ల నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో, 21 ఏళ్ల వయస్సు ఉండి, ఐదు నెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆ సమయంలో ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. వారిలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉంది. మోర్ధియా, జోషి అనే ఇద్దరు దోషులు, 2024లో సుప్రీంకోర్టు ద్వారా శిక్షా తగ్గింపు రద్దు చేయబడిన 11 మంది వ్యక్తులలో ఉన్నారు. ఈ కేసులో గోవింద్ నై, రమేష్ చందనా, మితేష్ భట్, బకాభాయి వోహానియా, కేసర్భాయి వోహానియా, జశ్వంత్ నై, రాధేశ్యామ్ షా, రాజుభాయి సోనీ, శైలేష్ భట్ కూడా దోషులుగా ఉన్నారు. జోషి, మోర్ధియా లను విచారణ కోర్టు, భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 143 (చట్టవిరుద్ధమైన సమావేశం), 147 (అల్లర్లు), 302 (హత్య), 376 (అత్యాచారం) కింద దోషులుగా నిర్ధారించి, వారికి జరిమానాతో కూడిన జీవిత ఖైదు విధించింది. 2024 జనవరి 8న, అత్యున్నత న్యాయస్థానం ఈ సంచలనాత్మక కేసులో గుజరాత్ ప్రభుత్వం 11 మంది దోషులకు కల్పించిన శిక్షా తగ్గింపును రద్దు చేసింది. అంతేకాకుండా, గుజరాత్ ప్రభుత్వం ఒక నిందితుడికి సహకరించడం ద్వారా తన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసిందని తీవ్రంగా విమర్శించింది. దోషుల శిక్షను తగ్గించినందుకు గుజరాత్ ప్రభుత్వాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు, శిక్షా తగ్గింపును మంజూరు చేసే అధికారాన్ని గుజరాత్ ప్రభుత్వం 'అక్రమంగా తన చేతుల్లోకి తీసుకుందని' పేర్కొంది. బిల్కిస్ బానో కేసును గుజరాత్ కోర్టు నుండి ముంబైలోని కోర్టుకు బదిలీ చేసినందున, శిక్షా తగ్గింపును మంజూరు చేసే అధికారం మహారాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

దేశాన్ని విభజించడానికి యత్నాలు

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్



న్యూఢిల్లీ: కులం, మతం పేరుతో ప్రజల్లో అంతర్గత కల్లోలాలను రెచ్చగొట్టి దేశాన్ని విభజించడానికి కొందరు దేశవ్యతిరేకులు ప్రయత్నిస్తున్నారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్కొన్నారు. ఇటువంటి ప్రయత్నాలను అడ్డుకోవడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం రాజస్థాన్ జోధ్‌పూర్ సమీపంలోని షికార్‌పురాలో ఉన్న శ్రీ రాజారామ్ ఆశ్రమంలో నాలుగు రోజుల పాటు జరిగిన ఆర్ఎస్ఎస్ మ్యూజికల్ బ్యాండ్ శిబిరం 'మారు నినాద్ 2026' ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేయస్సు కోసం భారతదేశం పురోగమించడం చాలా ముఖ్యమని, అయితే కొన్ని శక్తులు మాత్రం భారత్ బలపడకూడదని కోరుకుంటున్నాయని భాగవత్ అన్నారు. '[ప్రపంచంలోని అందరి ఆశలకు భారతదేశమే సమాధానం, కానీ ప్రస్తుత ప్రపంచ పరిస్థితి విచిత్రంగా ఉంది. కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం భారత్ బలపడకూడదని కోరుకుంటున్నారు. వారు భారత్ లేకుండా ఉండలేరు, అలాగని భారత్‌తో కలిసిమెలిసి ఉండనూ లేరు. ఈ రెండు విరుద్ధమైన పరిస్థితులు ఒకే సమయంలో జరుగుతున్నాయి' అని ఆయన పేర్కొన్నారు. 'భారతదేశం ముందుకు సాగుతున్న తరుణంలో, దానిని విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజల మధ్య గొడవలు సృష్టించడం, చిన్న వాటిని పెద్దవిగా చూపడం, వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం, సంఘర్షణలకు దారితీసేలా చేయడం వంటి పనులు జరుగుతున్నాయి' అని ఆయన అన్నారు. బ్రిటిషర్లు గతంలో ఏమి చేశారో, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని దుష్ట శక్తులు కలిసి అదే తరహా రాజకీయాలకు పాల్పడుతున్నాయి అని ఆర్ఎస్ఎస్ చీఫ్ విమర్శించారు. ప్రజలందరూ తమ ఉమ్మడి గుర్తింపును గుర్తుంచుకుని, ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితి చాలా సున్నితమైనదని పేర్కొన్న భాగవత్, ప్రజలందరూ కలిసి నిలబడాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన విదేశీ దాడులను ప్రస్తావిస్తూ, అప్పట్లో భారతీయులందరూ ఏకమై ఆ దాడులను ఎలా ఎదుర్కొన్నారో ఆయన గుర్తు చేశారు. 'విదేశీ దురాక్రమణదారుడు వచ్చినప్పుడల్లా, ప్రజలు ఏకమై అతడిని తరిమికొట్టారు. భారతీయులు చైతన్యంతో, అప్రమత్తంగా ఉన్నంత కాలం తమను ఓడించలేమని వారికి తెలుసు. అందుకే ప్రజలలో ఆ చైతన్యాన్ని పోగొట్టడానికి ప్రయత్నించారు' అని ఆయన అన్నారు.

సోషల్ మీడియా వ్యసనం లాంటిదే

వివిధ రకాల వ్యసనాల పట్ల కూడా ఆర్ఎస్ఎస్ అధిపతి హెచ్చరించారు. అవి కేవలం మత్తు పదార్థాలకే పరిమితం కావని ఆయన అన్నారు. 'ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లు కూడా ఒక వ్యసనం లాంటివేనన్నారు. యువత సోషల్ మీడియాకు బానిసలవుతున్నారన్నారు. సామాజిక మాధ్యమాల వాడకం విపరీతంగా పెరుగుతోందని, చివరికి అవి ఒక వ్యసనంలా మారాయన్నారు. వీటి వల్ల యువతలో ఉన్న నైపుణ్యాలు, సృజనాత్మకత, చైతన్యం లాంటివి మరుగున పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గత నెలలో తగ్గిన నిరుద్యోగం

పెరిగిన మహిళల భాగస్వామ్యం



న్యూఢిల్లీ: దేశంలో నిరుద్యోగం అక్టోబరునెలలో 4.9 శాతానికి తగ్గిందని సోమవారం విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాలు తెలియజేశాయి. మహిళాకార్మికశక్తి భాగస్వామ్యం, పని ప్రదేశాలలో వారి పాత్ర మెరుగుపడిందని ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో ఈ మెరుగుదల వచ్చినట్లు గణాంకా లు తెలియజేశాయి. దేశంలో సెప్టెంబరునెలలో నిరుద్యోగం ఐదుశాతంగా ఉండగా, అక్టోబరులో 4.9 శాతంగా నమోదైంది. 15 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసుగలవారిలో మొత్తంగా నిరుద్యోగం నిష్పత్తి 0.3 పర్సంటేజీ పాయింట్లు ఉండగా, ఏడాదిక్రితం 2025 అక్టోబరు నెలలో 5.2 శాతంగా నమోదైంది.కార్మికశక్తికి సంబంధించి గణాంకాలు,కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, మొత్తంగా పట్టణప్రాంత నిరుద్యోగం ఈ ఏడాది సె ప్టెంబరులో 6.9 శాతంగా ఉన్న నిరుద్యోగం అక్టోబరులో 6.7 శాతానికి తగ్గింది. గ్రామీణ నిరుద్యోగం మాత్రం మార్పు లేకుండా 4.2 శాతం దగ్గరే ఉంది. మహిళాశక్తి భాగస్వా మ్యం నిష్పత్తి సెప్టెంబరునెలలో 34.6 శాతంగా ఉండగా, అక్టోబరు నెలలో 35 శాతానికి పెరిగింది.ఏడాది క్రి తం ఈ నిష్పత్తి 34.2 శాతంగా మాత్రమే నమోదైంది. 2026 ఫిబ్రవరి నెల తర్వాత ఇదే అత్యధికం.అదేవిధంగా మహిళాకార్మికశక్తి భాగస్వామ్యం సెప్టెంబరునెలలో 38.9శాతంగా ఉండగా,అక్టోబరునెలనాటికి 39.5 శాతానికి పెరిగింది. పట్టణప్రాంతంలో మహిళా భాగస్వామ్యం మాత్రం మార్పు లేకుండా 25.9 శాతంగా ఉండిపోయింది. మొత్తంగా జనాభాలో పనిచేసేవారు, పనిచేయాలని కోరుకునేవారి నిష్పత్తి కూడా అక్టోబరునెలలో 55.7 శాతంగా నమోదైంది. అంతకు ముందు సెప్టెంబరులో ఈ నిష్పత్తి 55.5శాతంగా ఉండేది. కార్మిక జనాభా నిష్పత్తి కూడా అక్టోబరులో 53 శాతానికి పెరిగింది. సెప్టెంబరులో52.7 శాతంగా ఉండేది.



రైతులు, ఉపాధ్యాయులపై కేసులు ఉపసంహరణ

తమిళనాడు ముఖ్యమంత్రి

చెన్నై: 92వేల మంది రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన 600 కేసులను ఉపసంహరించుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది. మే 2021, ఏప్రిల్ 2026 లో శాంతియుతంగా ధర్నా చేపట్టారు. సెప్టెంబరు2లో ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ రూల్ 110 కింద అసెంబ్లీలో విడుదల చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని హోమ్, మద్య నిషేధ, అబ్కారీ శాఖకు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఈ సమావేశంలో ....గతంలో తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులు, ఉపాధ్యాయులపై ఉన్న కేసులు ఎత్తివేసున్నట్లు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు మే 2021, మే 2021, ఏప్రిల్ 2026లలో 600 కేసులు నమోదైనట్లు గుర్తించారు.

డిసెంబర్ తొలివారంలో యుపిలో..

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ఇండియా కూటమితో కలిసి కాంగ్రెస్ యుపి ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది : మల్లిఖార్జున ఖర్గే



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఆరంభంలో ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం మొదలైంది. పాలు పార్టీలు పొత్తులు, ప్రచారంపై దృష్టి సారిస్తున్నాయి. అందులో భాగంగా సోమవారం అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ సన్నద్ధతపై కాంగ్రెస్ అగ్రనేతలు యుపి రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపారు. డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఇండియా కూటమితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఖర్గే నివాసమైన 10, రాజాజీ మార్గ్‌లో జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ వాద్రా, కె.సి. వేణుగోపాల్, ఉత్తరప్రదేశ్ వ్యవహారాల ఎఐసిసి ఇన్‌ఛార్జ్ రాజేంద్ర పాల్ గౌతమ్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆరాధనా మిశ్రామోనా, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ మసూద్, రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు వ

ప్రధాని పదవిపై యషర్– లికుడ్ మధ్య ప్రతిష్ఠంభన



టెల్‌అవీవ్: ఇజ్రాయెల్‌లో కొత్త ఐక్య ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రయత్నాల్లోభాగంగా యషర్‌పార్టీ(గాడి ఐసెన్‌కోట్), లికుడ్ పార్టీ(బెంజిమన్ నెతన్యాహూ) ప్రతినిధుల మధ్య ఆదివారం పొద్దుపోయిన తర్వాత జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించలేదు.మధ్యవర్తుల సలహాల మేరకు యాదు సంప్రదాయవాదులతోనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే కొత్త వైఖరితో ముందుకు వచ్చిన ఐసెన్‌కోట్ ప్రతినిధులు లికుడ్‌పార్టీ ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారు.ప్రధానమంత్రి పదవి తమకే కావాలని ఇరు పార్టీలు పంతంతో ఉండగా,ఎదుటిపక్షానికి ఈ పదవిని ఇచ్చేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేకపోవడంతో ప్రతిష్ఠంభన ఏర్పడింది.ప్రభుత్వంపై ఆధిపత్యం తమకే ఉండాలని ఐసెన్‌కోట్ ఉద్ఘాటించగా,ఎలాంటి ముందస్తు షరతులు లేకుండా ఐక్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నెతన్యాహూ బహిరంగ విజ్ఞప్తి చేశారు. ఐతే ఇటామర్ బెన్ గవిర్ నాయకత్వానగల మితవాద ఓజ్మా యెహూదిత్‌పార్టీని రాబోయే బృహత్ కూటమి నుండి తొలగించేందుకు నెతన్యాహూ తరపు ప్రతినిధులు అంగీకరించినట్లు వార్తలు వెలువడ్డాయి.ఇదిలాఉండగా,ఇజ్రాయెల్ అధ్యక్షుడు హెర్జాగ్ సోమవారం ఒక సభలో మాట్లాడుతూ,రాజకీయ విభేదాలు పక్కనపెట్టి సృజనాత్మకత, ధైర్యం, సద్భావన,జాతీయ ప్రయోజనాలు ఆశించి రాజీపడాలని పిలుపు ఇచ్చారు.

ట్రంప్‌తో చర్చలు విఫలమైతే చైనావైపే: కార్నీ



ఫనామ్‌పెన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో వాణిజ్య చర్చలు విఫలమైతే తాము చైనావైపు మొగ్గుచూపుతామని కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ చెప్పారు.ప్రస్తుతం కాంబోడియా నగరం ఫనామ్ పెన్‌లో పర్యటిస్తున్న కార్నీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందుగా సోమవారం పాత్రికేయులతో మాట్లాడు తూ,ఉత్తర అమెరికాలో ఏకీకృత ఆటోపరిశ్రమ ప్రయోజనాలు కాపాడలేని పక్షంలో చైనా ఆటోమొబైల్స్‌వైపు మళ్ళుతామన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన ఆటో కార్మికులు తమదేశంలో ఉన్నారని, అమెరికాతో జరిగే ఏ వాణిజ్య చర్చలైనా కెనడా ఆటోపరిశ్రమకు ప్రయోజనకరంగా ఉండాలని, కెనడా ఆటోమొబైల్ పరిశ్రమ నిలదొక్కుకున్నప్పుడే తాము సంతృప్తి చెందుతామన్నారు.గడచిన జనవరిలో చైనా అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో వేలకొద్దీ ఎలక్ట్రిక్ వాహనాలను కెనడాలోకి అనుమతించే ఒప్పందం కార్నీ చేసుకున్నారు. ఎపెక్ సమావేశం సందర్భంగా ఆయనతో మరోసారి కార్నీ సమావేశం కానున్నారు.అమెరికాతో చర్చలే తనకున్న ప్రాధాన్యత అని చెప్పారు.

మరణశిక్ష భయంలేదు: స్వదేశం వెళతా



ఢాకా: మరణశిక్షకు భయపడేదిలేదని,ముందుగా ప్రకటించిన విధంగా డిసెంబరునాటికి మాతృభూమికి తాను వెళతానని ప్రవాసంలో ఉన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా (79)ప్రతిజ్ఞ చేశారు.కోర్టులు,మరణశిక్ష బెదిరింపులకు తాను భయపడేదిలేదని సోమవారం ఎఎఫ్‌పితో చెప్పారు.15 ఏళ్ళ ఆమె పరిపాలనపై విద్యార్థులు 2024లో తిరుగుబాటు చేయడంతో ఆమె భారతదేశంలో అజ్ఞాతంలో ఉన్నారు. ఆమె లేకపోయినాగానీ బంగ్లాదేశ్ కోర్టు ఆమెను విచారణ చేసి మరణశిక్ష విధించింది.దేశానికి తిరిగి రాగానే అమెను అరెస్టు చేస్తామని ఉరితీస్తామని బంగ్లాదేశ్ పాలకులు ఇటీవల కూడా హెచ్చరించారు.డిసెంబరులో తిరిగి దేశానికి వస్తానని ఆమె చేస్తున్న ప్రకటనలన్నీ వట్టి బూటకంగా అక్కడి ప్రభుత్వం కొట్టిపారేస్తున్న తరుణంలో స్వదేశానికి చేరుకోవడంపై తన వైఖరిని హసీనా పునరుద్ఘాటించారు.నేను తిరిగి వెళితే ఏం జరుగుతుందో నాకు తెలుసు,అన్నిటికీ సిద్ధంగా ఉన్నాను,నా ప్రజల బాధలు చూడలేను,ఈ చివరిదశలో నా మాతృభూమికి దూరంగా ఉండలేను అని ఆమె పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికాలో కాల్పులు: 17మంది మృతి



జోహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలో రెండు వేరువేరు ప్రాంతాలలో జరిగిన కాల్పుల ఘటనల్లో 17 మంది హతులయ్యారు.ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ ఘటనలు సంభవించాయి.క్వాజులు–నటల్ రాష్ట్రంలో ఒక మినీ బస్సుపై అత్యంత కిరాతకంగా జరిపిన కాల్పుల్లో ఎనిమిదిమంది మరణించారు.పశ్చిమ ప్రిటోరియా అట్టరిడ్ గెవెల్లీలోని జెఫ్స్‌విల్లే ఇన్‌ఫార్మల్ సెటిల్‌మెంట్‌లో జరిగిన కాల్పుల్లో తొమ్మిదిమందిమరణించారు.ఇక్కడ మరణించినవారిలో ఆరుగురు మగవారు,ముగ్గురు స్త్రీలు ఉన్నారు.ఐతే స్థానికులు మొదట పిడుదుపాటువల్ల వారు మరణించి ఉంటారని పొరపాటుపడ్డారు.ఈ ప్రాంతంలో కాల్పుల ఘటనలు కొత్తకాదు,గడచిన జనవరిలో కూడా గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు.సెప్టెంబరులో జరిగిన వేరు వేరు కాల్పుల ఘటనల్లో కూడా 28 మంది మరణించారు.ఆదివారం జరిగిన కాల్పుల ఘటనలపై పోలీసులు ముమ్మర దర్యాప్తు,గాలింపు చర్యలు ప్రారంభించారు.ఈ దేశంలో నేరాలు,హింసాత్మక ఘటనలు సర్వసాధారణంగా మారాయి.

ఇరాన్ దాడుల ప్రతిఘటనకు సిద్ధం:ములిన్

పశ్చిమాసియాకు చేరిన అమెరికా 'థియోడర్ రూజ్‌వెల్ట్'



వాషింగ్టన్: అమెరికా భూభాగాలపై దాడులు చేస్తామని ఇరాన్ పదే పదే హెచ్చరికలు చేస్తోందని,తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్ఎస్)సెక్రటరీ మార్క్‌వేస్ ములిన్ ప్రకటించారు. అదేవిధంగా అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తనిఖీలకు ఇరాన్ అంగీకరించకపోవడం కూడా అమెరికాను కలవరపరుస్తోంది.ఈ తరుణంలో అమెరికాకు చెందిన మూడవ విమానవాహకనౌక ''థియోడర్ రూజ్‌వెల్ట్'' పశ్చిమాసియాకు చేరుకుంది. జార్జ్ హెచ్.డబ్ల్యు.బుష్,జార్జి వాషింగ్టన్ విమాన వాహకనౌకలు ఇప్పటికే అక్కడ ఉన్నాయి. దీంతో అసాధారణంగా మొత్తం 20,000 మంది నావికులు,వందల ఎయిర్‌క్రాఫ్ట్‌లు పశ్చిమాసియా జలాల్లో తిష్ఠవేసినట్లయింది. ఇటీవలికాలంలో ఇరాన్ పదే పదే అమెరికాకు యుద్ధ హెచ్చరికలు చేస్తోందని ములెస్ అన్నారు. తాము ఎలాంటి దాడులనైనా ప్రతిఘటించేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని ఫాక్స్‌న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రతిరోజూ నిఘా నివేదికలలో దేశాధ్యక్షుడికి ఇరాన్ నుండి బెదిరింపులు,హెచ్చరికల ప్రకటనలు వస్తూనే ఉన్నాయన్నారు. ట్రం ప్, ఆయనకు టుంబ సభ్యులు ఇరాన్ లక్ష్యాలలో ప్రధమస్థానంలో ఉన్నారని చెప్పారు.ఈ దశలో పశ్చిమాసియాలో అమెరికా సైనిక కదలికలు బలపడ్డాయి. ట్రంప్‌ను లక్ష్య ంగా చేసుకుని పేలుడు పదార్థాలతో కూడిన డ్రోన్ దాడులకు ఇరాన్ కుట్ర చేసిందని వచ్చిన హెచ్చరికల గురించి తమకు ముందుగానే తెలుసునని అన్నారు.యూరాపోల్‌లోని లక్ష్యాలను దెబ్బతీస్తామని ఇరాన్ ప్రకటన చేసిన తర్వాత నుండి మరింత అప్రమత్తత పాటిస్తున్నట్లు చెప్పారు.

మళ్ళీ తప్పులు చేయకం
డిఇరాన్ హెచ్చరిక

మళ్ళీ తప్పుడు చేయవద్దని అమెరికా విదేశాంగమంత్రి పెట్ హెగ్సెత్‌కు ఇరాన్ తీవ్ర హెచ్చరిక చేసింది.''గతంలో కలిసిపోయిన చరిత్రను పునరావృతం చేయకండి,తీవ్రంగా నష్టపోతారు''అని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి ఎక్స్ వేదికగా హెచ్చరిక చేశారు.కత్తులు పట్టుకున్న వాళ్ళతో చట్టాల గురించి మాట్లాడ కూడదని,అందుకు తగ్గట్టుగా సమాధానం చెప్పాలని హెగ్సెత్ చేసిన వ్యాఖ్యలపై అరాఘ్చి తీవ్రంగా స్పందించారు.''మళ్ళీ చరిత్రక తప్పులు చేయకండి,రోమన్ సేనాపతి మాటల్ని మీరు ఉచ్ఛరించకండి, ఆయన సైనిక దండయాత్ర ఘోర పరాజయంతో ముగిసిపోయింది,యుద్ధభూమి నుండి ఆ సేనాపతి పారిపోతే ప్రత్యర్థుల చేతుల్లో అంతమయ్యాడని హెచ్చరించారు. గతాన్ని మరచిపోయినవారు చరిత్రను పునరావృతం చేస్తారన్నారు.

19న ముగ్గురు ప్రపంచ అగ్రనేతల భేటీ

బీజింగ్: చైనా షెన్‌జెన్‌లో ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు(ఎపెక్) సందర్భంగా రాబోయే గురువారం(నవంబరు 19)అమెరికా,రష్యా,చైనా దేశాల అగ్రనేతలు డోనాల్ ట్రంప్,వ్లాదిమీర్ పుతిన్,జీ జిన్‌పింగ్‌ల శిఖరాగ్ర సమావేశానికి అద్భుతమైన ప్రాధాన్యత ఉందని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావోనింగ్ చెప్పారు.పత్రికాగోష్ఠిలో ఆమె మాట్లాడుతూ,అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితి,అస్థిర పరిస్థితులు నెలకున్న తరుణంలో ఈ సమావేశానికి అత్యంత చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.ట్రంప్ మంగళవారం రాత్రికే షెన్‌జెన్‌కు చేరుకుంటారు.ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత చైనా అధ్యక్షుడితో సమావేశంకావడం ఇది నాలుగోసారి.ఐతే ఈసారి ఈ సమావేశంలో పుతిన్ కూడా ఉన్నారు.దక్షిణ చైనా గాంగ్‌డాంగ్ రాష్ట్రంలోని షెన్‌జెన్‌లో 18,19 తేదీల్లో 33వ ఎపెక్స్ సదస్సు సందర్భంగా ఈ నాయకులు మొదటిసారి ముఖాముఖీ సమావేశం జరుపుతారు.2001(షాంఘై),2014(బీజింగ్)లలో ఆతిథ్యం ఇచ్చిన తర్వాత 26 ఏళ్ళ వ్యవధిలో మూడోసారి ఎపెక్ సదస్సుకు చైనా ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధమైంది.

అల్ మందాబ్ జలసంధి ప్రాంతం హౌతీల స్వాధీనం

ఖాళీచేసి వెళ్ళిన యెమెన్ ప్రభుత్వ దళాలు



దుబాయ్: పశ్చిమాసియాలోని ఎర్రసముద్రం,అల్–మందాబ్ జలసంధి ప్రాంతాన్ని హౌతీలు స్వాధీనం చేసుకున్నాయి.అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వ దళాలు ఈ ప్రాంతాన్ని వదిలివెళ్ళాయి.దీంతో సోమవారం ఈ ప్రాంతం హౌతీల అధీనంలోకి వచ్చిందని రాయిటర్స్ వార్తాసంస్థ తెలియజేసింది. యెమెన్ తాత్కాలిక రాజధాని ఏడెన్‌ను కాపాడుకోవడంపైనే తాము ప్రధానంగా దృష్టి కేంద్రీకరించామని,తమకు ఏడెన్ రక్షణే కీలకమైన విషయమని,అందువల్ల ఎర్ర సముద్రం,అల్–మందాబ్ ప్రాంతంలో ఉన్న దళాలను ఏడెన్ నగరంవైపు తరలిస్తున్నామని యెమెన్ ప్రభుత్వం ప్రకటించింది.అల్–మందాబ్ జలసంధి తమ స్వాధీనంలోకి వచ్చిందని హౌతీలు చేసిన ప్రకటనపై సౌదీ అరేబియా పెదవి విప్పి ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఎర్ర సముద్రం దక్షిణ కొనలో ఉన్న కీలకమైన రవాణామార్గం నుండి తమ దళాలను ఏడెన్‌వైపు మళ్ళిస్తున్నట్లు యెమెన్ ప్రకటించడంతో హౌతీలు పైచేయి సాధించినట్లయింది.గడచిన సెప్టెంబరునెలలో హౌతీలు ఆకస్మిక దాడులు చేసి అల్–మందాబ్ జలసంధిని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు.కానీ ఆ తర్వాత సౌదీ సైనిక కూటమి సహాయంతో సంరక్షించినట్లు అక్టోబరులో యెమెన్ దళాలు ప్రకటించాయి.హౌతీలు ఈ జలసంధిని తొలుత స్వాధీనం చేసుకున్న తర్వాత చమురు రవాణాపై తీవ్ర ప్రభావం పడింది.ఈ జలసంధి తమ అధీనంలోకి రావడంవల్ల అంతర్జాతీయ నౌకా యానానికి ఎలాంటి ప్రమాదం లేదని, తాము పూర్తిగా సౌదీ అరేబియా చమురు రవాణా నౌకలపై మాత్రమే దృష్టి కేంద్రీకరించామని,వాటిని అడ్డుకుంటామని మొదట్లోనే హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు.అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధంవల్ల హోర్మూజ్ జలసంధి మూసుకుపోవడంతో సౌదీ అరేబియా తన చమురు రవాణాకోసం పూర్తిగా అల్–మందాబ్ జలసంధిపైనే ఆధారపడింది.సౌదీ అరేబియా సంకీర్ణ దళాలు,హౌతీల మధ్య దాడులవల్ల యెమెన్‌లో 3.30 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులైనట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.2014లో హౌతీలు యెమెన్ రాజధాని సనాలో ప్రభుత్వాన్ని కూలదోయడంతో అంతర్యుద్ధం మొదలైంది.ప్రభుత్వ పునరుద్ధరణకు అరబ్ దేశాలు జోక్యం చేసుకున్నాయి. 2015లో ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. తర్వాత అనధికార కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. ఇరాన్‌పై యుద్ధంతో గడచిన జులై నెల నుండి ఈ ఒప్పందానికి తూట్లు పడటం మొదలైంది.

ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు

మనీలాకు చేరుకున్న ప్రధాని మోదీ

మనీలా: ఆసియాన్(ఆగ్నేయాసియా దేశాలసంఘం)49వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం సాయంత్రం ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాకు చేరుకున్నారు.మన భవిష్యత్తును మనమే కలిపి ముందుకు నడిపిద్దాం అనే ఇతివృత్తంతో జరుగుతున్న సమావేశాలు మంగళవారంనాటితో ముగుస్తాయి. 23వ ఆసియాన్–ఇండియా సమ్మిట్,21వ తూర్పు ఆసియా సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్.మార్కోస్ జూనియర్ ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు.చివరిరోజు సమావేశాలలో మోదీతో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్,ఆ దేశ విదేశాంగమంత్రి మార్కో రుబియో పాల్గొంటారు.సోమవారం సాయంత్రం మనీలా విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఫిలిప్పీన్స్ సమాచార,కమ్యూనికేషన్స్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి రోబెర్ట్ జోసెఫ్ జే మోంటెస్ డి క్లారో స్వాగతం పలికారు.హోటల్‌కు చేరుకున్న తర్వాత మోదీకి భారత సంతతి ప్రజలు సంప్రదాయబద్ధంగా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.''కొద్దిసేపటి క్రితమే మనీలాలో అడుగుపెట్టాను'' అని ఎక్స్ వేదికగా మోదీ పోస్టింగ్ పెట్టారు.భారతీయులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఫిలిప్పీన్స్,భారత్‌లకు చెందిన పిల్లలు పూర్ణకుంభాలతో, శ్లోకాలు పఠిస్తూ మోదీకి స్వాగతం పలికారు.బాలివుడ్,భాంగ్రా నృత్యాలు చేశారు. రామాయణాన్ని కూడా ప్రదర్శించారు.ఆ తర్వాత ఆయన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన గాలా డిన్నర్‌కు హాజరయ్యారు.భారత్ తలపెట్టిన మహాసాగర్ దార్శనికతతో ఆసియాన్ దేశాల సంబంధాలు ముడిపడి ఉన్నాయి. 2025 మార్చినెలలో మారిషస్ పర్యటన సందర్భంగా మోదీ ''మహాసాగర్ దార్శనికత''పేరుతో నూతన అంతర్జాతీయ సముద్ర విధానాన్ని ప్రకటించారు.సమగ్ర భద్రత,పురోగతి,వృద్ధి ఇందులో ప్రధానాంశాలుగా ఉంటాయి.

ఫిలిప్పీన్స్‌కు బయలుదేరేముందుగా మోదీ ఒక ప్రకటన చేస్తూ,తోటి నాయకులతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.ఆసియన్ దేశాలతో భారత్‌కు వందల సంవత్సరాల అనుబంధం ఉందని పేర్కొన్నారు.వాణిజ్యసంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రాంతీయ,ప్రపంచిక సమస్యల పై చర్చలు జరపడానికి తూర్పు ఆసియా సదస్స ఒక కీలకమైన వేదిక అని మోదీ పేర్కొన్నారు.

దక్షిణ చైనా సముద్రంలో
ప్రవర్తనా నియమావళికి చర్యలు

చైనాతరపున ప్రధానమంత్రి లీ క్వియాంగ్ ఆసియాన్ సదస్సులో పాల్గొంటున్నారు. ఇటీవలికాలంలో దక్షిణ చైనా సముద్రంలో ఆసియాన్ సభ్యదేశాలమధ్య ఘర్షణలు పెరిగాయి.అందువల్ల నిత్యం రద్దీగా ఉండే ఈ వివాదాస్పద జలమార్గంలో దురాక్రమణలు లేకుండా సంయమనం పాటించేవిధంగా చర్చలకు వీలు కల్పించే వాతావరణం సాధించేందుకు నాయకులు సహకరిస్తారు.అందుకు వారు కట్టుబడి ఉంటారు. చైనా, తైవాన్, బ్రూనై, వియత్నాం,మలేసియా, ఫిలిప్పీన్స్‌దేశాలు ఈ వివాదాల్లో ఉన్నాయి. దక్షిణ చైనా సముద్రంలో ఒక ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేసేందు విషయంపై సత్వరం ఒక నిర్ణయానికి వస్తే అంతవేగంగా ఈ ప్రాంతంలో శాంతి,సుస్థితర ఏర్పడతాయని చైనా ప్రధానమంత్రి లీ క్వియాంగ్ పేర్కొన్నట్లు జిన్హువా వార్తాసంస్థ పేర్కొంది.ఈ ఏడాదిలో ఈ విషయంలో ఇప్పటివరకూ జరిగిన చర్చల పురోగతిని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ జూనియర్ ప్రశంసించారు.

మహిళా భద్రత విభాగం డిజిపి సౌమ్య మిశ్రా బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్: తెలంగాణలో మహిళలు, బాలికల భద్రత, రక్షణ, సాధికారతే లక్ష్యంగా ప నిచేస్తున్న మహిళా భద్రతా విభాగానికి నూతన డిజిపిగా సీనియర్ ఐపిఎస్ అధికారి డాక్టర్ సౌమ్య మిశ్రా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. లక్డీకాపూల్‌లోని మహిళా భద్రతా విభాగం కార్యాలయంలో చారు సిన్హా నుంచి ఆమె బాధ్యతలు అందుకున్నారు. 1994 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన సౌమ్య మిశ్రా నేతృత్వంలో మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తరించనున్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, బాధితులకు రక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై విభాగం ప్రత్యేకంగా దృష్టి సారించనుంది.మహిళలు, పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు వివిధ శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం, లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడం, మహిళల హక్కుల పరిరక్షణకు ప్రజలను భాగస్వాములను చేయడం వంటి కార్యక్రమాలను కొనసాగించనున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న భద్రతా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు సేవలను చేరువ చేయడంపై మహిళా భద్రతా విభాగం దృష్టి సారించనుంది.

కౌశిక్ రెడ్డి వాయిస్ శాంపిల్స్ సేకరణకు గ్రీన్‌సిగ్నల్

ప్రజాపక్షం/హైదరాబాద్: పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వాయిస్ శాంపిల్స్ సేకరించేందుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు కింది కోర్టు ఇచ్చిన అనుమతిని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియలో భాగంగా ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీంతో సీఐడీ అధికారులు ఎమ్మెల్యే వాయిస్ శాంపిల్స్ సేకరించేందుకు అవకాశం లభించింది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో జరిగిన సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా పోలీసులతో కౌశిక్‌రెడ్డికి వివాదం తలెత్తింది. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు అధికారులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో వీణవంక, హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్లలో రెండు కేసులు నమోదయ్యాయి. అనంతరం వీటి దర్యాప్తును సీఐడీకి అప్పగించారు. ఘటనకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డుల్లోని గొంతును కౌశిక్‌రెడ్డి స్వరంతో పోల్చేందుకు శాంపిల్స్ అవసరమని భావించిన సీఐడీ, మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించింది. వాయిస్ శాంపిల్స్ సేకరణకు అనుమతిస్తూ జూన్ 25న కింది కోర్టు ఉత్తర్వులు జారీ చేయగా, వాటిని రద్దు చేయాలని ఎమ్మెల్యే హైకోర్టును ఆశ్రయించారు. పోలీసుల దర్యాప్తులో జోక్యం చేసుకునేందుకు నిరాకరిస్తూ హైకోర్టు పిటిషన్లను కొట్టివేసింది.

అనుమతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఇసి అధికారాలను వినియోగించారా అని ఈ పిటిషన్‌లో కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రశ్నించింది. దేశవ్యాప్త ప్రక్రియకు అధికారం ఇస్తూ ఇసి తీసుకున్న నిర్ణయం రికార్డుగా లేకపోవడం, ఆన్‌లైన్ ఫారం – 6లో చేసిన మార్పులు, ఇసిఐనెట్, ఈరోనెట్ ఓటర్ల జాబితా డేటాబేస్‌ల పనితీరుపై కూడా రాహుల్, ఇతరులు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ డేటాబేస్‌లు కేంద్రీకృతమైనవిగా, అపారదర్శకంగా ఉన్నాయని పిటిషనర్లు అభివర్ణించారు. దేశవ్యాప్త ఎస్ఐఆర్ వెనుక ఉన్న నిర్ణయ ప్రక్రియపై ఇసి, సిఇసి, అధికారులనుద్దేశించి పిటిషన్‌లో 48 ప్రశ్నలను చేర్చారు. ఇసి పోర్టల్‌లో చేసిన నవీకరణలు, మార్పుల వివరాలను, వాటిని అమలు చేసిన బాధ్యులైన వ్యక్తులు ఎవరో బహిర్గతం చేయాలన్నారు. ఫారం 6 ఆన్‌లైన్ వెర్షన్‌లో ఈ ప్రకటనను పొందుపరిచినట్లు ఇసి అంగీకరించిన విషయాన్ని పిటిషన్ ప్రస్తావిస్తూ, ఈ మార్పులకు అధికారం ఇచ్చిన వ్యక్తులను ఎన్నికల సంఘం తన సమాధానంలో గుర్తించలేదని పేర్కొంది. 'ప్రస్తుత దరఖాస్తును అనుమతించి, ఇందులో పొందుపరిచిన ప్రశ్నలను ప్రతివాదులకు అందజేయడానికి పిటిషనర్లకు అనుమతి మంజూరు చేయాలి. అందులో పేర్కొన్న గుర్తింపు గల వ్యక్తులు అఫిడవిట్ ద్వారా వాటికి సమాధానాలు ఇవ్వాలని ఆదేశించాలి; ఆ సమాధానాలలో ప్రస్తావించిన రికార్డుల కాపీలను వాటికి జతచేయాలి; ఏదైనా ప్రత్యేక హక్కుకు సంబంధించిన వాదనను, దాని కారణాలతో సహా, రికార్డుల వారీగా ప్రత్యేకంగా పేర్కొనాలి, తద్వారా ఈ గౌరవనీయ న్యాయస్థానం దానిని విచారించగలదు' అని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఇసిపై నిందలు దురదృష్టకరం : భాను ప్రకాశ్

ఇడి తరపున డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యటూరు దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఎన్నికల సంఘంపై నిందలు వేసే ప్రయత్నం దురదృష్టకరం అని పేర్కొన్నారు. ఈ అఫిడవిట్‌ను దాఖలు చేయడానికి ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతోనే ఆమోదం లభించిందని ఇసి తెలిపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023లోని సెక్షన్ 18కు అనుగుణంగా తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయాల మేరకు జూన్ 24, 2025, అక్టోబర్ 27, 2025, మే 14, 2026 తేదీల సర్ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని అది పేర్కొంది. దీనికి ముందు, అక్టోబర్ 15న, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, పెద్ద ఎత్తున ఓటర్ల తొలగింపులు, సర్ అవకతవకలపై రాహుల్ గాంధీ, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లపై స్పందించాలని ఎన్నికల కమిషన్, చీఫ్ జ్ఞానేష్ కుమార్‌ను ఆదేశించింది. తమకు తెలియకుండా లేదా తమ సిఫార్సు లేకుండా ఓటర్ల జాబితాల సర్‌పై నిర్ణయాలు, ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని పేర్కొంటూ, గత 10 నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కనీసం 14 సార్లు రికార్డులో అభ్యంతరం వ్యక్తం చేశారని సెప్టెంబర్ 25న 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నివేదించిన తర్వాత ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈనెల 17న సుప్రీంకోర్టు పిటిషన్లపై విచారణ జరపనుంది.

కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఒయు జర్నలిజం విభాగం మాజీ అధిపతి పద్మజషా, సియాసత్ మాజీ ఎడిటర్ ఆమేర్ అలీఖాన్, సీనియర్ జర్నలిస్టులు కె.రామచంద్ర మూర్తి, మల్లెపల్లి లక్ష్మ య్య, ఎన్.వేణుగోపాల్, కె.సజయ్య, టియూడబ్ల్యూజె అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రామ్‌నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి 'జర్నలిజం, పాపులిస్ట్, రెస్పాన్సిబుల్' అనే అంశంపై మాట్లాడుతూ మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలవాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవాధారిత, నైతిక విలువలతో కూడిన వార్తా సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతంలో పత్రికల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జర్నలిజం ప్రమాణాలను కాపాడటంతోపాటు మీడియా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు మీడియా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ సోషల్ మీడియా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రధాన మీడియా సంస్థలు మరింత కచ్చితత్వ

బౌలర్లతోనే వన్డే సిరీస్ గెలిచాం..గంభీర్

న్యూజిలాండ్ పర్యటనలో బౌలర్ల అసాధారణ ప్రదర్శనతోనే ఐదు వన్డేల సిరీస్‌ను గెలుచుకున్నామని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టాడు. 'బౌలర్లే సిరీస్‌ను గెలిపిస్తారు. మా కుర్రాళ్లను చూస్తుంటే గర్వంగా ఉంది.'అని గంభీర్ ట్వీట్ చేశాడు. న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌ను టీమిండియా 3–1తో గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో భారత్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. 210 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని అద్భుతమైన బౌలింగ్‌తో కాపాడుకుంది. ఇక ఇది బౌలర్ల సిరీస్ అని, బ్యాటర్ల కోసం కాదని ఇప్పటికే టీమిండియా తాత్కలిక వన్డే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. నాలుగు మ్యాచుల్లో విరాట్ కోహ్లీ మినహా మరే బ్యాటర్ హాఫ్ సెంచరీ చేయలేదు. నాలుగో వన్డేలో 89 పరుగులకే భారత్ ఆలౌటై



ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత బ్యాటింగ్ వైఫల్యంపై గౌతమ్ గంభీర్ ఆందోళన కూడా వ్యక్తం చేశాడు. ప్రపంచకప్ ముందు భారత బ్యాటర్లు ఇలా విఫలమవ్వడం ఆందోళన కలిగించే విషయమేనన్నాడు. అంతర్జాతీయ క్రికెట్ ఆడలేని బంతులంటూ ఏమీ ఉండవని భారత బ్యాటర్లకు చురకలంటించాడు. సిరీస్ అనంతరం బౌలర్లను కొనియాడాడు. సుదీర్ఘ న్యూజిలాండ్ పర్యటనలో ఐదు టి–20ల సిరీస్‌తో పాటు వన్డే సిరీస్ గెలుచుకున్న భారత్.. రెండు టెస్ట్‌ల సిరీస్‌పై కన్నేసింది. గురువారం నుంచి వెల్లింగ్టన్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం టీమిండియా సన్నాహకాలు ప్రారంభించింది. వరల్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలవాలంటే ఈ టెస్ట్ సిరీస్ గెలవడం భారత్‌కు అత్యంత కీలకం. ఈ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ ఓడినా.. భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ అవకాశాలు సన్నగిల్లుతాయి. అందుకే ఈ సిరీస్‌కు టీమిండియా అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే టెస్ట్ క్యాంప్‌తో సన్నాహకాలు ప్రారంభించింది. జస్ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్ ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నారు. న్యూజిలాండ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ అనంతరం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఈ 7 మ్యాచులో ఒక్కటి కూడా ఓడకుండా 6 మ్యాచ్‌లు గెలిస్తేనే భారత్‌కు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కుతుంది.

యువతరంగం

యువతను వేధిస్తున్న ఆర్థిక, సామాజిక సంక్షోభాలు



యువతను వేధిస్తున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగం. భారతదేశంలో 2024 ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం, నిరుద్యోగుల్లో యువత వాటా దాదాపు 83 శాతంగా ఉంది. ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ తగిన ఉద్యోగాలు లభించకపోవడం, పోటీ పరీక్షల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి రావడం, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య పరిమితం కావడం యువతలో నిరాశను పెంచుతున్నాయి. ఉద్యోగం లభించినా తగిన వేతనం, పదోన్నతులు, ఉద్యోగ భద్రత ఉండటం లేదు. ఫలితంగా చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు విద్య కూడా క్రమంగా వ్యాపార వస్తువుగా మారుతోంది. ప్రైవేటీకరణ కారణంగా ఉన్నత విద్య ఖర్చులు పెరుగుతున్నాయి. విద్య కోసం కుటుంబాలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చదువు పూర్తయ్యాక ఉద్యోగం లభిస్తుందన్న హామీ లేకపోవడంతో యువతపై ఆర్థిక ఒత్తిడి మరింత పెరుగుతోంది. డిగ్రీలు, సర్టిఫికెట్లు పెరుగుతున్నా వాటికి తగిన ఉపాధి అవకాశాలు పెరగకపోవడాన్ని 'క్రెడెన్షియల్ ఇన్ఫ్లేషన్' అంటారు. అంటే విద్యార్హతల విలువ పెరగడానికి బదులుగా, ఉద్యోగం పొందడానికి మరింత ఎక్కువ అర్హతలు అవసరమవుతున్నాయి. అసంఘటిత, తాత్కాలిక ఉపాధి పెరగడం అనేవి ఉద్యోగ రంగంలో మరో కీలక పరిణామాలు. శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు పనులు, గిగ్ ఎకానమీ, డెలివరీ సేవలు, యాప్ ఆధారిత ఉపాధి విస్తరిస్తున్నాయి. ఈ పనుల్లో ఆదాయం స్థిరంగా ఉండదు. వైద్య బీమా, పింఛను, కనీస వేతనం, సెలవులు వంటి సౌకర్యాలు చాలామందికి అందుబాటులో లేవు. కార్మిక సంఘాల ద్వారా తమ హక్కుల కోసం పోరాడే అవకాశాలు కూడా పరిమితంగా ఉంటున్నాయి. ఉద్యోగి హోదా లేని గిగ్ కార్మికులు సామాజిక భద్రతకు సంబంధించి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మహిళా యువత పరిస్థితి మరింత సంక్లిష్టమైనది. కుటుంబ సంరక్షణ, ఇంటి పనుల బాధ్యతల్లో ఎక్కువ భాగం వారిపైనే పడుతోంది. అదే సమయంలో తక్కువ వేతనాలు, అస్థిరమైన ఉద్యోగాలు, సామాజిక వివక్షను కూడా ఎదుర్కోవాల్సి వస్తోంది. కృత్రిమ మేధస్సు (ఎఐ), ఆటోమేషన్ (యాంత్రికీకరణ) విస్తరణ మరో కొత్త ఆందోళనగా మారింది. ముఖ్యంగా ప్రారంభ స్థాయి కార్యాలయ ఉద్యోగాలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఉద్యోగ అనుభవం సంపాదించడానికి తొలి అవకాశం కూడా యువతకు కష్టమవుతోంది. వీటికి తోడు ఇళ్ల అద్దెలు, భూముల ధరలు, వైద్య ఖర్చులు విపరీతంగా పెరగడం యువతను అప్పుల ఊబిలోకి నెడుతోంది. సంపద, ఆస్తులు ఇప్పటికే ఉన్నవారికి వాటి విలువ పెరగడం ప్రయోజనకరంగా మారుతుంటే, కొత్తగా జీవితాన్ని ప్రారంభించే యువతకు సొంత ఇల్లు కొనడం మరింత కష్టమవుతోంది. దీనినే ఆస్తుల ఆధారిత అసమానతగా చూడవచ్చు. పర్యావరణ సంక్షోభం కూడా తరాల మధ్య అన్యాయానికి దారితీస్తోంది. గత తరాల పారిశ్రామికీకరణ, వనరుల విచ్చలవిడిగా వినియోగం వల్ల ఏర్పడిన వాతావరణ మార్పుల ప్రభావాన్ని నేటి యువత, భవిష్యత్ తరాలు భరించాల్సి వస్తోంది. ఉష్ణోగ్రతల పెరుగుదల, వరదలు, కరువులు, వ్యవసాయ సంక్షోభం ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నాయి. అభివృద్ధి పేరు తో పర్యావరణానికి జరిగిన నష్టానికి మూల్యం చెల్లించాల్సి వస్తున్నది మాత్రం ప్రధానంగా యువతే.

డిగ్రీలు ఉన్నా... ఉద్యోగాలు కరువు



భారత్‌లో ఉన్నత విద్య పూర్తిచేసిన యువతకు తగిన ఉద్యోగాలు దొరకపోవడం తీవ్ర సామాజిక, రాజకీయ సమస్యగా మారుతోందని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ప్రత్యేక కథనం వెల్లడించింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ నగరాన్ని కేంద్రంగా చేసుకుని ఈ కథనం భారత యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిశీలించింది. కళాశాల డిగ్రీలు సంపాదించిన లక్షలాది మంది యువకులు ప్రైవేటు రంగంలో ఆశించిన ఉద్యోగాలు దొరకక ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. 26 ఏళ్ల అక్షయ్ తోమర్ అనే యువకుడు రాజకీయ శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి 15 పరీక్షలు రాసినా ఆశించిన ఫలితం సాధించలేకపోయాడు. ప్రభుత్వ ఉద్యోగాల్లో పోటీ ఎంత తీవ్రంగా ఉందంటే, కొన్ని పరీక్షల్లో ఎంపిక శాతం ఒకటి కంటే తక్కువగా ఉంటోంది. కథనం ప్రకారం 25 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న పట్టభద్రుల్లో నిరుద్యోగం 20 శాతానికి చేరగా, 25 ఏళ్లలోపు పట్టభద్రుల్లో అది 40 శాతంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగం కోసం యువత ఇంతగా ఎదురుచూడటానికి ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనం, వైద్య సదుపాయాలు, సామాజిక గౌరవం ప్రధాన కారణాలు. అయితే ఈ పరిస్థితి యువతలో నిరాశను, పాలక వ్యవస్థపై అసంతృప్తిని పెంచుతోంది. పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాల్లో జాప్యం వంటి ఆరోపణలు ఈ ఆందోళనలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామం భారతదేశ విద్యావ్యవస్థ, ఉద్యోగ మార్కెట్ మధ్య ఉన్న అంతరాన్ని మరోసారి బయటపెట్టింది. డిగ్రీలు ఇవ్వడమే విద్యావ్యవస్థ లక్ష్యంగా ఉండకూడదు. ఉద్యోగ నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, కొత్త ఉపాధి అవకాశాల సృష్టి కూడా అంతే కీలకం. యువతలో పెరుగుతున్న ఈ అసంతృప్తి రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలపై కూడా ప్రభావం చూపవచ్చు.

సూరీడు విధ్వంసం..

ముంబై ఘన విజయం!

టీమిండియా మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టి–20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2026 వరుసగా రెండో మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. హైదరాబాద్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 21 బంతుల్లో 60 పరుగులతో రాణించిన సూరీడు.. సోమవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో 82 పరుగులతో రాణించాడు. 9 ఫోర్లు, 7 సిక్స్‌లతో గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సూరీడు విధ్వంసంతో 198 పరుగుల లక్ష్యాన్ని ముంబై 26 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 5 వికెట్ల తేడాతో సునాయస విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ 19.2 ఓవర్లలో 197 పరుగులకు ఆలౌటైంది. అశుతోష్ శర్మ(22 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 42), విశాల్ జైస్వాల్(21 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్(3/30), అథర్వ అంకోలేకర్(3/28) మూడేసి వికెట్లు తీసారు. అనంతరం ముంబై ఈజీగా లక్ష్యాన్ని ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్‌తో పాటు సర్ఫరాజ్ ఖాన్(17 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40 నాటౌట్) రాణించాడు. రవి బిష్ణోయ్ 2 వికెట్లు తీయగా.. విశాల్ జైస్వాల్, హర్షల్ పటేల్, అర్జున్ తలో వికెట్ తీశారు. ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన సూర్యకుమార్ యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. వరుసగా రెండు మ్యాచుల్లో సూర్య హాఫ్ సెంచరీ సాధించడంతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇస్తాడా? అనే చర్చ మొదలైంది. కానీ ప్రస్తుత భారత టి–20 జట్టులో అతనికి చోటు లేదు. జట్టులో ఉన్న ఆటగాళ్లంతా నిలకడగా రాణిస్తున్నారు. ముఖ్యంగా మిడిలార్డర్‌లో ప్రతీ ఒక్కరు సత్తా చాటుతున్నారు.

మమ్మల్ని తిట్టే ముందు

పాక్ సంబరాలను చూడండి

భారత అండర్–19 కెప్టెన్ లక్ష్య




తమ సంబరాలను విమర్శించే ముందు పాకిస్థాన్ ఆటగాళ్ల సెలెబ్రేషన్స్ చూడాలని భారత అండర్ 19 కెప్టెన్ లక్ష్య రాయ్చం దాని అన్నాడు. దీపావళి రోజు పాక్ ఆటగాళ్లు అత్యుత్సాహం ప్రదర్శించారని, తాము వాటికి బదులిచ్చామని తెలిపాడు. ఓమన్ వేదికగా జరిగిన అండర్ 19 ఆసియా కప్ 2026 టోర్నీలో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో భారత్ ఒక్క వికెట్ తేడాతో గెలుపొందింది. ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు గట్టిగా అరుస్తూ సంబరాలు చేసుకున్నారు. పాకిస్థాన్ ఆటగాళ్లను రెచ్చగొట్టేలా వారి ముందు నిలబడి గట్టిగా అరిచారు. అయితే ఈ సెలెబ్రేషన్స్‌పై విమర్శలు వ్యక్తమయ్యాయి. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారని భారత కుర్రాళ్లను పలువురు మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. అయితే ఈ సెలెబ్రేషన్స్‌ను లక్ష్య రాయ్చం దాని వెనుకేసుకొచ్చాడు. తమను విమర్శించేవారు పాకిస్థాన్ ఆటగాళ్ల సెలెబ్రేషన్స్‌ను చూసి మాట్లాడాలని కోరాడు. 'మమ్మల్ని తప్పుబట్టేవారు దీపావళి రోజు పాకిస్థాన్ ఆటగాళ్లు చేసుకున్న సంబరాలను చూడాలి. వారే మొదలు పెట్టారు. మేం అలానే బదులిచ్చాం. మా సెలెబ్రేషన్స్‌లో ఎలాంటి తప్పు లేదు. ఇది కేవలం మా భావోద్వేగం మాత్రమే. ఫైనల్లో గెలిచేందుకు మేము చాలా హార్డ్ వర్క్ చేశాం. దాంతో మా భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయాం.'అని టైమ్స్ నౌతో లక్ష్య చెప్పుకొచ్చాడు.

కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే

ఆందోళనలు ఉధృతం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనరసింహ హెచ్చరిక




ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ : జిల్లాలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులతో అల్లాడుతున్న రైతాంగాన్ని, ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ హెచ్చరించారు. సోమవారం సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరువు బాధిత ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలనరసింహ మాట్లాడుతూ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో అమ్రాబాద్, పదర, అచ్చంపేట మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ముఖ్యంగా అటవీ ప్రాంత ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందని దుస్థితి ఏర్పడిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా 15 రోజులకు ఒకసారి మాత్రమే నీరు సరఫరా చేస్తున్నారన్నారు. జిల్లాలోని 20 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, కరువుతో పంటలు నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, రేషన్ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న ఆరు కిలోల ఉచిత బియ్యాన్ని పది కిలోలకు పెంచడంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని బాలనరసింహ డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేస్తే కరువు పరిస్థితులను అధిగమించవచ్చన్నారు. అమ్రాబాద్, పదర మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఎఒ చంద్రశేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్, జి.కె.కేశవులుగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.నరసింహ, ఆర్.ఇందిర, ఈర్ల చంద్రమౌళి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూర్యశంకర్‌గౌడ్, బి.శ్రీనివాసులు, జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్, కృష్ణాజీ, బండి లక్ష్మీ పతి, తుమ్మల శివుడు, వి.రవీందర్, ఎండి ఖాజా మొయినుద్దీన్, టి.మల్లయ్య, టి.కిరణ్, ఎండి ఉత్పుద్దీన్, పి.గోపాల్, జి.కురుమయ్య, పి.పరుశురాం, బండి వెంకటమ్మ, మర్యాద వెంకటయ్య, పి.స్వామి, గోపిచారి, కొత్త రామస్వామి, రాధాకృష్ణ, ఎండి యూసుఫ్, మాడుగుల నరసింహ, పర్వతాలు, చిన్నకొత్తపల్లి నరసింహ, ఎండి కాజా, ఈర్ల భూపేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల

సంక్షేమ బోర్డు రక్షణకు పోరాటం

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు



ప్రజాపక్షం/యాదాద్రిభువనగిరి : పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, సంక్షేమ బోర్డు పరిరక్షణకు పోరాటం తీవ్రతరం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై యాదాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు హాజరై దేవేందర్ రెడ్డి మాట్లాడారు. కోట్ల రూపాయల సంక్షేమ బోర్డు నిధులు ఐటిసి సెంటర్ల నిర్మాణం కోసం, రక్త పరీక్షల కోసం, సివిస్‌ని హెల్త్ సెంటర్ కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. సహజ, ప్రమాద మరణాలు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. డెత్ క్లెయిమ్‌లు కార్మికశాఖ తీసుకోకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కోట్లాది రూపాయలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి ధారదత్తం చేసి సంక్షేమ బోర్డును దివాలా తీయించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఆధార్ అప్డేట్, పేర్లు సరి చేయడం, రెన్యువల్ అప్డేట్ చేసే అధికారం ఎఎల్‌ఒకు లేకుండా కార్మికులను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని, నెలల తరబడి క్లెయిమ్‌లు పెండింగ్‌లో పెడుతూ డబ్బులు మంజూరు చేయడం లేదన్నారు. మీ సేవల వద్ద దళారి వ్యవస్థ పెరిగి నిజమైన కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. సివిస్‌ని ద్వారా నిర్వహించే హెల్త్‌టెస్ట్‌లు రద్దు చేసి, సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలనీ, 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పెన్షన్ రూ.ఐదువేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాకు మద్దతు తెలిపి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న ఎఎల్ఒ, డిసిఎల్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్లు నిర్మించాలని, భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి ఎండి ఇమ్రాన్ ఉపాధ్యక్షులు గనబోయిన వెంకటేష్, కోశాధికారి సామల శోభన్ బాబు, నాయకులు చెక్క వెంకటేష్, చిగుళ్ల లింగం, దుబ్బాక సంజీవ, చేరాల లింగయ్య, చేడే సుందర్, ఎర్ర సిమోన్, కొండమడుగు బాలయ్య, జిల్లా వెంకటయ్య, కనగళ్ల శ్రీను, నరేష్, శంకర్, నర్సింహా, యాదయ్య, పోచయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే లక్ష్యం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

హుజూర్‌నగర్‌లో ప్రజానాట్యమండలి స్వర్ణోత్సవ సంబురాలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ప్రజా సమస్యలపై కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకవచ్చేందుకు ప్రజానాట్యమండలి చేసిన కృషి చిరస్మరణీయమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ప్రజానాట్యమండలి స్వర్ణోత్సవ సంబురాలు సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పీడత ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘంగా ప్రజానాట్యమండలి ఏర్పాటైందని గుర్తు చేశారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను కళారూపాల ద్వారా ఎండగడుతూ కాళ్లకు గజ్జెలు కట్టి విప్లవ గీతాలు ఆలపించి ప్రజల్లో చైతన్యం తీసుకవచ్చిన ఘనత ప్రజానాట్యమండలి కళాకారులదని కొనియాడారు. ప్రజల హక్కులు, ప్రజాస్వామిక విలువల పరిరక్షణకు కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందన్నారు. పోరాటయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, వారి ఆశయసాధనకు కళాకారులు కృషి చేయాలన్నారు. 1974లో ప్రారంభమైన ప్రజానాట్యమండలి ప్రస్థానంలో భాగంగా స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తూ నాటి పోరాట యోధులచరిత్రను పుస్తకరూపంలో తీసుకరావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు కె.శ్రీనివాస్, బిసి సంఘాల రాష్ట్ర కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు, కౌలు రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి సూర్యనారాయణ, నాయకులు గుండా రమేష్, కంబాల శ్రీనివాస్, జడ శ్రీనివాస్, కెవిస్ఎన్ ప్రసాద్, కెవిఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ అంజయ్య, కౌన్సిలర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

'సర్' రద్దుకు 'చలో ఢిల్లీ'

ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్



ప్రజాపక్షం/జనగామ : ఎస్ఐఆర్‌ను రద్దు చేసి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్ డిమాండ్ చేశారు. ఇందు కోసం డిసెంబర్ 7న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం జనగామలోని సిపిఐ కార్యాలయంలో ఎఐవైఎఫ్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి శ్రీమాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను తొలగించడాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు అత్యంత కీలకమైందన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో యువత అనేక సమస్యల్ని ఎదుర్కొంటుందని, ఉపాధి, విద్య వంటి ప్రధాన అంశాలను కేంద్రం విస్మరించిందన్నారు. మతపరమైన రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రై యివేట్ పరం చేస్తూ, ఉద్యోగ నియామకాల్లో జాప్యం చేస్తున్నారని, పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటించింది తప్పా, నోటిఫికేషన్లు వేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, నిరుద్యోగుల సమస్యలు అసలే పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మల్లేష్, సుధాకర్, యూనస్, తిరుపతి, కిరన్, తరున్ తదితరులు పాల్గొన్నారు.

సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర

మోదీ విధానాలపై పోరాటం

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు



ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్ : సంపన్నులు, కార్పొరేట్ల కోసమే ప్రధాని మోదీ పాలన సాగిస్తున్నారని, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు ఆరోపించారు. దేశాన్ని తిరోగమనం వైపు నడిపిస్తున్న మోదీ విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం జిల్లాకేంద్రలోని స్థానిక గిరిప్రసాద్ భవన్ లో రావి శివరామకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరై హేమంతరావు మాట్లాడుతూ ఇప్పటికే రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు సవరత్నాలు లాంటి కంపెనీలను కార్పొరేట్లకు కట్టబెట్టిన మోదీ ఇప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థను విధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 50 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని సైతం పెట్టుబడిదారులకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందని, మోదీ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 1,2,3 తేదీలలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర

ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు పెద్దగట్టు జాతర

ప్రజాపక్షం/చివ్వెంల : తెలంగాణలో ప్రసిద్ధి చెందిన సూర్యాపేట జిల్లా పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరను 2027 ఫిబ్రవరి 21 నుంచి 25వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆయన కమిటి ప్రతినిధులు వెల్లడించారు. సోమవారం దురాజుపల్లిలో ఉన్న శ్రీలింగమంతుల స్వామి దేవాలయ కమిటి హాల్‌లో ఆలయ ఈఓ సందీప్ రెడ్డి, గాలి నగేష్, దేవాలయ చైర్మన్ పోలెబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జాతర నిర్వహణ తేదీలను ఖరారు చేశారు. కౌన్సిలర్ భూక్య జ్యోతి లింగనాయక్, మాజీ చైర్మన్లు, దేవాలయ ధర్మకర్తలు, ఆలయ పరిధిలోని వివిధ గ్రామాల పూజారుల సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

జాతర కార్యక్రమాల వివరాలు...

ఫిబ్రవరి 21న సూర్యాపేట మండలం కేసారం నుంచి దేవరపెట్టెను పెద్దగట్టుపైకి తీసుకురావడంతో పాటు గంపల ప్రదక్షిణ నిర్వహిస్తారు. 22న బోనాల సమర్పణ, 23న చంద్రపట్నం వేయడం, 24న నెలవారం నిర్వహించి దేవరపెట్టెను తిరిగి కేసారం తరలిస్తారు. 25న జాతర ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే ఫిబ్రవరి 6న చీకటాయపాలెం నుంచి దేవరపెట్టెను తరలించనుండగా 7వ తేదీ రాత్రి 11 గంటలకు దిష్టి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతరను సంప్రదాయబద్ధంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై సమావేశంలో చర్చించినట్లు వివరించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి వైద్యులు మన్ననలు పొందాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో హాస్పటల్ నిర్వాహకులు ఖమ్మంపాటి కృష్ణ గౌడ్, కొండపల్లి కార్తీక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసిద్ధి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యం అనేది సేవాభావంతో కూడుకున్నదని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. నూతనంగా ప్రారంభించిన ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎమ్మెల్యీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వరం పరిష్కారం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం జరుగు ప్రజావాణికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 152 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌డిఓ ప్రేమ్‌రాజ్, జడ్‌పి సిఈఓ శిరీష, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డిడబ్ల్యుఓ నరసింహారావు, డిఐఈఓ సులోచన రాణి, డిపివైఎన్‌ఓ వెంకట రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రోగ్రెసివ్ అలయన్స్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్టను దిగజార్చే కుట్ర :



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నెపం నెడుతూ ఎదురుదాడి రాజకీయాలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కర్ణాటక సహ ప్రభారి కాసం వెంకటేశ్వర్లు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరిస్తున్న విధానంపై నిప్పులు చెరిగారు. రాబోయే కాలంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని, కరువు పరిస్థితులు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడతారని ఏడాది ముందే శాస్తవేత్తలు, అంతర్జాతీయ సంస్థలు హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని బీజేపీ నేతలు ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి గారూ.. మీ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ మీ కాళ్ల మాత్రం తంగేళ్లు దాటడం లేదు. కేసీఆర్ మీద ఉన్న కోపంతో తెలంగాణ రైతాంగాన్ని శిక్షించడం తగదని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీను, మండల అధ్యక్షులు గుంటివల్లి సత్యం, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి




ప్రజాపక్షం/చింతలపాలెం : విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యర్రగొల్ల ఉపేంద్ర భర్త లేట్ రాజు ఇంట్లో ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. మృతురాలి పెద్ద కుమారుడు సాయి హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. దొండపాడులో శుభకార్యం ఉండటంతో ఈనెల 14న అత్తారింటికి వెళ్లాడు. ఆదివారం సాయంత్రం తిరిగి వస్తుండగా తమ్ముడు పవన్ ఫోన్ చేసి తల్లి ఇంటి తలుపులు తీయడం లేదని, పిలిచినా స్పందించడం లేదని తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి చూడగా ఉపేంద్ర చాపపై విగతజీవిగా పడి ఉంది. ఆమె చేతికి ఎక్స్‌టెన్షన్ బాక్స్‌కు సంబంధించిన కాలిపోయిన విద్యుత్ వైరు తగిలి ఉండటాన్ని గుర్తించారు. స్విచ్ వేయడానికి లేదా ఆపడానికి ప్రయత్నించే క్రమంలో విద్యుత్ వైరు తగిలి షాక్‌కు గురై ఉంటుందని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఈ ఘటనపై ఎలాంటి అనుమానాలు లేవని, ఇతరుల ప్రమేయం లేదని మృతురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చింతలపాలెం ఎస్ఐ పరమేష్ ఫిర్యాదు స్వీకరించారు.

చేయూత పింఛన్ల మంజూరులో చేతివాటం!

రూ.5వేల నుండి రూ.10వేల వరకు వసూళ్ళు

డిఆర్‌డిఏ అర్హుల జాబితా విడుదల చేసినా! : బయట పెట్టని మున్సిపల్ అధికారులు..



ప్రజాపక్షం/సూర్యాపేట : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సూర్యాపేట మున్సిపాలిటి అవినీతి కంపుకు నిలయంగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న అధికారుల మొదలు కిందిస్థాయి ఉద్యోగులు, అవుటోర్సింగ్ ఉద్యోగుల వరకు చేతులు తడుపుతేనే పనిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. గత మూడు నెలల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమ ఆస్తుల విషయంలో ఏసిబికి చిక్కి కటకటాల పాలు అయిన విషయం తెలిసిందే. అయినా ఏ ఒక్కరూ కూడా అవినీతిలో తగ్గేదే లేదనే విధంగా పోటీపడుతున్నారు. తాజాగా చేయూత పింఛన్ల మంజూరిలో చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పింఛన్ మంజూరి కావాలంటే రూ.5 నుండి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. సూర్యాపేట మున్సిపాలిటిలో దాదాపు 2600 మంది చేయూత పింఛన్ల కోసం వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, చేనేత కార్మికులు దరఖాస్తు చేసుకున్నారు. వీటి పరిశీలనకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేకంగా 12 మంది అధికారులను డివిఓలుగా ఎంపిక చేసి 48 మంది వార్డు ఆఫీసర్ల సహకారంతో అర్హులైన వారి ఎంపిక ప్రక్రియను చేపట్టగా 2,102 మందిని అర్హులుగా గుర్తించారు.

డిఆర్‌డిఏ శాఖ నాలుగు రోజుల క్రితం అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత మున్సిపల్ అధికారులకు విడుదల చేస్తూ వారికి అందించడం జరుగుతుంది. ఈ జాబితాను అధికారులు బయటకు వెళ్ళడించకుండా తొక్కిపడుతూ వస్తున్నారు. కనీసం సంబంధిత వార్డు కౌన్సిలర్లకు కూడా జాబితాను ఇవ్వని పరిస్థితి. ఏ మున్సిపాలిటిలో లేనివిధంగా ఈ జాబితాను బయటకు పొక్కకుండా గోప్యత పాటించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జాబితాలో తమ పేరు వచ్చిందా లేదా అనే దానిని తెలుసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతుండడంతో ఇదే అదునుగా పింఛన్ల జారీ విభాగంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. జాబితాలో వారి పేరు వచ్చినా చెప్పకుండా మీకు పింఛన్ వచ్చేలా చూస్తాము మాకేమి ఇస్తారంటూ బేరసారాలు ఆడుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఒక్కొక్కరి నుండి రూ.5వేల నుండి రూ.10వేలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కార్యాలయంలోని ఉద్యోగులే బహిరంగంగా చెబుతున్న పరిస్థితి. దీనిపై విచారణ జరి పి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చేయూత పింఛన్లలో చేతివాటం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు : మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

చేయూత పింఛన్లలో చేతివాటం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఉద్యోగులను హెచ్చరించారు. సోమవారం ఏకంగా మున్సిపల్ ఉద్యోగుల వాట్సప్ గ్రూప్‌లో ఇదే విషయాన్ని పోస్టు చేయడం గమనార్హం. ఈ పోస్టుతో అక్రమ వసూళ్ళకు పాల్పడ్డ ఉద్యోగుల్లో ఒక్కసారిగా టెన్షన్ మొదలైంది. సూర్యాపేట మున్సిపాలిటిలో ఎంత మందికి చేయూత పింఛన్లు మంజూరైన వివరాలను అధికారికంగా పత్రిక ముఖంగా ప్రకటించడం జరిగింది.

అర్హుల జాబితా మాకు అందలేదు
మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి

చేయూత పింఛన్ల అర్హుల జాబితా తమకు డిఆర్‌డిఏ శాఖ నుండి అందలేదని చెప్పారు. పింఛన్లలో ఉద్యోగుల చేతివాటంపై వస్తున్న ఆరోపణలపై ప్రజాపక్షం వివరణ కోరగా పై విధంగా స్పందించారు. 18వ తేదీన వార్డుల వారీగా సమావేశం ఏర్పాటు చేసి ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇదే విషయం ఉన్నతాధికారులు నుండి కూడా తమకు తెలియజేయడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రకటన, మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి ఇచ్చిన వివరణకు ఏ మాత్రం పొంతన లేకపోవడంపై మున్సిపాలిటిలో ఏం జరుగుతుందో ఇట్టే అర్థం అవుతుంది.



లక్ష్య స్కూల్ అనుమతులు రద్దు చేయాల్సిందే

ఎఐవైఎఫ్ ప్రజావాణిలో ఫిర్యాదు


ప్రజాపక్షం/డిండి: నిబంధనలను అతిక్రమించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న లక్ష్య స్కూల్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎనమల్ల నవీన్ అధికారులను కోరారు. సోమవారం మండల స్థాయి ప్రజావాణిలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు కాంపల్లి ప్రవీణ్, ఉపాధ్యక్షులు నూనె భూపాల్‌లతో కలిసి మండల అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించకుండ ఉన్నతాధికారులు పాఠశాల యాజమాన్యం ప్రలోభాలకు లోనై అనుమతులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. పాఠశాలకు ఒక పక్క మిల్లులు, మరొకపక్క పాఠశాలకు అతి చేరువలో పెట్రోల్ బంక్, మరో పక్క సిమెంట్ బ్రిక్స్ తయారీ దుమ్ముతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. జరగరాని ప్రమాదం జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ఎవరు భరోసా అని ప్రశ్నించారు. మండల విద్యాధికారి ఏ ఒక్క రోజు కూడా పాఠశాల పరిస్థితులను పర్యవేక్షించకపోవడం దారుణమన్నారు.

సమన్వయంతో కార్తీకోత్సవాలను విజయవంతం చేద్దాం

కలెక్టర్ అనురాగ్ జయంతి, ఇఒ భవానీ శంకర్



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్యక్షేత్రంలో ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న 'కార్తీకోత్సవం2026' కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం దేవస్థాన ప్రధాన కార్యాలయంలో దేవస్థాన ఇఒ జె. భవానీ శంకర్‌తో కలిసి ఉత్సవ ఏర్పాట్లపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్తీక మాస పవిత్రత, ఆధ్యాత్మిక వైభవంతో పాటు యాదగిరిగుట్ట క్షేత్ర మహత్యాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా వేడుకలు ఉండాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవాన్ని ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి లోకకల్యాణం సిద్ధించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా సామాన్య భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, వీఐపీల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.భక్తులు, ప్రముఖుల రాకపోకలకు పటిష్ట భద్రతతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలి. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలి. ఆలయ పరిసరాలు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది నిరంతర పారిశుద్ధ్యం చేపట్టాలి.ట్రాన్స్కో అధికారులు నిరంతర విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు తగినంత త్రాగునీరు అందించాలి. అగ్నిమాపక శాఖ ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలి. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా కోతుల బెడదను నియంత్రించేందుకు అటవీ శాఖ తగిన చర్యలు తీసుకోవాలి. సమాచార, పౌర సంబంధాల శాఖ ఉత్సవ విశిష్టతపై విస్తృత ప్రచారం కల్పించాలి. సాంస్కృతిక వారసత్వంపై ఆసక్తి పెంపొందించేలా విద్యార్థులు ఈ కార్యక్రమాలను వీక్షించేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఏసీపీలు శ్రీనివాసనాయుడు, ప్రభాకర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి, దేవస్థాన ప్రధానార్చకులు తాండూరు వెంకటాచార్యులు, డిప్యూటీ ఈవో భాస్కర శర్మ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



చామల రంగనాయకమ్మకు సిపిఐ నేతల నివాళులు

దశదిన కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ(శాలిగౌరారం): భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి నాయనమ్మ చామల రంగనాయకమ్మ దశదిన కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన దశదిన కార్యక్రమానికి హాజరైన సిపిఐ నాయకులు రంగనాయకమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్, నార్కట్‌పల్లి మండల కార్యదర్శి పెండాల శంకర్ ఉన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18వేల కనీస వేతనం

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ డిమాండ్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఆశా వర్కర్లకు కనీసం రూ.18వేల వేతనం అమలు చేయాలని, వారి న్యాయమైన హక్కులను వెంటనే కల్పించాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సుమారు 200 మంది ఆశా వర్కర్లతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికి వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, కార్మిక హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆశా వర్కర్లకు గౌరవప్రదమైన వేతనం, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి కవిత డిమాండ్ చేశారు. కేవలం హామీలతో కాలయాపన చేయకుండా ఆచరణలో అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే ఆశా వర్కర్లందరిని ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఆశా వర్కర్ల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. అరుణ కుమారి, ఉపాధ్యక్షులు హుస్సేని, ప్రధాన కార్యదర్శి పి. రాధ, కార్యదర్శి సుజాత, విజయ, గోవర్ధన, సబిత, ఉమా, సరస్వతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రావొద్దు



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్‌తో కలిసి ఆయన పట్టణంలోని పలు రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడి రైతుల నుంచి ధాన్యాన్ని క్వింటాలుకు రూ.3 వేల 500 తగ్గకుండా కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు, తూకాలలో మోసాలు లేదా చెల్లింపులలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం మిల్లుల వద్దకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో బత్తుల లక్ష్మారెడ్డి నేరుగా మాట్లాడి ప్రస్తుతం మార్కెట్లో ధాన్యానికి లభిస్తున్న ధరలు, కొనుగోలు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలు రైస్ మిల్లులలో కొనుగోలు బిల్లులను, రిజిస్టర్లను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్నదాతలు పండించిన ప్రతి గింజకు తగిన మద్దతు ధర లభించేలా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. రైతుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇబ్బందులకు గురిచేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన బైక్ ఒకరు మృతి

ప్రజాపక్షం/అనంతగిరి: బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు పంటకాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి ఖానాపురం గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి గ్రామానికి చెందిన చెవుల హనుమంతరావు (45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో తన బంధువైన చల్లానర్సయ్యను కోదాడలో దించి వస్తానని చెప్పి బైకుకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, అతని గురించి రాత్రి వెతికిన సమాచారం దొరకలేదు. సోమవారం ఉదయం అనంతగిరి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తుల ద్వారా ఖానాపురం గ్రామ శివారులో హనుమంతరావు పంటకాలువలో పడి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని భార్య లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం రాత్రి నుంచి తన భర్త ఇంటికి రాలేదని, అతను ఇంటికి వచ్చే క్రమంలో బైకు అదుపుతప్పి కాలువలో పడి చనిపోయినట్లుగా అనిపిస్తుందని అన్నారు. ఈ మేరకు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : బాలల హక్కులను పరిరక్షించడం, వారి జీవన విధానానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి కార్యాలయంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి బాలల నుండి 22 వినతులు స్వీకరించారు. బాలలు తమ సమస్యలను ఎలాంటి భయం, సంకోచం లేకుండా స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. బాలల సమస్యలకు పరిష్కారం పొందేలా ప్రజావాణి ప్రాంగణంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిసిపియు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, పోషకాహారం, బాలల రక్షణ, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను బాలలు ప్రత్యేక డెస్క్ ద్వారా నేరుగా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌డిఓ ప్రేమ్‌రాజ్, జడ్‌పి సిఈఓ శిరీష, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిడబ్ల్యుఓ నరసింహారావు, బాల సంరక్షణ అధికారి రవికుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కవితలు నూతన ఆలోచనలకు బీజం

ప్రజాపక్షం/యాదాద్రిభువనగిరి: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం మూడవ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'కవి సమ్మేళనం' ఘనంగా ఏర్పాటు చేయడం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు శ్రీ ఎండి అవేస్ చిస్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా

ప్రతి దరఖాస్తునూ బాధ్యతగా పరిష్కరించాలి: కలెక్టర్



ప్రజాపక్షం/ములుగు: ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఆర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలపై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు ఆర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలక్టర్లు సిహెచ్ మహేందర్ జి, ఎం సంపత్‌రావు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి

సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్



ప్రజాపక్షం/భూపాలపల్లి: భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో ఎల్ నినో ప్రభావంతో ఎండిపోతున్న వరి పంటలను పరిశీలించి, నష్టపోతున్న రైతులను వెంటనే ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపి ఐ) భూపాలపల్లి మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో భూపాలపల్లి తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, వ్యవసాయ శాఖ అధికారి సతీ ష్ (ఎఒ)లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుర్రంపేట గ్రా మంలో నీటి కొరతతో ఎ ండిపోతున్న వరి పంటల పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు తగిన న్యా యం చేయాలని కోరా రు. వినతిపై స్పందించిన తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గ్రామంలో పంట నష్టంపై సర్వే నిర్వహించి, రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

24గంటల్లో ఖజానాకు పన్నులు జమ చేయాలి: బల్దియా కమిషనర్




ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను అధికారులు సత్వరం పరిష్కరించాలని బల్దియా కమిషనర్‌వెంకన్న ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 92 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందజేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు వసూలు చేసి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను 24గంటల్లోగా మున్సిపల్ ఖజానాలో జమ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఓ వార్డు అధికారి వసూలు చేసి పన్ను మొత్తాన్ని ఖజానాలో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించిన ఘటనపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రెవన్యూ ఇన్స్‌పెక్టర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు రోజు వారీ వసూళ్లను తనిఖీ చేయాలన్నారు. వసూలైన పన్నులు, బకాయిలు, జమ చేసిన మొత్తాల వివరాలను డివిజన్ల వారీగా పరిశీలించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, ఎస్ఈ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పిల్లల ప్రజావాణికి స్పందన



ప్రజాపక్షం/హనుమకొండ:బాలల దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 20 వరకు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాలలో భా గంగా...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పాల్గొని..51 అర్జీలు స్వీకరించి..సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు తెలియచేశారు. పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్, ఇన్‌చార్జి డిసిపిఒ సమన్వయముతో నిర్వహించగా ఈ కార్యక్రమంలో డిఆర్ఒ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్‌విగిరిరాజ్ గౌడ్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీధర్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, ఇన్‌చార్జి డిసిపిఒ ఎస్ ప్రవీణ్ కుమా ర్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్‌భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విబి-జి రామ్‌జి పనుల ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం / వేలేరు : వి– బిజి రామ్ జీ పథకం అమలులో భాగంగా మల్లికుదుర్ల గ్రామంలోరైతు బుర్ర భిక్షపతి వ్యవసాయ భూమిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక–సంపత్ యాదవ్ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. సోమవారం గ్రామంలో ఉద్యానవన అభివృద్ధి కింద పండ్ల మొక్కల పెంపకానికి సంబంధించి తీస్తున్న గుంతల పనులను ఆమె క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అదనపు ఆదాయం, ఆర్థికాభివృద్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. పథకం లక్ష్యాలకు అనుగుణంగా పనులను నాణ్యతతో పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆకుల మల్లన్న, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు..
ప్రజా ప్రభుత్వం 'చేయూత'

మంత్రి సీతక్క



జిల్లాలో 4262 మందికి మంజూరు

ప్రజాపక్షం/ములుగు: అర్హులైన పేదలందరికీ ఆర్థిక భ రోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సోమవారం ములుగు మండలం ఇంచర్లలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ములుగు, వెంకటాపూర్ మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని 988 మంది లబ్ధిదారులకు కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంజూరు ఉత్తర్వులు అందజేశారు. కొత్తగా మంజూరైన పింఛన్లలో 3.5 లక్షల మంది మహిళలే ఉన్నారని మంత్రి తెలిపారు. అర్హత ఉండి పింఛన్లు రాని వారి దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా తలసేమియా బాధితులకు కూడా చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నేతన్నలు, గీతన్నలకు పింఛన్ల ద్వారా భరోసా కల్పిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సిమెంట్ బస్తాను రూ.230కే అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని తెలిపారు. కుటుంబ సంపాదన సభ్యుడిని కోల్పోయిన వారికి రూ.5లక్షల బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ములుగు జిల్లాలో మొత్తం 4262 మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. ఏటూరునాగారంలో 485, గోవిందరావుపేటలో 497, కన్నాయిగూడెంలో 81, మల్లంపల్లిలో 219, మంగపేటలో 667, ములుగులో 390, తాడ్వాయిలో 340, వెంకటాపూర్‌లో 396, వెంకటాపురంలో 515, వాజేడులో 470, ములుగు మున్సిపాలిటీలో 202 మందికి పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. మూడు రోజుల్లో అన్ని మండలాల్లో ఉత్తర్వుల పంపిణీ పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్‌రెడ్డి, డిఆర్‌డిఓ చంద్రశేఖర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్
సికెఎం హాస్పిటల్‌లో భిక్షాటన



ప్రజాపక్షం/ వరంగల్ : ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్టు కార్మికుల ను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలిఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రం లోని సికెఎం హాస్పిటల్ ల్లో ఎఐటియుసి తెలంగాణ మెడికల్ కాంట్రా క్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, యూ నియన్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కలకోట్ల రాజు, నాగవెల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కాంట్రాక్టు కార్మికులతో కలిసి 5 వ రోజు నిరసన ధర్నాలో భాగంగా ఆస్పత్రిలో భిక్షాటన నిర్వహించారు. ఈ బిక్షాటన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నిరంతరం సేవలందిస్తూ, ఆసుపత్రుల పరిశుభ్రత, రోగుల సంరక్షణ, భద్రత వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి నెలకు కనీసం రూ.26,000 వేతనం చెల్లించాలని, జాతీయ పండుగ సెలవులతో పాటు సంవత్సరానికి 25 రోజుల ఆర్జిత సెలవులు కల్పించాలన్నారు. సంవత్సరంలోని 12 నెలల వేతనంతో పాటు ఒక నెల వేతనాన్ని బోనస్ రూపంలో చెల్లించాలన్నారు. ఈ డిమాండ్లన్నింటినీ ఈ నెల 28వ తేదీలోపు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నవంబర్ 28వ తేదీ తర్వాత ఎప్పుడైనా కార్మికులందరూ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు దడిగెల సంధ్యారాణి, లావణ్య, వరలక్ష్మి, ప్రవర్ధన్, కావ్య, రాము, మాధవి, సిహెచ్ స్వరూప, సుమతి, జ్యోతి, రఘు, వంశీ, దేవేందర్, కమలాకర్, ఎలీషా, స్వరూప, రవీందర్, రాజు, శంకర్, సక్కుబాయి, శోభ, రఘు, వంశీ, కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

'బీమాలో' పారపాట్లకు తావివ్వొద్దు



ప్రజాపక్షం /జనగామ : ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్ర కారం అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేవం నిర్వహించారు. అ సంద ర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఈ నెల 19న ప్రవేశపెట్టడం జరుగుతుందని, అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి 5లక్షల జీవిత బీమా కవరేజీ కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన సభ్యుల్లో ఒక రికి మాత్రమే ఈ భీమా వర్తిస్తుందన్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన కుటుంబాల వివరాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా ప్రీ ఫీల్డ్ ఫారమ్‌ల రూపంలో పొం దు పరచడం జరగుతుందన్నారు. రేషన్ కార్డు కలిగిన వారికి వివ రాలు అన్‌లైన్‌లో సెల్ఫ్ ప్రీ పాపులేట్ అయ్యే అవకాశం ఉన్నం దున వాటిని పరిశీలించి అవసరమైన వివరాలు పూర్తి చేయా లని, ఫారమ్ నింపిన అనంతరం ప్రింట్ అవుట్ తీసుకొని సంబంధిత లబ్ధిదారుడి సంతకం తప్పనిసరిగా తీసుకోల న్నారు. స్థానికంగా ఉన్న క్యాంప్‌లలోనే నమోదు చేసుకోవాలని, లబ్ధిదారులు తాము నివసిస్తున్న గ్రామ, ప్రాంతానికి కేటాయించిన క్యాంప్‌లోనే ధరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఆధార్ ధ్రువీకరణ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆధార్ ఒటిపి ధ్రువీకరణతో పాటు బయోమెట్రిక్ ధ్రువీకరణకూడా అవసరం ఉంటుందన్నారు. నామినీల వివరాలు నమోదు కీలకమని, భీమా వర్తించే కుటుంబ సభ్యుడు తనకు నచ్చిన వ్యక్తి పేరును నమోదు చేయాలని, మైనర్లు, మేజర్లు ఇద్దరు ఉండవచ్చునన్నారు.ఈ సమీక్షలో జిల్లా పరిషత్ సిఇఒ బలరామరావు, సిపిఒ చిన్న కోట్యానాయక్, జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఒలు గోపిరాం, కిరన్ ప్రకాష్, జనగామ మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, దివిహెచ్ఒ మురళీధర్‌రావు, ఎస్సిసంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఇడి ఎస్సి కార్పొరేషన్ మాధవిలత, డిసిఎస్ఒ సురేష్‌రెడ్డి, డిఆర్‌డిఒ భాస్కర్, డిపిఒ వెంకట్‌రెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఎ సూరితో పాటు అన్ని మండలాల ఎంపిడిఒలు పాల్గొన్నారు.

పేదల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం/పాలకుర్తి: పేదల ముఖాలలో ఆనందం నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపే దిశగా ప్రజా ప్రభుత్వం మరో ముందడుగు వేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లో అర్హులైన లబ్ధిదారులకు నూతన ఫించన్లు మంజూరు పత్రాలనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ కుటుంబంలో సంక్షేమ వెలుగులు నిండాలనే ఉద్దేశంతో అర్హులైన వారికి నూతన ఫించన్లు మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

పత్రికా దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టుకు సన్మానం
ప్రజాసంఘాల నాయకులు ఎల్లేష్, రాజమౌళి, ప్రవీణ్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ జర్నలిస్టు, జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు తోట సుధాకర్‌ను పలు ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం హనుమకొండ అశోక కాంప్లెక్స్‌లోని నవచేతన బుక్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తోట సుధాకర్‌కు శాలువా కప్పి బొకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, నవ చేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు,బిఎస్సినాయకులు వేల్పుల ప్రభాకర్,పాత్రికేయులు ఎండి ఉస్మాన్ పాషా, ముత్యాల వేణు, సూర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దెల ఎల్లేష్, నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. జర్నలిస్టు లు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిలుస్తారని అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులను సన్మానించుకోవడం గర్వకారణం అని అన్నారు.

పెన్షన్ల పంపిణీ సభా ఏర్పాట్ల పరిశీలన



ప్రజాపక్షం/వరంగల్: సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని స్టేషన్ చింతలపల్లి వద్ద ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ ప్రాంతంలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా నూతనంగా మంజూరైన చేయూత ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం పరకాల శాసనసభ్యుడు రేపూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్యక్రమానికి సంబంధించి సభా ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జెడ్పి సిఇఒ వసంత, గీసుగొండ మండల తహసీల్దార్ రియాజుద్దీన్, సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ ఎంపిడిఒ రమేష్, సంబంధిత శాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం భూ పోరాటం

సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్



ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాద్ మున్సిపాలిటీ పరిధి అనంతరం శివారులో సిపిఐ భూ పోరాట కేంద్రంలో నేడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ సహాయ కార్యదర్శులురేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న లు మాట్లాడుతూ అనంతరం శివారు ప్రాంతంలో గత 2011లోనే సిపిఐ భూపోరాటం నిర్వహించిందని నాడే కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు నుండి కబ్జా కాకుండా సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని కాపాడామని తెలిపారు. అవి అనంతరం దేవస్థాన భూములు కావని, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పనిచేసే ప్రధాన వ్యక్తి అతని అనుచరుడు, ఇంకొక సర్పంచ్ అని చెప్పుకునే ప్రధాన అనుచరుడు కలిసి ప్రభుత్వ భూమిలో అమ్మకాలు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారని వారు ఆరోపించారు. సిపిఐ ప్రజల కోసం భూ పోరాటం నిర్వహిస్తుందని, సిపిఐ నాడు నేడు ఎప్పటికీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన భూముల్లో గుడిసెలు వేయలే దని, నేడు సిపిఐ నిరుపేదల ఇంటి స్థలాలకై భూ పోరాటం చేస్తుంటే కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటానికి ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే సిపిఐ అడ్డుపడిందన్నారు. సిపిఐ నేతలపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, బానోతు లింగ్య నాయక్, కేదాసు రమేష్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్, అజ్మీర వేణు, మందశంకర్ ,తండా శ్రీనాథ్, నాగెల్లి యాకమ్మ, ఎర్రోజు పద్మ, ఎండి అలీమా, రాజు చారి, కవిత ఇతరులు పాల్గొన్నారు.


హక్కులు రక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత

కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/భూపాలపల్లి : పిల్లల హక్కులను పరిరక్షించడం, వారి జీవన విధానానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతీఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఒసి కార్యాలయంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పిల్లల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి పిల్లల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పిల్లల ప్రజావాణిలో 5 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. పిల్లలు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పిల్లల సమస్యలకు పరిష్కారం పొందేలా ప్రజావాణి ప్రాంగణంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు ఆధారంగా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. పిల్లల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , డిఆర్ఒ , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, ఆర్‌డిఒహ రి కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం: మంత్రి పొన్నం



ప్రజాపక్షం/ఎల్కతుర్తి/భీమదేవరపల్లి : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మె ల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్, హనుమకొండ జిల్లా కాం గ్రెస్ కమిటీ అధ్యక్షుడుఇనగాల వెంకట్రామ్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మం త్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, వారి సమస్యల పరిష్కారానికి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు ఈ మండల కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మా ట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం గా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కోరారు. డిసిసి ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ కమిటీ చైర్మన్, హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్, పిఎఉసిఎస్ చైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహా రెడ్డి గారు, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నూతన పోచమ్మ ఆలయం, బొడ్రాయి మహోత్సవంలో మంత్రి

భీమదేవరపల్లి మండలం సాయినగర్ గ్రామంలో నూతన పోచమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావాణిని ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా రికార్డు చేయాలని, సమస్య పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని పరిష్కరించాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, ఆరుతడి పంటలు, విద్యుత్, విద్యా, వైద్య అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవాటి వివరాలతో వారంవారీ నివేదిక రూపొందించాలని ఆదేశించారు.

ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
మంగళవారం
17-11-2026
www.prajapaksham.in

ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు జన్మదిన వేడుల ఈ సందర్భంగా కొత్త సినిమా చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నట్లు తెలిపారు. ఆ చిత్రానికి 'రక్తధార' అనే టైటిల్‌ను కూడా ఖరారు చేశారు. ఈ చిత్ర షూటింగ్ మొత్తం ఆంధ్రాలో జరుగుతుందని తెలిపారు.

రీక



మలయాళంలో మెగాస్టార్ కొడుకు అయినా గర్వం లేదు

'ఆకాశంలో ఒక తార' ప్రీ రిలీజ్‌లో అల్లు అర్జున్

దుల్కర్ సల్మాన్ హీరోగా, పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతుండగా, శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నా రు. 20న తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ నాకు దుల్కర్ గారంటే చాలా ఇష్టం. మలయాళం, తమిళం, హిందీ, తెలుగు ఇలా అన్నీ భాషల్లో అద్భుతమైన సినిమాలు చేస్తున్నారు. 'మహానటి', 'సీతారామం', 'లక్కీ భాస్కర్' ఇలా ఆయన విజ యాలు కొనసాగుతున్నాయి. ఆయన వెర్సటైల్ యాక్టర్. సినిమాల ఎంపిక కూడా చాలా బాగుంటుంది. కేరళలో మెగాస్టార్ మమ్ముట్టి అబ్బాయి అయినప్పటికీ చాలా హంబుల్‌గా ఉంటారు. అందరినీ కలుపుకుంటూ వెళ్తారు. అదే ఆయనకు మంచి సక్సెస్‌ను తీసుకొస్తుంది. ఆకాశంలో ఒక తార ఆయన కెరీర్‌లో మరో మైల్ స్టోన్ మూవీ అవుతుంది ఈ సినిమాతో హీరోయిన్‌గా పరిచయమవుతున్న సాత్వికకు ఆల్ ది బెస్ట్ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను.హీరో దుల్కర్ సల్మాన్. డైరెక్టర్ పవన్ సాధినేని , హీరోయిన్ సాత్విక, ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, ప్రొడ్యూసర్ స్వప్న దత్, మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్, రైటర్ గుణ్ణం గంగరాజు, ప్రొడ్యూసర్ సందీప్ గున్నం, చైతు జొన్నలగడ్డ , హీరోయిన్ రుహాని శర్మ, హీరోయిన్ స్వాతిక వీరవల్లి, లిరిక్ రైటర్ శ్రీమణి పాల్గొన్నారు.

న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'హే కన్నమ్మ'




యశ్వంత్, ధనశ్రీ వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'హే కన్నమ్మ'. శశి కుమార్ ముత్తులూరి రచన, దర్శకత్వంలో, జీ స్టూడియోస్ సమర్ప ణలో, దిల్ రాజు ప్రొడక్షన్స్ ఎల్ఎల్పీ బ్యానర్‌పై హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు.తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ''నా జీవితం నా కలలు నా ఆశలు నా ఇష్టాలు.. నాది నేను అని బ్రతికిన నాకు ఇప్పుడు నీ కళ్ళతో ప్రపంచాన్ని చూస్తుంటే.. నువ్వు కోరుకున్న ప్రేమ ఎలా ఉంటుందో నాకు అర్థం అవుతుంది కన్నమ్మ' అనే వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. యశ్వంత్, ధనశ్రీ వర్మ పాత్రలని ప్రజెంట్ చేసిన తీరు సినిమాపై ఆసక్తిని పెంచింది. జయ్ కృష్ణ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాంపీ నందిగం సినిమాటోగ్రఫీ, గాంధీ నడికూడికర్ ప్రొడక్షన్ డిజైన్ సినిమాకు మంచి విజువల్ ఫీల్ తీసుకొచ్చాయి.దిల్ రాజు ప్రొడక్షన్స్ నిర్మాణ విలువలు టాప్ క్యాలిటీలో ఉన్నాయి. యశ్వంత్, కార్తిక మురళీధరన్, ధనశ్రీ వర్మ, వెంకటేష్ కాకుమాను, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కార్తీక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: జయ్ కృష్ణ. సినిమాటోగ్రఫీ: రాంపీ నందిగం,ఎడిటర్: మధు, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ నడికూడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బండి రత్న కుమార్ లైన్ ప్రొడ్యూసర్: ఆకుల.



ఘనంగా తేజ సజ్జ నిశ్చితార్థం

డిసెంబర్‌లో రాజస్థాన్ లో పెళ్లి 'హనుమాన్' సినిమాతో హీరోగా పరిచయమైన తేజ సజ్జ ఓ ఇంటివాడవుతున్నాడు. తేజ నిశ్చితార్థం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్ లో ఘనంగా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి , రవితేజ , రాఘవేంద్ర రావు, వర లక్ష్మి శరత్ కుమార్ సహా పలువురు సినిమా తారలతో పాటు తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా హాజరైయ్యారు. బంజారాహిల్స్ నాలో తాజ్ బంజారా హోటల్ లో ఈ నిశ్చితార్థం వేడుక జరిగింది. డిసెంబర్ లో రాజస్థాన్ ఉదయ్ పూర్ లో వివాహం జరుగనుంది. తరువాత రిసెప్షన్ హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. తేజ చేసుకోబోయే అమ్మాయికి సినిమా ఇండస్ట్రీకి ఎలాంటి సంబంధం లేదని తేజ కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యాపార కుటుంబానికి చెందిన అమ్మాయిని తేజ పెళ్లి చేసుకుంటున్నాడు.

'అరుంధతి నక్షత్రం' షూటింగ్ షురూ



ది సాయికుమార్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'అరుంధతి నక్షత్రం'. ఈ సినిమాలో మేఘ శెట్టి, మధు దామరాజు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న నిర్మాణ సంస్థ 7 పి.ఎం. ప్రొడక్షన్స్, శ్రీ చక్ర మూవీస్ ఎల్ఎల్ పి బ్యానర్స్ 'అరుంధతి నక్షత్రం' సినిమాను నిర్మిస్తున్నాయి. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో చిత్ర దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ రూరల్ ఫ్యామిలీ డ్రామా కథతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని సందీప్ అగరం, అమ్మిత రెడ్డి బాసాని, డా.నూర్యకాంతి కూచిభొట్ల నిర్మిస్తున్నారు.

సోమవారం హైదరాబాద్ లో 'అరుంధతి నక్షత్రం' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు నన్నివేశానికి నటుడు సాయి కుమార్ క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్స్ రమేష్ పుప్పాల, సూర్యకాంతి కూచిభొట్ల కెమెరా స్విచ్ఛాన్ చేశారు. చిత్ర నిర్మాతలు స్క్రిప్ట్ అందించారు. 'అరుంధతి నక్షత్రం' ఆది సాయికుమార్ 28వ సినిమాగా రాబోతోంది. 'అరుంధతి నక్షత్రం' సినిమా అనౌన్స్ మెంట్ సందర్భంగా మేకర్స్ స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాను గుర్తుచేసేలా మెమొరీ కార్డ్ లోని ఫొటోస్ ను పోస్టర్స్ గా ప్రింట్ చేసి 'అరుంధతి నక్షత్రం' సినిమా రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అనౌన్స్ మెంట్ వీడియో ద్వారా ఇది ఒక మంచి రూరల్ ఫ్యామిలీ డ్రామా అని అర్థమవుతోంది. ఈ నెలలోనే 'అరుంధతి నక్షత్రం' సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించబోతున్నామని, తమ బ్యానర్ కు మరింత పేరు తెచ్చేలా ఈ సినిమా ఉంటుందని ప్రొడ్యూసర్స్ తెలిపారు. ఈ చిత్రానికి పాటలు సనరే, ఎడిటర్ నరేష్ అడుపా, డీవోపీ ఫహద్ అబ్దుల్ మజీద్ ప్రొడక్షన్ డిజైనర్ ప్రియ నాయర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ప్రజ్ఞయ్ కోనగిరి, మ్యూజిక్ సురేష్ బొబ్బిలి, పీఆర్ఓ గాంధ్ల శ్రీనివాస్ (జి.ఎస్. మీడియా).

అలీతో నటన నా అదృష్టం

'మన డాక్టర్ బాబే' హీరో, నిర్మాత శ్రీస్కంద

శరణ్య, సుధీక్ష సమర్పణలో స్కంద ఫిలిమ్స్ బ్యానర్ మీద కృతాక్షి నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన డాక్టర్ బాబే'. ఈ మూవీతో శ్రీస్కంద హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ మేరకు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ ''చలపతి మీద నమ్మకంతో శ్రీస్కంద తన సొంత డబ్బులు పెట్టి 'మన డాక్టర్ బాబే' చిత్రాన్ని నిర్మించాడు. చలపతి, శ్రీ స్కంద కష్టాన్ని నేను చూశాను. చిన్న చిత్రమా? పెద్ద సినిమానా? అని ఆడియెన్స్ పట్టించుకోరు. కథలో బలం ఉంటే, కంటెంట్ ఉండే ప్రేక్షకులు విజయాన్ని అందిస్తారు. 'మన డాక్టర్ బాబే' సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. రాజ్ తరుణ్ మాట్లా డారు హీరో శ్రీ స్కంద మాట్లాడుతూ ''మన డాక్టర్ బాబే' సినిమాకి ప్రీమియర్లు వేశాం. చూసిన వారంతా అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు. చలపతి ఈ మూవీని గొప్పగా తెరకెక్కించారు. కిషోర్ మాకు మంచి విజువల్స్ ఇచ్చారు. అలీతో నటించడం నా అదృష్టం. మా సినిమా ప్రతీ ఒక్కరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఆడియెన్స్ పెట్టే డబ్బులు వృథా కావు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన కృతాక్షి, మా బావ గౌతమ్‌కి, మురళీకి థాంక్స్. అందరూ ఈ చిత్రాన్ని చూసి నన్ను సపోర్ట్ చేయండనన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు చలపతి కుమార్ పువ్వల , శృతి శంకర్ , మోహన సిద్ధి , కూర్మావతారం దర్శకుడు హర్షవర్ధన్ పాల్గొన్నారు.



ఇంట్రెస్టింగ్‌గా 'ది మేజ్' ట్రైలర్

హీరో శ్రీరామ్

తమిళ, తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న హీరో శ్రీరామ్ (శ్రీకాంత్) నటిస్తున్న కొత్త సినిమా 'ది మేజ్'. ఈ మూవీలో ప్రియాంక, ప్రితిక శ్రీనివాస్, కమల్ కామరాజు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి సమర్పణలో శ్రేష కమల ఆర్ట్స్, యుఆర్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కెఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ నిర్మిస్తున్నారు. 'ది మేజ్' చిత్రాన్ని సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు డాక్టర్ రవికిరణ్ గడలాయ్ రూపొందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా పాన్ ఇండియా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. డైరెక్టర్, ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ అతిథులుగా 'ది మేజ్' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దర్శక నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. హీరో శ్రీరామ్ (శ్రీకాంత్) మాట్లాడుతూ ఈ సినిమాలో ప్రతి సీన్‌లో నన్ను కొత్తగా చూపించాలని డైరెక్టర్ రవికిరణ్ తపించారు. డిఒపి శివకృష్ణ, నటి శ్రీష , నిర్మాత డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి నటుడు రవివర్మ, నటుడు కమల్ కామరాజు, హీరోయిన్ ప్రితిక శ్రీనివాస్, హీరోయిన్ ప్రియాంక, డైరెక్టర్ డా. రవికిరణ్ గడలాయ్ , డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ మాట్లాడారు.



విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో అంతరాయం ఉండొద్దు

ఎల్ నినో ప్రభావం, జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినా
సమర్థంగా విద్యుత్ నిర్వహణ
రబీ సీజన్‌లోనూ రైతులు, వినియోగదారులకు
నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి
విద్యుత్తు ఉన్నత అధికారులకు ఉప ముఖ్యమంత్రి
భట్టి విక్రమార్క ఆదేశం



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో /హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థవం తంగా నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ డిమాండ్ చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటికీ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ సంస్థలు సమర్థంగా పనిచేస్తు న్నాయని అభినందించారు. రానున్న రబీ సీజన్ లోనూ ఇదే పనితీరును కొనసాగిస్తూ రైతులు, గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సోమవారం ఇంధన శాఖ ఉన్నతాధికారులు, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎస్‌పిడిసిఎల్) అధికారులతో రాష్ట్ర విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, సరఫరా నిర్వహణ, మౌలిక సదు పాయాల విస్తరణ, రానున్న రబీ సీజన్‌కు విద్యుత్ సంస్థల సన్నద్ధతపై చర్చించారు. అక్టోబర్ 16న రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 20,018 మెగావాట్లకు చేరుకుని చారిత్రాత్మక గరిష్ట స్థాయిని నమోదు చేసిం దని తెలిపారు. వరుసగా రెండో రోజు కూడా 20,003 మెగావాట్ల స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ, విద్యుత్ సంస్థలు సమర్థంగా సర ఫరా చేశాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏటా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, గత ఏడాది నవంబర్ 16న 8,522 మెగావాట్లుగా ఉన్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది అదే తేదీన 12,802 మెగావాట్లకు చేరిందని వివరించారు. ఇందులో టిజి ఎస్‌పిడిసిఎల్ పరిధిలో 8,859 మెగావాట్లు, ఎన్‌పిడి సిఎల్ పరిధిలో 3,595 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందన్నారు. మరోవైపు పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా, మౌలిక సదు పాయాలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు వివ రించారు. దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట ప్రాంతాల్లో కొత్తగా నిర్మించిన రెండు 33/11 కెవి సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలి పారు. వీటి ద్వా రా సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంతో పాటు సరఫరా నాణ్య త, విశ్వసనీయత వెల్లడించారు.

రబీ సీజన్‌లోనూ విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఏర్పాట్లు

వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవిద్యుత్ ఉత్ప త్తిలో సుమారు 4,000 మెగావాట్ల కొరత ఏర్పడినప్ప టికీ ఖరీఫ్ సీజన్‌లో రైతులతో పాటు అన్ని వర్గాల విని యోగదారులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడం అభినందనీయమని డిప్యూటీ సిఎం అన్నారు. ఇదే విధంగా రబీ సీజన్ లోనూ విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచిం చారు. రబీ సీజన్‌లో దీర్ఘకాలిక పొడి వాతావరణం ఉండే అవకాశాలున్నందున విద్యుత్ డిమాండ్‌లో ఆక స్మిక పెరుగుదల సంభవించే పరిస్థితులను ముందు గానే అంచనా వేయాలని డిప్యూటీ సిఎం సూచిం చారు. డిమాండ్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవ సరమైన విద్యుత్‌ను సమకూర్చుకోవాలని, ఏ ఒక్క వర్గం వినియోగదారుడికీ విద్యుత్ సరఫరాలో అంత రాయం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, టిజిఎస్‌పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి.పాటిల్, డైరెక్టర్లు శివాజీ, చక్రపాణి, నరసింహ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

21లోగా అర్హులైన ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలి

హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్
ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో కమిషనర్ భేటీ
అర్హులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో /హైదరాబాద్ : ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లను గుర్తించేందుకు బూత్ స్థాయి ఏజెంట్లకు (బిఎల్ఎలు) తగిన ఆదేశాలు జారీ చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కోరారు. ఈ అంశంపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైద రాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా అంశాలపై కర్ణన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిహెచ్ ఎంసి అదనపు(ఎన్నికలు) కమిషనర్ బి. సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ ఈనెల 30న ప్రచురించనున్న తుది ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చేం దుకు వీలుగా, అర్హులైన వారందరూ ఈనెల 21లోగా తమ ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, సమావేశంలో అందజేసిన మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పోలింగ్ బూత్‌ల వివ రాలను పరిశీలించి, వాటిలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే అవసరమైన సూచనలు అందించాలని కోరారు. దీనివల్ల జాబితాలో కచ్చితత్వం ఉండటంతో పాటు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలవుతుందన్నారు.

'ఇందిరమ్మ జీవిత బీమా'

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో 5230 పింఛన్లు కొత్తగా మంజూరు అయ్యాయని.. పెన్షన్ వెరిఫికేషన్‌లో లోపాలు ఉంటే ప్రత్యేక అధికారులతో 380 కోణాల్లో పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ చేశారు. చిన్న గ్రామాలకు రూ.లక్ష, పెద్ద గ్రామాలకు రూ.2 లక్షల చొప్పున క్రీడా అభివృద్ధి నిధులు ఇస్తున్నామని..త్వరలోనే హన్స్‌నాబాద్ కబడ్డీ అకా డమీ ప్రారంభం చేసుకుంటామన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించినా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు.. క్రీడాకారులకు ఈ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని, ఎల్కతుర్తి ఆసుపత్రి విస్తరణ, మణికొండ రోడ్డు నిర్మాణం చేపడతామని..నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామ న్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, నేత కార్మికులు, తలసేమియా బాధితులకు కొత్తగా పెన్షన్ల మంజూరు చేసుకొని పంపిణీ ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఈ విడతలో దాదాపు 4.5 లక్షల మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేశాం అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా మరో అవకాశం కల్పిస్తామని....ఇప్పటికే గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేసుకున్న మరో 13 వేల మంది వివరాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు.మహిళా సంఘాలకు ఐదే ళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలన్న లక్ష్యమని...ఇప్ప టివరకు 75 వేల కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశామ న్నారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పథకాలను కుటుంబంలోని మహిళల పేర్ల మీదే అందిస్తున్నామని...అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా 12 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు అక్షర జ్ఞానం అందించామన్నారు.

నిగ్గు తేల్చాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులుంటే సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీని కలిసిన సందర్భంగా మాట్లాడకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో కరువు, రైతుల బాధలు, పంటల పరిస్థితిని ప్రధానికి వివరించి సాయం కోరక పోవడం విద్దూరంగా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న బిసి బిల్లుపై కూడా ప్రధానితో ప్రస్తావించకపో వటం అన్యాయమని ధ్వజమెత్తారు. పంటలు వేయకపోతే రైతు లకు ఏం పరిహారమిస్తారో చెప్పాలన్నారు. రూ.25 వేలు ఎక రాకు పరిహారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా భైరవ వాహనంలో యాత్ర

తమ పార్టీ ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందాలన్న సంక ల్పంతో ఉందని, అదేవిధంగా సామాజిక న్యాయం ప్రతి వర్గానికి అందాలన్నదే తమ అభిమతని చెప్పారు. పాంచజన్య సంక ల్పంలో భాగంగా భైరవ వాహనంలో త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపడుతామన్నారు. నిరుద్యోగులను మోసం చేసి కనీసం జాబ్ క్యాలండర్ కూడా ప్రకటించని కాంగ్రెస్‌కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. ప్రతిపక్షాలు బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్‌ను ప్రశ్నించకుండా కాలం వెళ్లదీస్తు న్నాయని మండిపడ్డారు. ప్రజల్లో చైతన్య శక్తిని నింపేలా తాము కృషి చేస్తున్నామని గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థు లకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇంటర్మీడియట్‌బోర్డును రద్దు చేయాలని ప్రభుత్వ నిర్ణయం సరికాదని, దానిపై మంగళ వారం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నామని చెప్పారు

చరమగీతం

(మొదటి పేజీ తరువాయి)

తలొగ్గుతోందని విమర్శించా రు.రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే భారత్ అమెరికా వ్యవసాయ వాణిజ్య ఒప్పందాన్ని అడ్డుకోవాలని,భారత వ్యవసాయాన్ని అమెరికా సబ్సిడీ ఉత్పత్తులకు దంపింగ్ యార్డుగా మా ర్చే ప్రయత్నాలను సాగనివ్వ బోమని స్పష్టం చేశారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్న ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలకు హాజరై అభినందన తమ సందేశం ఇచ్చారు. 2020–21లో దేశవ్యాప్తంగా రైతులు సాగించిన చారిత్రాత్మక పోరాటంతో మూడు నల్ల వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోక తప్పలేదని గుర్తుచేశారు.ఏడాదికి పైగా ఢిల్లీ సరిహద్దుల్లో లక్ష లాది మంది రైతులు ఎండలు,చలిని లెక్కచేయకుండా పోరాడారని,ఈ ఉద్యమంలో 700 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోయినా వెనుకడుగు వేయలేదని పేర్కొన్నారు.రైతాంగ ఐక్యత,పట్టుదల ముందు భారీ మెజారిటీ ఉన్న కేంద్ర ప్రభుత్వం సైతం తలవంచిం దని తెలిపారు.రైతులు పండించిన పంటలకు పెట్టుబడి వ్యయంపై 50 శాతం అద నంగా కలిపి కనీస మద్దతు ధర (సి2+50 శాతం) ప్రకటించడమే కాకుండా దానికి చట్టబద్ధమైన హామీ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతి రైతుకు నెలకు రూ.10 వేల పింఛన్ ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకూ పింఛన్లు కల్పించాలని కోరారు. రైతుల సమగ్ర రుణమాఫీ,గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ, విబిజి రామ్ జి చట్టం రద్దు,విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ వంటి డిమాండ్ల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా నికి నల్లగొండ గడ్డ చారిత్రక కేంద్రంగా నిలిచిందని,చంద్ర రాజేశ్వరరావు,మగ్దూమ్ మోహినుద్దీన్,రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,పుచ్చలపల్లి సుందరయ్య,చాకలి ఐలమ్మ,బొమ్మగాని ధర్మ భిక్షం,మల్లు స్వరాజ్యం వంటి మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి రైతాంగ ఉద్యమాలకు మార్గదర్శకమని అన్నారు.రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, విద్యార్థులు ఐక్యంగా ఉద్యమిస్తే ప్రజావ్యతిరేక విధానా లను తిప్పికొట్టవచ్చని తెలిపారు.

కోర్టుకు హాజరైన హైడ్రా కమిషనర్

ప్రజాపక్షం/హైదరాబాద్: కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి ప్రైవేటు భూమిని స్వాధీనం చేసుకున్నారన్న ఆరోపణలతో దాఖలైన ధిక్కరణ పిటిషన్‌పై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, శంషా బాద్ తహసీల్దార్ అమరలింగం సోమవారం హైకోర్టుకు వ్యక్తిగ తంగా హాజరయ్యారు. రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 626/2ఏఏలో ఉన్న భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగిం చాలని యజమాని దరఖాస్తు చేసు కున్నారు. ఆ దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నారని, ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని ఆరోపిస్తూ ఆయన కోర్టును ఆశ్ర యించారు. ఈ వ్యవహారంపై కమిషనర్ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. విధుల రీత్యా హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర